

TGTEL/25/A1713

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 71 | పేజీలు : 14 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శనివారం 24 అక్టోబర్ 2026 | వెల : 4/-

## విభజన శక్తులపై ఐక్యంగా పోరాడాలి



- వికసిత్ భారత్ 2047 దిశగా అడుగులు వేయాలి
- సమాజంలో తలెత్తుతున్న కొత్త సవాళ్లు, రుగ్మతలను ఎదుర్కోవడంతో పాటు దేశాన్ని విభజించే శక్తులకు వ్యతిరేకంగా ప్రజలంతా ఏకం కావాలి
- గడిచిన దశాబ్దాల్లో కాలం మారింది
- దేశం ముందు కొత్త సవాళ్లు తలెత్తాయి
- కొత్త సామాజిక రుగ్మతలు బయటపడ్డాయి



## సన్న వడ్లకు భలే గిరాకీ

- క్వింటాల్ ధర రూ.3500.. పొలాల వద్దే కొనుగోళ్లు!
- సన్నరకం వరి పండించిన రైతన్నకు ఈసారి మార్కెట్‌లో మంచి గిరాకీ కనిపిస్తోంది
- వడ్లను కొనుగోలు చేసేందుకు వ్యాపారులే రైతుల వద్దకు క్యూ కడుతున్నారు

# తుమ్మిడిహెట్టిపై సీఎం గురి!

- తుమ్మిడిహెట్టిపై త్వరలోనే మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు
- 152 మీటర్ల ఎత్తులో బ్యారేజీకి కసరత్తు
- ఫడణవీస్‌తో త్వరలో చర్చలు
- ఆదిలాబాద్‌లో 2 లక్షల ఎకరాలకు సాగునీరు
- పాలమూరుకు ఆటంకం లేకుండా అదనపు నీరు
- శ్రీశైలం నుంచి 0.6 టీఎంసీల నీరు



హైదరాబాద్

తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణంపై మహారాష్ట్ర ప్రభుత్వంతో త్వరలోనే చర్చలు జరపనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఫడణవీస్ సూత్రప్రాయంగా అంగీకరించారన్న సీఎం రేవంత్‌రెడ్డి చర్చల్లో 152 మీటర్ల ఎత్తున తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణానికి ఒప్పించేందుకు అవసరమైన పూర్తి వివరాలను సిద్ధం చేయాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు ఆటంకం లేకుండా డిండి, అచ్చంపేట ఎత్తిపోతల ప్రాజెక్టులకు నీటిని ఎత్తి పోసేందుకు శ్రీశైలం నుంచి అదనంగా నీటిని సమకూర్చుకునేలా పనులు చేపట్టాలని సీఎం ఆదేశించారు. ఆదిలాబాద్ - మిగతా3లో



## లైసెన్స్‌కు కొత్త రూల్స్

- డ్రైవింగ్ టెస్ట్ పాస్ మార్కులు 75 శాతానికి పెంపు
- భారతీయులు, విదేశీయులకు జారీ చేసే లేదా రెన్యూవల్ డ్రైవింగ్ లైసెన్సుల కోసం వేర్వేరు రంగుల పథకాలను ప్రవేశపెట్టాలని కేంద్రం భవన
- విదేశీయులను సులభంగా గుర్తించేందుకు వీలుగా ఈ ప్రత్యేక రంగుల విధానాన్ని ప్రతిపాదించింది

## భారత్ లక్ష్యంగా చేసుకున్నది కాదు

- అమెరికా వర్క్ వీసా రూల్స్‌పై రూబియో
- అమెరికా జాతీయ ప్రయోజనాలకు, ముఖ్యంగా కార్మికులకు ప్రాధాన్యం ఇస్తోందని రూబియో స్పష్టం



## పెరుగుతున్న వాయు కాలుష్యం



- హైదరాబాద్, సంగారెడ్డిలో జాతీయ పరిమితి కంటే 33.3 శాతం ఎక్కువ
- తెలంగాణలో హైదరాబాద్‌తో పాటు పలు జిల్లాల్లో వాయు కాలుష్యం పెరిగిపోతోంది
- వాతావరణంలో కలుస్తున్న దుమ్ము, ధూళి వల్ల పీఎం
- 10 స్థాయి జాతీయ ప్రమాణాల కంటే ఎక్కువగా నమోదవుతున్నాయి.



## భారత ఆర్మీకి స్వదేశీ 'నాగాస్త్ర-2' ఆత్మాహుతి డ్రోన్లు

- 60 నిమిషాల పాటు గాల్లో ఉండేలా డిజైన్
- రక్షణ రంగంలో ఆత్మనిర్భర భారత్ లక్ష్యానికి ఊతమిస్తూ నాగ్‌పూర్‌కు చెందిన సోలార్ డిఫెన్స్ సంస్థ 'నాగాస్త్ర-2' వ్యవస్థను అభివృద్ధి చేసింది.
- సోలార్ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ సంస్థ తయారీ..

# ఎల్‌నినో ముప్పు.. కరువు గండం!



- వచ్చే 8--10 నెలలు అప్రమత్తంగా ఉండాలి..
- సాగునీటి లభ్యతపై ఆందోళన
- యాసంగి పంటలు వేయొద్దని రైతులకు సీఎం విజ్ఞప్తి
- విద్యుత్, నీటి పొదుపుపై ప్రజలకు పిలుపు
- కరెంట్ విషయంలో పొదుపు మంత్రం పాటించాలి: సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్

తెలంగాణలో ఎల్‌నినో ప్రభావంతో రానున్న నెలల్లో కరవు పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని ముఖ్యమంత్రి రేవంత రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. రాబోయే 8 నుంచి 10 నెలలు అత్యంత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని, నీరు, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. రాబోయే నాలుగు నెలల్లో సాగునీటి లభ్యతపై తీవ్ర అనిశ్చితి నెలకొనే అవకాశం ఉందని పేర్కొంటూ, రైతులు యాసంగి పంటల సాగుపై ఆచితూచి నిర్ణయం తీసుకోవాలని కోరారు. తాగునీటి అవసరాలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన పరిస్థితులు రావచ్చని, వాస్తవ పరిస్థితులను ప్రజలకు ముందుగానే వివరించాలని అధికారులకు సూచించారు. - మిగతా3లో



## దేశం ముందు వాస్తవాలు పెట్టండి

- మోదీకి ఖర్గే మూడు ప్రశ్నలు- చైనా పాలసీపై తీవ్ర విమర్శలు
- భారత విదేశాంగ విధానంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లక్ష్యంగా తీవ్ర స్థాయిలో విమర్శలు
- కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే.
- చైనాకు ఇప్పటికే చాలా క్లీన్ చిట్‌లు ఇచ్చేశారని ఆరోపించారు.
- అరుణాచల్‌లో చైనా సైన్యంతో ఘర్షణలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి

## ఈనెలాఖరులోగా లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలి



- క్యూర్ పరిధిలోని ఇందిరమ్మ టవర్లు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపుపై కలెక్టర్లు, ఉన్నతాధికారులతో మంత్రి పొంగులేటి సమీక్ష
- లబ్ధిదారుల ఎంపిక కోసం డ్రా నిర్వహించాలని సూచించారు.
- మూడు విడతల్లో లక్ష ఇందిరమ్మ ఫ్లాట్లు నిర్మాణం

# విభజన శక్తులపై ఐక్యంగా పోరాడాలి

విభజన శక్తులకు వ్యతిరేకంగా సమాజాన్ని ఏకం చేయాలని, ఆత్మనిర్భరత వైపు పౌరులను ప్రేరేపించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం పిలుపునిచ్చారు. ప్రస్తుత సమాజంలో తలెత్తుతున్న రుగ్మతలు, కొత్త సవాళ్లను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. దిల్లీలోని భారత మండపంలో అక్టోబర్ 23 నుంచి 25 వరకు జరగనున్న చిన్మయ అమృత్ మహోత్సవ్ గ్లోబల్ సమ్మేళనాన్ని ప్రారంభిస్తూ ఈ మేరకు వ్యాఖ్యానించారు. చిన్మయ మిషన్ కేవలం ఒక సంస్థ మాత్రమే కాదని, అదొక ఆలోచనా విధానమని కొనియాడారు. భారత్ సంస్కృతికి జన్మస్థలమని, దేశ ఉనికికి పునాది అని ప్రధానమంత్రి అన్నారు. "గడిచిన దశాబ్దాల్లో కాలం మారింది. దేశం ముందు కొత్త సవాళ్లు తలెత్తాయి. కొత్త సామాజిక రుగ్మతలు బయటపడ్డాయి. ఈ రోజు, వాటిని పరిష్కరించే బాధ్యత మనందరిపై ఉంది. మనల్ని విభజించాలని చూసే శక్తులకు వ్యతిరేకంగా మనం సమాజాన్ని ఏకం చేయాలి. మన పౌరుల్లో ఆత్మనిర్భరత పట్ల అవగాహన కల్పించి, వారిలో స్ఫూర్తిని నింపాలి. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశాన్ని సాధించాలనే సంకల్పంతో ప్రతి ఒక్కరినీ ప్రోత్సహించాలి. ఈ లక్ష్యాల కోసం మనం మరింత చురుకుగా వ్యవహరించాలి."

వ్యక్తిగత పురోగతి అనేది జాతీయ అభివృద్ధికి ఒక సాధనంగా ఉండాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈ సందర్భంగా స్వామి చిన్మయానంద బోధనలను, ఆధ్యాత్మిక వృద్ధిని దేశాభివృద్ధికి అనుసంధానించేందుకు ఆయన చేసిన



కృషిని గుర్తు చేశారు. 'వయం రాష్ట్ర జాగృయామ్ పురోహితాః' అనే వేద మంత్రాన్ని చెబుతూ, దేశాన్ని చైతన్యవంతంగా, అభివృద్ధి చెందినదిగా మార్చేందుకు ప్రజలందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

"మిత్రులారా మన వేదాలు మనకు 'వయం రాష్ట్ర జాగృయామ్ పురోహితాః' అని పిలుపునిస్తున్నాయి. అంటే దేశ శ్రేయస్సును కోరుకునేవారిగా, మనం దేశాన్ని చైతన్యవంతంగా, అభివృద్ధి చెందినదిగా తీర్చిదిద్దాలి. స్వామి చిన్మయానంద తన జీవితాంతం ఈ మంత్రాన్నే స్ఫూర్తిగా తీసుకుని జీవించారు. ఆధ్యాత్మిక విషయాల గురించి ఆయన ఎంతటి అంకితభావంతో మాట్లాడేవారో, జాతీయ అంశాల గురించి కూడా అంతే ఉత్సాహంతో, స్పష్టతతో మాట్లాడేవారు. ఎందుకంటే మన దేశమే మన సంస్కృతికి జన్మస్థానం. పూజ్య గురుదేవ్ స్వామి చిన్మయానందను ఈ రూపంలో చూడటం, ఆయన హోలోగ్రాఫిక్ ప్రతిరూపంతో సంభాషించే అవకాశం లభించడంతో నేను 33 ఏళ్లు వెనక్కి ప్రయాణించినట్లు అనిపించింది. 1993లో వడోదరలో గురుదేవ్‌తో నా భేటీ, మా మధ్య జరిగిన సంభాషణలు, ఆయన చూపిన వాత్సల్యం, ఆయన ఆశీస్సులు అన్నీ ఈరోజు కళ్లముందు కదలాడాయి. ఈ అద్భుతమైన అనుభవాన్ని సాకారం చేసిన చిన్మయ మిషన్ సభ్యులందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ఆ సంభాషణలో ప్రధానాంశం యువశక్తిని పెంపొందించడం, తద్వారా ఒక బలమైన, సమర్థమంతమైన భారతదేశాన్ని నిర్మించడం పైనే చర్చించాం. వారిని కలిసిన కొన్నేళ్లకే, ప్రజలు నన్ను గుజరాత్ ముఖ్యమంత్రిగా సేవ చేసే అవకాశం కల్పించారు."

భారతీయుల్లో తమ దేశం పట్ల ఆత్మగౌరవాన్ని పెంపొందించడమే స్వామి చిన్మయానంద లక్ష్యమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. "ఈ దేశమే మన ఉనికికి పునాది. మన ఆధ్యాత్మిక పురోగతిని వ్యక్తిగత వికాసంతో అనుసంధానించాలని, దానిని దేశాభివృద్ధికి ఒక సాధనంగా మార్చుకోవాలని స్వామీజీ మనకు బోధించారు. భారతీయుల్లో దేశం పట్ల ఆత్మగౌరవాన్ని నింపడమే ఆయన లక్ష్యం. ఇదే ఉద్దేశంతో ఆయన 'గీతా జ్ఞాన యజ్ఞాన్ని' ప్రారంభించి, ఉపనిషత్తులు, వేదాంతం మన ఇతర శాస్త్రాల జ్ఞానాన్ని సామాన్య ప్రజల వరకు చేరవేశారు. ఆయన తీసుకున్న ఆ సంకల్పం ఫలితాలను ఇప్పుడు మనం చూడవచ్చు" అని ప్రధానమంత్రి మోదీ అన్నారు.

# దేశం ముందు వాస్తవాలు పెట్టండి

అరుణాచల్‌ప్రదేశ్‌లో చైనా సైన్యంతో కొనసాగుతున్న ఘర్షణలపై ప్రధాని మోదీ, కేంద్రం మౌనం వహించడంపై కాంగ్రెస్ పార్టీ మండిపడింది. ముఖ్యంగా భారత విదేశాంగ విధానంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లక్ష్యంగా తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే. చైనాకు ఇప్పటికే చాలా క్లీన్ చిట్‌లు ఇచ్చేశారని, ఇకనైనా ప్రధానమంత్రి మోదీ దేశం ముందుకు వచ్చి అసలు వాస్తవాలు ఏంటో స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ప్రధాని మోదీకి ప్రశ్నలు సంధించారు. అరుణాచల్‌లో చైనా సైన్యంతో ఘర్షణలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయని ×ుదీూ-డైరెక్టర్ జనరల్ శత్రుజీత్ కపూర్ చేసిన వ్యాఖ్యలను ఎక్స్ వేదికగా పంచుకున్నారు.



"చైనాకు ఇచ్చిన క్లీన్ చిట్‌లు చాలు. ప్రధాని మోదీ భారత్ ముందు వాస్తవాలు చెప్పాలి! మూడు ప్రశ్నలకు సమాధానాలు కావాలి: 1. జాతీయ భద్రత: అరుణాచల్ ప్రదేశ్‌లో ూూాూతో ఘర్షణలు కొనసాగుతున్నాయని ×ుదీూ డీజీ ధ్రువీకరించడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. డోక్లాం, గల్వాన్ తర్వాత మరో తీవ్రమైన ఘర్షణ చోటుచేసుకుంటోందా? ఆగస్టులో టాక్సింగ్ సమీపంలో చైనా చొరబాట్లపై నివేదికలు వెలువడ్డాయి. అయినప్పటికీ, కేవలం 180 కిలోమీటర్ల దూరంలోనే ఉన్నట్లు చెబుతున్న వాచా-దమాయ్‌లో కార్ప్స్ కమాండర్ స్థాయి చర్చలు జరిగి 47 రోజులు గడిచినా, ఘర్షణలు కొనసాగుతున్నాయి. భారతదేశ గస్తీ మార్గాలకు ఆటంకం కలిగిందా? అరుణాచల్ ప్రదేశ్ భారతదేశంలో విడదీయరాని భాగం. దేశాన్ని ఎందుకు చీకట్లో ఉంచుతున్నారు? 2. ఆర్థిక భద్రత: గల్వాన్‌లో 20 మంది భారత సైన్యపు వీరయోధుల త్యాగం తర్వాత, చైనా దిగుమతులు 102శాతం పెరిగాయి. అదే సమయంలో చైనాతో భారతదేశ వాణిజ్య లోటు 155శాతం పెరిగి 112.16 బిలియన్? డాలర్లకు చేరింది. భారత ఎగుమతులకు చైనా ఆటంకం కలిగిస్తోందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కూడా అంగీకరిస్తున్నారు. అయినా, ప్రభుత్వం చైనా పెట్టుబడులపై ఆంక్షలను సడలిస్తూ, అర్హత కలిగిన చైనా అనుబంధ సంస్థలకు పీఎల్‌ఐ (ూూ×) ప్రయోజనాలను పరిశీలిస్తోంది. 'మేక్ ఇన్ ఇండియా' కాస్తా 'ఇంపోర్ట్? ఫ్రమ్ చైనా'గా మారిందా? 3. దౌత్యపరమైన జవాబుదారీతనం: కనీసం 23 సార్లు మోదీ- జిన్?పింగ్ మధ్య సమావేశాలు, సంభాషణలు జరిగాయి. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబల్ 25 ప్రత్యేక ప్రతినిధుల పర్యటనలు చేశారు. 36 ఔవీజజ సమావేశాలు, వరుసగా ూజూ, దీ=×జూ శిఖరాగ్ర సమావేశాలు జరిగాయి. ఈ కార్యకలాపాలు ఎలాంటి స్పష్టమైన ఫలితాలను అందించాయి? మే 2020కి ముందు భారతదేశానికి ఉన్న గస్తీ హక్కులు పూర్తిగా పునరుద్ధరించారా? మన సాయుధ దళాలపై మాకు పూర్తి విశ్వాసం ఉంది. కానీ జాతీయ భద్రతకు జవాబుదారీతనం అవసరం, అంతేగానీ దౌత్యపరమైన ఫోటో, ఆలింగన రాజకీయాలు కాదు! ప్రతిపక్షంపై దాడి చేయడానికి బదులుగా, ప్రధాని మోదీ పార్లమెంటు, దేశాన్ని విశ్వాసంలోకి తీసుకోవాలి."

**కేంద్రం వైఖరితో దేశానికి ఏమి దక్కింది : ఖేడా**

అటు కేంద్రం భారతదేశ ప్రయోజనాలను చైనాకు అప్పగించిందని కాంగ్రెస్ నేత పవన్ ఖేడా ఆరోపించారు. బీజింగ్ పట్ల కేంద్రం అనుసరిస్తున్న వైఖరి వల్ల దేశానికి ఏమి దక్కిందని ప్రశ్నించారు. ఏప్రిల్ 2020కి ముందు భారత బలగాలు ప్రవేశించిన ప్రాంతాల్లో ఇప్పుడు గస్తీ నిర్వహించగలవా అని అడిగారు. దిల్లీలో ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఖేడా మాట్లాడారు. సరిహద్దు ఉద్రిక్తతలు, వాణిజ్య సంబంధాలు, వీసా ఆంక్షలు, భారతదేశంలోకి చైనా కార్మికుల ప్రవేశం వంటి అంశాలపై కేంద్రాన్ని ప్రశ్నించారు. "మనకు ఏమి దక్కింది? చైనా వ్యతిరేకత వల్ల మనకు ఎలాంటి హోదా లభించింది? ఏప్రిల్ 2020కి ముందు మనం గస్తీ కాసిన ప్రదేశాల్లో ఈ రోజు గస్తీ కాయగలమా? వీటన్నిటికీ బదులుగా మీరు ఏదైనా తీసుకోవాల్సింది కాదా? దేశంలోని ఎంఎస్‌ఎంఈలను నాశనం చేస్తారు. మీరు చైనాకు భయపడి, చైనా కోరుకున్నది ఏదైనా చేస్తారు. కేవలం చైనాకు భయపడటం వల్లే మీరు భారతదేశ ప్రయోజనాలను చైనాకు అప్పగిస్తూనే ఉన్నారు. మీరు తొలగించిన ప్రయాణ ఆంక్షలైనా, 99 బిలియన్ డాలర్ల నుంచి 112 బిలియన్ డాలర్లకు పెరిగిన వాణిజ్య లోటు అయినా, పరిమితం చేసిన వీసాలు అయినా, ఇక్కడికి వచ్చే చైనా కార్మికులకు, చైనా అధికారులకు మీరు అకస్మాత్తుగా మళ్లీ వీసాలను పెంచుతున్నారు. దీనివల్ల భారతదేశానికి ఏమి జరుగుతుంది? ఈ లొంగిపోవడం వల్ల మనం సాధించింది ఏమిటి?" అని ఖేడా ప్రశ్నించారు.

# భారత ఆర్మీకి స్వదేశీ 'నాగాస్త్ర-2' ఆత్మాహుతి డ్రోన్లు

భారత సైన్యం అమ్ముల పొదిలోకి మరో శక్తిమంతమైన స్వదేశీ అస్త్రం చేరింది. మహారాష్ట్రలోని నాగ్‌పుర్‌కు చెందిన సోలార్ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ లిమిటెడ్ సంస్థ పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన 'నాగాస్త్ర-2' యాంటీ ట్యాంక్ లాయిటరింగ్ మ్యూనిషన్ వ్యవస్థను భారత ఆర్మీకి అప్పగించింది. గాల్లో చక్కర్లు కొడుతూ శత్రువుల కదలికలను పసిగట్టి, ఆత్మాహుతి దాడితో యుద్ధ ట్యాంకులను తునాతునకలు చేయడం ఈ డ్రోన్ ప్రత్యేకత. రక్షణ రంగంలో ఆత్మనిర్భర భారత్ లక్ష్యానికి ఊతమిస్తూ నాగ్‌పుర్‌కు చెందిన సోలార్ డిఫెన్స్ సంస్థ 'నాగాస్త్ర-2' వ్యవస్థను అభివృద్ధి చేసింది. ఇందులో పగలు, రాత్రి వేళల్లో నిఘా పెట్టగల అత్యాధునిక కెమెరాలను అమర్చారు. 4 కిలోల శక్తిమంతమైన ట్యాండమ్ షేప్డ్-ఛార్జ్ వార్‌హెడ్ కలిగిన ఈ ఆత్మాహుతి డ్రోన్ 650 మిల్లీమీటర్ల మందపాటి ఉక్కు కవచం కలిగిన శత్రు యుద్ధ ట్యాంకులను సైతం సులభంగా చీల్చివేయగలదు.

ఈ నాగాస్త్ర-2 డ్రోన్ ఏకధాటిగా 60 నిమిషాల పాటు గాల్లో ఎగురుతూ లక్ష్యాలను వేటాడగలదు. ఒకవేళ దాడిని విరమించుకుంటే 25 కిలోమీటర్ల పరిధిలో దీన్ని తిరిగి సురక్షితంగా వెనక్కి రప్పించి మళ్లీ వాడుకోవచ్చు. ఇక 'ఫైర్ అండ్ ఫర్‌గెట్' విధానంలో అయితే 50 కిలోమీటర్ల దూరంలోని శత్రు స్థావరాలను ఇది కచ్చితత్వంతో ఛేదించగలదు.



**జీపీఎస్ జామింగ్, స్పూఫింగ్‌లను తట్టుకునే జుజజవీ టెక్నాలజీ**

ఆధునిక యుద్ధరంగంలో శత్రు దేశాలు ప్రయోగించే ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ సవాళ్లను తిప్పికొట్టేలా నాగాస్త్ర-2లో 'ఎలక్ట్రానిక్ కౌంటర్-కౌంటర్ మెజర్స్ సాంకేతికతను జోడించారు. శత్రు సైన్యం కమ్యూనికేషన్ జామింగ్, జీపీఎస్ జామింగ్ లేదా దారి మళ్లించడం వంటి ప్రయోగాలు చేసినా వాటిని తట్టుకుని నిర్దేశిత లక్ష్యాలను నాశనం చేసేలా దీన్ని తీర్చిదిద్దినట్లు సోలార్ డిఫెన్స్ సంస్థ వెల్లడించింది. సరిహద్దుల్లో శత్రువుల సాయుధ వాహనాలు, ట్యాంకులను ఎదుర్కోవడంలో నాగాస్త్ర-2 భారత సైన్యానికి కీలక అస్త్రంగా మారనుంది. సోలార్ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ లిమిటెడ్ ప్రకారం, నాగాస్త్ర 2 ఆగస్టులో మహాజన్ ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్ లో సాంకేతిక పరీక్షలను విజయవంతంగా పూర్తి చేసింది.

ఇదిలా ఉండగా, కొద్ది రోజుల క్రితమే భారత సైన్యానికి 450 నాగాస్త్ర 1= లోయిటరింగ్ మందుగుండు సామగ్రిని అందించింది సోలార్ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ లిమిటెడ్ ఈ వ్యవస్థకు సంబంధించి ఇది తమ అతిపెద్ద సింగిల్-బ్యాచ్ సరఫరా అని ఆ సంస్థ పేర్కొంది. సాంకేతిక పరీక్షల అనంతరం అత్యవసర సేకరణ కింద సైన్యం ఈ ఆర్డర్‌ను ఇచ్చిందని కంపెనీ తెలిపింది. ఈ పరీక్షల్లో నాలుగు కంపెనీలు పాల్గొన్నాయని, అయితే అవసరమైన అన్ని పారామితులను ప్రదర్శించిన ఏకైక కంపెనీ తమదేనని ూణూూ పేర్కొంది. స్వల్ప-శ్రేణి కార్యకలాపాల కోసం సైన్యం నిర్దిష్ట అవసరాలను తీర్చడానికి నాగాస్త్ర 1= వేరియంట్‌ను రూపొందించారు. లక్ష్యాన్ని ఛేదించే కచ్చితత్వాన్ని అంచనా వేయడంతో సహా, పలు ప్రత్యక్ష పరీక్షల ద్వారా ఈ వ్యవస్థ పనితీరును మూల్యాంకనం చేశామని ూణూూ పేర్కొంది. ఈ సిస్టమ్‌లను లద్దాఖ్, ఉత్తర్?ప్రదేశ్‌లోని ఝాన్సీ సమీపంలోని బబినాతో సహా వివిధ ప్రదేశాల్లో పరీక్షించారని పేర్కొంది. ప్రస్తుత యుద్ధ సమయంలో స్వదేశీంగా అభివృద్ధి చేసిన ఈ వ్యవస్థ సైన్యానికి తక్కువ ఖర్చుతో కూడిన పరిష్కారమని కంపెనీ అభివర్ణించింది. ఖచ్చితత్వం లేదా నాణ్యత విషయంలో రాజీ పడకుండా ఈ వ్యవస్థ ఈ సామర్థ్యాన్ని అందిస్తుందని చెప్పింది. అంతకుముందు 2025లో భారత సైన్యం సుమారు 450 నాగాస్త్ర-1= లోయిటరింగ్ మ్యూనిషన్లను కొనుగోలు చేయడానికి సోలార్ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ లిమిటెడ్‌కు ఆర్డర్ ఇచ్చింది.

## భారత్ లక్ష్యంగా చేసుకున్నది కాదు



అమెరికా వర్క్ వీసా నిబంధనల్లో ఇటీవలి తీసుకువచ్చిన మార్పులపై ఆ దేశ విదేశాంగ మంత్రి మార్కో రూబియో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కొత్త నిబంధనలు భారత్? వ్యతిరేకంగా తీసుకున్న నిర్ణయం కాదని తెలిపారు. అమెరికా జాతీయ ప్రయోజనాలకు, ముఖ్యంగా కార్మికులకు ప్రాధాన్యం ఇస్తోందని రూబియో స్పష్టం చేశారు. భారత్‌లో పర్యటించిన ఆయన జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ మేరకు వ్యాఖ్యానించారు. ఈ నిబంధనలపై భారతదేశంలో నెలకొన్న ఆందోళనలను తగ్గించే విధంగా మాట్లాడారు. "ఇది భారతదేశాన్ని దృష్టిలో పెట్టుకుని తీసుకున్న నిర్ణయం కాదు. ఇది కేవలం భారతదేశంపై లక్ష్యంగా చేసుకున్నది కాదు. అమెరికాకు వచ్చి పనిచేయాలనుకునే భారతీయులపై, అలాగే మా వ్యాపార సంస్థలు నెలకొల్పాలని చూస్తున్న వారిపై ఇది ప్రభావం చూపుతుంది. కానీ ఇది భారతదేశాన్ని లక్ష్యంగా చేసుకున్నది కాదు, ఇది ప్రపంచవ్యాప్తమైనది. అమెరికాలో వలస విధానం లోపభూయిష్టంగా ఉంది. మా వ్యాపార సంబంధిత వలస కార్యక్రమాలు చాలా సందర్భాల్లో విపరీతమైన మోసాలకు, దుర్వినియోగానికి గురయ్యాయి. వాటిని అర్థరహితంగా దుర్వినియోగం చేశారు. కాబట్టి ఈ విషయాలను పరిష్కరించాలి. అందుకే మేము వాటిని పరిష్కరించడానికి ప్రయత్నిస్తున్నాం. కానీ అవి భారతదేశాన్ని ఉద్దేశించినవి కావు. అవి ప్రపంచంలోని ఒక్క దేశానికే పరిమితం కాకుండా ప్రతి దేశానికైనా వర్తిస్తాయి." ఈ చర్యలన్నీ కేవలం అమెరికన్ కార్మికులను రక్షించడం, వారి ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వడానికే ఉద్దేశించినవని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో అన్నారు. "భారత ప్రభుత్వం ఎల్లప్పుడూ భారత ప్రజలకు, ఆ దేశ జాతీయ ప్రయోజనాలకు మొదటి ప్రాధాన్యం ఇస్తుందని నేను ఆశిస్తున్నాను. అలాగే అధ్యక్షుడు ట్రంప్ నేతృత్వంలోని యునైటెడ్ స్టేట్స్ మన ప్రజలకు, మన కార్మికులకు, మన దేశానికి మొదటి ప్రాధాన్యం ఇవ్వబోతోందని ప్రతి ఒక్కరూ అర్థం చేసుకుంటారని కూడా నేను ఆశిస్తున్నాను." అని రూబియో తెలిపారు. అంతకుముందు ఎనిమిది ప్రపంచ టెక్ దిగ్గజ సంస్థలకు శాశ్వత కార్మిక సర్టిఫికేషన్‌ను సస్పెండ్ చేస్తూ అమెరికా భారీ షాక్ ఇచ్చింది. ఇందులో మైక్రోసాఫ్ట్, ఇన్ఫోసిస్, టాటా, విప్రో, క్యాప్‌జెమినీ, హెచ్‌సీఎల్, కాగ్నిజెంట్, అడోబ్ సంస్థలు ఉన్నాయి. అదే సమయంలో అమెరికా టెక్ దిగ్గజాలైన మైక్రోసాఫ్ట్, అడోబ్‌లను కూడా ఈ కార్యక్రమం నుంచి సస్పెండ్ చేసింది. దీంతో ఆయా సంస్థల తరఫున హెచ్-1బీ వీసాపై అమెరికా వచ్చే ఉద్యోగులు గ్రీన్ కార్డుకు దరఖాస్తు చేసుకోవడం కుదరదు. హెచ్-1బీ వీసా కార్యక్రమం దుర్వినియోగం నేపథ్యంలోనే ఈ చర్యలు తీసుకున్నట్లు అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ వెల్లడించారు. ఈ కంపెనీలకు సంబంధించి కొత్త వాటితో పాటు, పెండింగ్‌లో ఉన్న లేబర్ సర్టిఫికేషన్‌లను ఇకపై పరిశీలించమని కార్మికశాఖ మంత్రి కీత్ సాండర్లింగ్ ఆదేశించారు. 2009 నుంచి ఈ కంపెనీలు భారీగా శాశ్వత లేబర్ సర్టిఫికేషన్‌లను పొందాయని, అమెరికాకు చెందాల్సిన లక్షలాది ఉద్యోగాలను లాక్కున్నాయని ఆరోపించారు. ఇదిలా ఉండగా, ముడి చమురు దిగుమతులపైనా మార్కో రూబియో స్పందించారు. వివిధ దేశాల నుంచి దిగుమతులు చేసుకోవాలన్న భారతదేశ నిర్ణయం, అమెరికా ఒత్తిడి వల్ల తీసుకోలేదన్నారు. ఇది కేవలం దాని స్వంత ప్రయోజనాల కోసమే తీసుకున్నదని స్పష్టం చేశారు. ఒకే సరఫరాదారుపై ఎక్కువగా ఆధారపడటం వల్ల దేశాలు అంతరాయాలకు గురయ్యే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. "భారత్? తన ఇంధన సరఫరా వ్యవస్థను వైవిధ్యంగా మార్చడంలో పురోగతి సాధించింది. అది బెదిరింపుల వల్లనో లేదా అలాంటి ఇతర కారణాల వల్లనో చేయలేదు" అని రూబియో అన్నారు.

## లైసెన్స్‌కు కొత్త రూల్స్




దేశంలో డ్రైవింగ్ లైసెన్స్ జారీ ప్రక్రియను మరింత పటిష్టం చేసేందుకు కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ కీలక ప్రతిపాదనలు చేసింది. 'సెంట్రల్ మోటార్ వెహికల్స్ రూల్స్' సవరణల ముసాయిదా ద్వారా పలు విప్లవాత్మక మార్పులను తీసుకురానుంది. ఈ ముసాయిదాపై రాబోయే 30 రోజుల్లోగా ప్రజలు, భాగస్వామ్య పక్షాలు తమ అభ్యంతరాలు, సూచనలను తెలియజేయవచ్చని నోటిఫికేషన్‌లో పేర్కొంది. అవేంటంటే?

**భారతీయులకు, విదేశీయులకు వేర్వేరు రంగుల్లో లైసెన్స్**

ముఖ్యంగా భారతీయులు, విదేశీయులకు జారీ చేసే లేదా రెన్యూవల్ డ్రైవింగ్ లైసెన్సుల కోసం వేర్వేరు రంగుల పథకాలను ప్రవేశపెట్టాలని కేంద్రం భావిస్తోంది. విదేశీయులను సులభంగా గుర్తించేందుకు వీలుగా ఈ ప్రత్యేక రంగుల విధానాన్ని ప్రతిపాదించింది. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు అత్యవసర చికిత్సకు వీలుగా డ్రైవింగ్ లైసెన్సులపై వారి రక్త వర్గం, మొబైల్ నంబర్, అత్యవసర సంప్రదింపు నంబర్లను తప్పనిసరిగా పొందుపరచాలని సూచించింది. ఈ మేరకు కేంద్ర మోటారు వాహనాల నిబంధనలకు చేసిన ముసాయిదా సవరణల్లో రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ (వీశీ=ుఎ) ప్రతిపాదించింది.

**వయసు రుజువుకు నోటరీ అఫిడవిట్లు రద్దు**

అలాగే వయస్సు, చిరునామా రుజువుగా ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ లేదా నోటరీ ముందు ప్రమాణం చేసిన అఫిడవిట్లను రద్దు చేయాలని కేంద్ర రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ ప్రతిపాదించింది. దరఖాస్తుదారులు గుర్తింపు, వయస్సు, నివాస రుజువుగా ఉపయోగించే పత్రాలను కూడా ముసాయిదా నిబంధనలు నిర్దేశించాయి. ఈ జాబితాలో ఆధార్, పాస్‌పోర్ట్, ఓటర్ గుర్తింపు కార్డు, ఇ-రేషన్ కార్డు, జనన ధ్రువీకరణ పత్రం, ఇతర పత్రాలతో పాటు ఉన్నాయి. దీంతో పాటు లైఫ్ ఇన్సూరెన్స్ (ఎల్‌ఐసీ) పాలసీ పత్రాలను అధికారికంగా అంగీకరించనున్నారు. దీనివల్ల నకిలీ పత్రాల దుర్వినియోగాన్ని అరికట్టవచ్చని తెలిపింది. "లైసెన్సింగ్ అథారిటీ ద్వారా జారీ లేదా రెన్యూవల్? చేసిన ప్రతి డ్రైవింగ్ లైసెన్స్ లామినేటెడ్ లేదా పాలీవినైల్ క్లోరైడ్ (ూఎజ) కార్డు రూపంలో ఉండాలి. ఆ ఫారంలో భారతీయులు, విదేశీయులకు జారీ లేదా రెన్యూవల్? చేసిన డ్రైవింగ్ లైసెన్సుల కోసం వరుసగా వేర్వేరు ఫార్మాట్‌లు ఉండాలి." అని ముసాయిదా నోటిఫికేషన్ పేర్కొంది. ఈ కొత్త నిబంధనల ద్వారా డ్రైవింగ్ లైసెన్స్ జారీ ప్రక్రియలో జవాబుదారీతనం పెరగడంతో పాటు, రోడ్డు భద్రత మరింత మెరుగవుతుందని రవాణా శాఖ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు.

**డ్రైవింగ్ టెస్ట్ పాస్ మార్కులు 75 శాతానికి పెంపు**

డ్రైవింగ్ లైసెన్స్ పొందే వారి సామర్థ్యాన్ని మరింత కఠినంగా పరీక్షించేందుకు రవాణా శాఖ సిద్ధమైంది. దీనికోసం ఆన్‌లైన్ సేఫ్-డ్రైవింగ్ ట్యుటోరియల్ అసెస్‌మెంట్‌లో పాస్ మార్కుల అర్హతను ప్రస్తుతమున్న 60 శాతం నుంచి ఏకంగా 75 శాతానికి పెంచాలని ప్రతిపాదించింది. అంతేకాకుండా, ఈ సేఫ్-డ్రైవింగ్ ట్యుటోరియల్ కనీసం 30 నిమిషాల పాటు కొనసాగాలని వీశీ=ుఎ పేర్కొంది. డ్రైవింగ్ లైసెన్స్ నిబంధనలకు ప్రతిపాదిత మార్పులు మదింపు అవసరాలను కఠినతరం చేసే లక్ష్యంతో ఉన్నాయని ఒక సీనియర్ అధికారి తెలిపారు.

**15 రోజుల్లోగా వివరాల మార్పు**

కొత్త ప్రతిపాదనల ప్రకారం, లైసెన్సింగ్ అధికారులు పేరు, చిరునామాతో సహా డ్రైవింగ్ లైసెన్స్ వివరాలను మార్చడానికి చేసిన దరఖాస్తులను రవాణా శాఖ అధికారులు 15 రోజుల్లోగా ఆ అభ్యర్థనను ఆమోదించడం లేదా తిరస్కరించాల్సి ఉంటుంది. ఒకవేళ తిరస్కరిస్తే దానికి గల కారణాలను కచ్చితంగా తెలపాలి. అంతేకాకుండా, దరఖాస్తుదారుడి పేరు, చిరునామాతో సహా వ్యక్తిగత వివరాల మార్పు కోసం రుసుములను తొలగించాలని కూడా ప్రతిపాదించింది. అలాగే, ఆధార్ అథెంటికేషన్ ద్వారా ఆన్‌లైన్‌లో పొందే కొన్ని రకాల డ్రైవింగ్ లైసెన్స్ సేవలకు ఫీజు మినహాయింపు (ఉచితం) ఇవ్వనున్నారు.

# తుమ్మిడిహెట్టిపై సీఎం గురి!

-మొదటిపేజీ తరువాయి



జిల్లాలో 2 లక్షల ఎకరాలకు తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణంపై మహారాష్ట్ర ప్రభుత్వంతో త్వరలో జరిగే చర్చలకు సిద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈనెల 23 తర్వాత చర్చలకు ఆహ్వానిస్తానని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ ఇటీవల సూత్రప్రాయంగా తెలిపారని సీఎం వెల్లడించారు. హైదరాబాద్‌లోని ఎంసీహెచ్ఆర్డీ బోధి పెవిలియన్‌లో తుమ్మిడిహెట్టి, డిండి, అచ్చంపేట ఎత్తిపోతల ప్రాజెక్టులపై ఇరిగేషన్ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. తుమ్మిడిహెట్టి వద్ద 152 మీటర్ల ఎత్తున బ్యారేజీ నిర్మిస్తే ఎంత నీటిని ఎల్లంపల్లి వరకు తెచ్చుకునే వీలుందనే వివరాలను ఇరిగేషన్ అధికారులు సీఎంకు వివరించారు. బ్యారేజీ 152 మీటర్ల ఎత్తున నిర్మిస్తే సుమారు 2300 ఎకరాలు, 150 మీటర్ల ఎత్తున నిర్మిస్తే వెయ్యి ఎకరాల్లోపే ముంపు ప్రభావం ఉంటుందని అధికారులు తెలిపారు. మహారాష్ట్రలో ముంపు ప్రభావాన్ని అంచనా వేసుకొని సాధ్యమైనంత నీటిని తెచ్చుకునేందుకు వీలుగా ఈ బ్యారేజీని నిర్మించాలని సీఎం అధికారులను ఆదేశించారు.

### మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుదాం

ఢిల్లీలో కేంద్ర జల సంఘం అధ్వర్యంలో జరిగిన రెండు రాష్ట్రాల అధికారుల సమావేశం వివరాలన్నీ సిద్ధంగా ఉంచుకోవాలని, సీడబ్ల్యూసీ కోరిన సమాచారాన్ని అందజేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందించేందుకు లక్ష్యంతో తుమ్మిడిహెట్టి బ్యారేజ్ నిర్మాణానికి మహారాష్ట్ర ప్రభుత్వంతో సానుకూల చర్చలు, సంప్రదింపులు జరగాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. జల్ జంగిల్ జమీన్ నినాదంతో ఏళ్లకేళ్లు పోరాడిన అటవీ ప్రాంతవాసులందరికీ ఈ ప్రాజెక్టు ద్వారా మేలు జరిగేందుకు తుమ్మిడిహెట్టి ప్రాజెక్టును వేగవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. బ్యారేజీ ఎత్తుపై స్పష్టత వచ్చిన తర్వాత తుమ్మిడిహెట్టి నుంచి ఎల్లంపల్లి వరకు నీటిని తెచ్చే ప్రాజెక్టు రూట్ డిజైన్లు, భూసేకరణపై దృష్టి సారించాలని ఇరిగేషన్ ఇంజినీర్లను సీఎం ఆదేశించారు. గతంలో 148 మీటర్ల ఎత్తుకు మహారాష్ట్ర అంగీకరించిందని అయితే అంత తక్కువ ఎత్తున బ్యారేజీ నిర్మిస్తే ఆశించినంత నీటిని తెచ్చుకునే వీల్లేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అందుకే 152 మీటర్ల ఎత్తున బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించేందుకు అవసరమైన సాంకేతిక నివేదికలు, నీటి లభ్యత, ముంపు విస్తీర్ణం, ఇతర అంశాలకు సంబంధించిన పూర్తి వివరాలను సిద్ధంగా ఉంచాలన్నారు. మహారాష్ట్రతో చర్చల సందర్భంగా తెలంగాణ నీటి అవసరాలు, వాదనలను సమర్థవంతంగా వివరించాలని సీఎం సూచించారు.

### ఏదుల నుంచి డిండికి నీరు లిఫ్ట్

ఇక దక్షిణ తెలంగాణలో డిండి ప్రాజెక్టుకు ఏదుల రిజర్వాయర్ నుంచి 0.5 టీఎంసీలు, అచ్చంపేట ఎత్తిపోతల పథకానికి 0.1 టీఎంసీల నీటిని లిఫ్ట్ చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఈ రెండు ప్రాజెక్టులకు అవసరమయ్యే 0.6 టీఎంసీల నీటిని శ్రీశైలం నుంచి అదనంగా సమకూర్చుకునే ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. శ్రీశైలం, నార్లాపూర్ నుంచి ఏదుల రిజర్వాయర్ వరకు అదనపు నీటిని లిఫ్ట్ చేసుకునేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

### నీటిని అందించేలా పనులు

ఎక్కడెక్కడ పంపులు, పంప్ హౌజ్?లు అమర్చాలని, ఇప్పుడున్న కెనాల్స్, టన్నెల్ సిస్టమ్ సామర్థ్యం సరిపోతుందా? లేదా ఎక్కడ కాల్వల సామర్థ్యం పెంచుకోవాలనే అంశాలపై ఇరిగేషన్ విభాగం వెంటనే అధ్యయనం చేసి అందుకు వీలైన డిజైన్లు తయారు చేసుకోవాలని సీఎం ఆదేశించారు. దీనివల్ల పాలమూరు ప్రాజెక్టు నీటి అవసరాలకు ఎలాంటి కోత పడదని సీఎం స్పష్టం చేశారు. పాలమూరు నీటి కేటాయింపులకు ఆటంకం లేకుండా ఏదుల నుంచి డిండి, అచ్చంపేట ప్రాజెక్టులకు నీటిని అందించేలా ఈ పనులు చేపట్టాలని ఆదేశించారు.

### పవర్ పాయింట్ ప్రజంటేషన్

డిండికి నార్లాపూర్ నుంచి నీటిని తీసుకోవాలా? లేదా ఏదుల నుంచా అనే విషయంపై మహబూబ్?నగర్, నల్గొండ జిల్లాల ప్రతినిధుల అభ్యంతరాలు, విజ్ఞప్తులపై సమావేశంలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా నార్లాపూర్ నుంచి నీటిని తరలిస్తే ఎంత ఖర్చవుతుంది? ఏదుల నుంచి నీటిని తీసుకుంటే ఎంత అంచనా వ్యయమవుతుందనే వివరాలన్నీ అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. అనుకూలతలు, ప్రతికూలతలన్నింటినీ వివరించారు. మధ్యే మార్గంగా పాలమూరు ప్రాజెక్టు నీటికి ఇబ్బంది లేకుండా డిండి, అచ్చంపేట ఎత్తిపోతలకు నీటిని లిఫ్ట్ చేసేందుకు వీలుగా అదనపు నీటిని తెచ్చుకునే పనులు చేపట్టాలని ముఖ్యమంత్రి చేసిన సూచనకు మంత్రులు మద్దతు తెలిపారు. సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, శ్రీధర్ బాబు, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ఉన్నతాధికారులు ఆదిత్యనాథ్, మాణిక్‌రాజ్, కల్నల్ పరీక్షిత్ మెహ్రా, ఇరిగేషన్ సీఈలు పాల్గొన్నారు.

# ఎల్‌నినో ముప్పు.. కరువు గండం!

-మొదటిపేజీ తరువాయి



గడ్డుకాలంపై ముందస్తు హెచ్చరిక

రాష్ట్రంలో రానున్న కాలంలో నీరు, విద్యుత్ కొరత సమస్యలు తలెత్తకుండా ఇప్పటి నుంచే ప్రజలను అప్రమత్తం చేయాలని సీఎం సూచించారు. ఎల్‌నినో ప్రభావం, వర్షపాతం పరిస్థితులు, రిజర్వాయర్లలో నీటి నిల్వలపై ప్రజలకు వాస్తవాలను వివరించాలని అన్నారు. పరిస్థితి తీవ్రతను ముందుగానే తెలియజేయడం ద్వారా ప్రజలు అవసరమైన జాగ్రత్తలు తీసుకునే అవకాశం ఉంటుందని అభిప్రాయ పడ్డారు. ప్రజలు ఎయిర్ కండిషనర్ల (ఏసీ) వినియోగాన్ని తగ్గించాలని, అవసరం లేని సమయంలో విద్యుత్ పరికరాలను ఆపివేయాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పగటిపూట అవసరం లేకుండా లైట్లు, ఫ్యాన్లు వినియోగించవద్దని అధికారులకు తెలిపారు. సోలార్ విద్యుత్ వినియోగాన్ని మరింత ప్రోత్సహించాలని ఆదేశించారు. విద్యుత్ డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో పొదుపు చర్యలు అత్యవసరమని పేర్కొన్నారు.

### రిజర్వాయర్లలో తగ్గిన నీటి నిల్వలు

రాష్ట్రంలోని రిజర్వాయర్లలో నీటి నిల్వలు ఆందోళనకరంగా ఉన్నాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ప్రస్తుతం రిజర్వాయర్లలో 20 శాతం కూడా నీరు లేదని, కృష్ణా జలాల లభ్యత కూడా పరిమితంగానే ఉందని తెలిపారు. అందుబాటులో ఉన్న నీటిని ప్రణాళికాబద్ధంగా వినియోగించుకోవాలని సూచించారు. తాగునీటి అవసరాలను తీర్చడంతోపాటు పశు సంపదను కాపాడుకోవడంపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. నీటి లభ్యత పరిమితంగా ఉన్నప్పుడు సాగునీటి సరఫరా, విద్యుత్ వినియోగాన్ని సమన్వయం చేయడం సవాలుగా మారుతుందని సీఎం అభిప్రాయపడ్డారు. రైతులు పంటల సాగు విషయంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, నీటి లభ్యతను పరిగణనలోకి తీసుకుని నిర్ణయాలు తీసుకోవాలని కోరారు.

### ఎల్‌నినో ప్రభావంపై అప్రమత్తం

ఎల్‌నినో ప్రభావం అంతర్జాతీయ స్థాయిలో పలు దేశాలపై పడుతోందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. మహారాష్ట్ర వంటి అభివృద్ధి చెందిన రాష్ట్రాల్లోనూ నీటి వినియోగంపై ఆంక్షలు విధించాల్సిన పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. తెలంగాణలోనూ నీటి వినియోగాన్ని నియంత్రించడంతోపాటు విద్యుత్ పొదుపుపై ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. వానాకాలంలో అనుకూల పరిస్థితులు ఏర్పడటంతో పంటల సాగుకు కొంత ఊరట లభించిందని, అయితే రాబోయే కాలంలో పరిస్థితులు మారే అవకాశాలను విస్మరించకూడదని అన్నారు. ఎండల తీవ్రత పెరిగితే ప్రజల సాధారణ జీవనంపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని హెచ్చరించారు. కరవును ఎదుర్కోవడానికి ప్రభుత్వ చర్యలతోపాటు ప్రజల భాగస్వామ్యం కూడా అవసరమని స్పష్టం చేశారు.

### రాజకీయ విమర్శలు.. ప్రభుత్వ వివరణ

కరవు పరిస్థితులపై ప్రభుత్వం ప్రజలను ముందుగానే అప్రమత్తం చేస్తోందని సీఎం తెలిపారు. రాష్ట్రంలో ఏర్పడే పరిస్థితులకు సంబంధించి వాస్తవాలను ప్రజలకు వివరించకుండా వదిలేస్తే ప్రతిపక్షాల ప్రచారమే ప్రజల్లోకి వెళ్లే ప్రమాదం ఉందని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వంపై రాజకీయ దురుద్దేశంతో విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. కరవు పరిస్థితులను రాజకీయాలకు అతీతంగా ఎదుర్కోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

### కాంగ్రెస్ నేతల సమావేశం

అంతకుముందు హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఎల్‌నినో ప్రభావం, రాష్ట్రంలో నీరు, విద్యుత్ పరిస్థితులు, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు తదితర అంశాలపై చర్చించినట్లు సమాచారం. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు గ్రాడ్యుయేట్ స్థానాలను గెలుచుకునేలా పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, డీసీసీ అధ్యక్షులు, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# పెరుగుతున్న వాయు కాలుష్యం



వాయుకాలుష్యం ఢిల్లీలోనే కాదు మన రాష్ట్రంలోనూ డేంజర్ బెల్స్ మోగిస్తోంది. జాతీయ స్వచ్ఛ వాయు కార్యక్రమం పరిధిలో ఉన్న హైదరాబాద్, నల్గొండ నగరాలతో పాటు జిల్లా కేంద్రం సంగారెడ్డిలోనూ గాలి నాణ్యత ఆందోళనకరంగా ఉంది. ఈ ప్రాంతాల్లో పారిశ్రామిక కాలుష్యం, వాహనాల నుంచి వెలువడే ఉద్గారాలు, రోడ్లపై ఉండే ధూళి, నిర్మాణ పనులు గాలి నాణ్యతను దెబ్బతీస్తున్నాయి.

### ఈ 3 ప్రదేశాల్లోనే ఎక్కువ

2025--26 సంవత్సరానికి సంబంధించిన వార్షిక సగటు గణాంకాల ప్రకారం, పీఎం-10 స్థాయి జాతీయ ప్రమాణాలను మించి ఉన్నాయి. హైదరాబాద్‌లో కాలుష్య స్థాయిలు జాతీయ పరిమితి కంటే 33.3% ఎక్కువగా ఉండగా, సంగారెడ్డి, నల్గొండలలో వరుసగా 30%,18.3% అధికంగా ఉన్నాయి.

### గాలిలో పీఎం-10 స్థాయిలు ఎంత ఉండాలి?

పీఎం-10 అనేది సూక్ష్మ కణ పదార్థాల సమూహాన్ని సూచిస్తుంది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సీపీసీబీ) నిర్దేశించిన గాలి నాణ్యత ప్రమాణాల ప్రకారం, పీఎం - 10 వార్షిక సగటు గాఢత గాలిలో క్యూబిక్ మీటరుకు 60 మైక్రోగ్రాములకు మించకూడదు. అయితే 2025-26లో హైదరాబాద్‌లో 80 మైక్రోగ్రాములు, సంగారెడ్డిలో 78 మైక్రోగ్రాములు, నల్గొండలో 71 మైక్రోగ్రాములుగా నమోదయ్యాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ మార్గదర్శకాల ప్రకారం, పీఎం-10 వార్షిక సగటు 15 మైక్రోగ్రాములుగా ఉండాలి. ఈ ప్రమాణంతో పోలిస్తే, నమోదైన స్థాయిలు హైదరాబాద్‌లో 5.3 రెట్లు, సంగారెడ్డిలో 5.2 రెట్లు, నల్గొండలో 4.7 రెట్లు ఎక్కువగా ఉన్నాయి.

### వాయు కాలుష్యంతో దీర్ఘకాల సమస్యలు

సూక్ష్మ ధూళికణాల సమూహం శ్వాస ద్వారా శరీరంలోకి ప్రవేశించి ఊపిరితిత్తులపై ప్రభావం చూపుతాయి. వాయు కాలుష్యానికి దీర్ఘకాలం పాటు గురికావడం వల్ల శ్వాసకోశ, హృదయ సంబంధిత సమస్యలు వచ్చే ప్రమాదం పెరుగుతుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొంది. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, ఇప్పటికే ఆస్తమా, గుండె జబ్బులు లేదా ఊపిరితిత్తుల సంబంధిత అనారోగ్య సమస్యలు ఉన్నవారిపై దీని ప్రభావం తీవ్రంగా ఉంటుంది. వాయు కాలుష్యాన్ని అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం 2019లో 'నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్'ను ప్రారంభించింది. అప్పటితో పోలిస్తే హైదరాబాద్‌లో కొంత మెరుగుదల కనిపించినప్పటికీ, కాలుష్య స్థాయిలు ఇప్పటికీ నిర్ణీత పరిమితుల కంటే 33.3 శాతం ఎక్కువగా ఉన్నాయి.

## సన్న వడ్లకు భలే గిరాకీ



ఓవైపు ఎల్‌నినో ప్రభావం మరోవైపు భూగర్భ జలాలు అడుగంటడంతో పంట దిగుబడులపై మెదక్ జిల్లాలో ప్రతికూల ప్రభావం పడినప్పటికీ సన్న రకం ధాన్యం పండించిన రైతులకు మాత్రం మార్కెట్‌లో మంచి డిమాండ్ లభిస్తోంది. గతంలో వడ్లను అమ్ముకోవాలంటే కొనుగోలు కేంద్రాల వద్ద రోజుల తరబడి పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఉండేది. కానీ ఇప్పుడు ఆ సీన్ పూర్తిగా మారింది. రైతులు కొనుగోలు కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండానే వ్యాపారులే నేరుగా పొలాల వద్దకు వచ్చి ధాన్యం కొనుగోలు చేసి అక్కడికక్కడే నగదు ముట్టచెబుతున్నారు. దీంతో రవాణా ఖర్చులు తగ్గడంతో పాటు, రోజుల తరబడి ఎదురుచూసే బాధలూ తప్పాయని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

### ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యాపారులు

రాష్ట్రవ్యాప్తంగా సన్న వడ్లు పండించిన రైతన్నకు ఈసారి మార్కెట్‌లో మంచి గిరాకీ కనిపిస్తోంది. ధాన్యం నాణ్యతగా ఉంటే చాలు కొనుగోలు చేసేందుకు వ్యాపారులే రైతుల వద్దకు క్యూ కడుతున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు మహారాష్ట్రకు చెందిన పలువురు వ్యాపారులు నేరుగా గ్రామాల్లోని పొలాల వద్దకు వచ్చి ధాన్యం కొనుగోలు చేస్తున్నారు.

### క్వింటాల్‌కు రూ.3,300 నుంచి రూ.3,500

మెదక్ జిల్లాలోని పలు గ్రామాల్లో గ్రేడ్-ఏ సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.3,300 నుంచి రూ.3,500 వరకు ధర పలుకుతుందని రైతులు ఆనందంతో చెబుతున్నారు. గతేడాదితో పోలిస్తే క్వింటాల్‌కు సుమారు రూ.1000 వరకు అదనంగా లభిస్తుండటంతో అన్నదాతలు ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఈసారి పంట దిగుబడి తగ్గినప్పటికీ ధర కొంత ఎక్కువగా వస్తుండటంతో నష్టాల బారిన పడకుండా తప్పించుకోగలిగామని చెబుతున్నారు. గతంలో వరి కోతలు మొదలైనప్పటి నుంచి రైతులకు పరీక్ష మొదలయ్యేది. ధాన్యాన్ని ట్రాక్టర్ల ద్వారా కొనుగోలు కేంద్రాలకు తరలించడం. అక్కడ కుప్పలు పోసి కాంటా కోసం రోజుల తరబడి ఆరబెట్టి ఎదురుచూడటం. అకాల వర్షాలు వస్తాయేమోనని ఆందోళన చెందడం. ధాన్యాన్ని కాపాడుకునేందుకు తంటాలు పడాల్సి వచ్చేది. చివరకు ధాన్యం అమ్మిన తర్వాత డబ్బులు ఎప్పుడు ఖాతాలో పడతాయోనని బ్యాంకుల చుట్టూ తిరగడం జరిగేది. కానీ ఈసారి పరిస్థితి కొంత భిన్నంగా మారింది. పంట కోతలు పూర్తికాకముందే వ్యాపారులే పొలాల వద్దకు చేరుకుని ధాన్యం కొనుగోలు చేస్తుండటంతో రైతులకు ఖర్చులు కలిసోస్తున్నాయి. కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు కాయాల్సిన పరిస్థితి తప్పిందని రైతులు చెబుతున్నారు.

### బహిరంగ మార్కెట్‌లోనే అమ్మకాలు

ఈ ఖరీఫ్ సీజన్‌లో గ్రేడ్-ఏ ధాన్యానికి కేంద్ర ప్రభుత్వం క్వింటాల్‌కు రూ.2,461 కనీస మద్దతు ధర నిర్ణయించింది. రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసిన ఏడు రకాల సన్న వడ్లకు దీనికి అదనంగా క్వింటాల్‌కు రూ.500 బోనస్ ప్రకటించింది. అయితే మెదక్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో వ్యాపారులు నాణ్యతకు అనుగుణంగా క్వింటాల్‌కు రూ.3,300 నుంచి రూ.3,500 వరకు ధర చెల్లిస్తున్నట్లు రైతులు తెలిపారు. దీంతో ప్రభుత్వ మద్దతు ధర, బోనస్ కోసం ఎదురు చూడకుండా బహిరంగ మార్కెట్‌లో లభిస్తున్న ధరలకే రైతులు ధాన్యాన్ని విక్రయిస్తున్నారు. మొత్తానికి దిగుబడులపై ప్రకృతి ప్రభావం చూపినా, సన్న వడ్లకు పెరిగిన డిమాండ్ రైతులకు కొంత ఊరటనిస్తోంది. కొనుగోలు కేంద్రాల వద్ద నిరీక్షణకు బదులు పొలాల వద్దకే వస్తున్న వ్యాపారులు, తగ్గుతున్న అదనపు ఖర్చులు రైతుల్లో కొత్త ఉత్సాహం నింపుతోంది. పంట దిగుబడి వచ్చినప్పుడు ఈ ధరలు ఉంటే రైతులకు ఆదాయం మరింత పెరిగి తమ కుంటుంబాలు ఆర్థికంగా స్థిరత్వాన్ని సాధిస్తాయని చెబుతున్నారు. అయితే ఈ డిమాండ్ ఎంతకాలం కొనసాగుతుంది? రైతులకు లభిస్తున్న ధరలు రానున్న రోజుల్లోనూ నిలకడగా ఉంటాయా? అనే అంశాలపై వేచి చూడాలి.

## ఈనెలాఖరులోగా లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలి



హైదరాబాద్ కోర్ అర్బన్ పరిధిలోని డబుల్ బెడ్‌రూమ్? ఇళ్లకు ఈ నెలాఖరులోగా లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. క్యూర్ పరిధిలోని ఇందిరమ్మ టవర్లు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపుపై కలెక్టర్లు, ఉన్నతాధికారులతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమీక్ష నిర్వహించారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాల్లో డబుల్ బెడ్ రూమ్? ఇళ్ల కేటాయింపు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని మంత్రి స్పష్టం చేశారు. హౌసింగ్ కార్పొరేషన్ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి లబ్ధిదారుల ఎంపిక కోసం డ్రా నిర్వహించాలని సూచించారు. హైదరాబాద్‌తో పాటు రంగారెడ్డి, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాల్లోనూ ఇదే విధానాన్ని అనుసరించాలని ఆదేశించారు. లబ్ధిదారుల వివరాలన్నీ సాఫ్ట్‌వేర్‌లో నమోదు చేసి, ఆన్‌లైన్ విధానంలో డ్రా నిర్వహించడం ద్వారా ఎంపిక ప్రక్రియలో పారదర్శకతను మరింత పెంచవచ్చని పేర్కొన్నారు. లాటరీ ప్రక్రియను ప్రత్యక్ష ప్రసారం చేసేలా ఏర్పాట్లు చేయడంతో పాటు ఎప్పుడైనా చూసుకునేలా యూట్యూబ్‌లో పెట్టాలన్నారు. క్యూర్ పరిధిలో మూడు విడతల్లో లక్ష ఇందిరమ్మ ఫ్లాట్లు నిర్మించనున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు.

### ఇందిరమ్మ టవర్ల నిర్మాణం కోసం భూములు గుర్తింపు

ఇందిరమ్మ టవర్ల నిర్మాణం కోసం మొదటి విడతలో మిగిలిన నియోజకవర్గాలతో పాటు రెండు, విడతల కోసం యుద్ధప్రాతిపదికన స్థలాలు గుర్తించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. పేదలు నివసిస్తున్న ప్రాంతాలకు సమీపంలోనే ఇందిరమ్మ టవర్లు నిర్మించాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా అన్ని నియోజకవర్గాల్లో భూములు గుర్తించాలని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. భూముల గుర్తింపు నుంచి నిర్మాణాలు పూర్యయ్యే వరకు ప్రతీ దశలోనూ నిర్దిష్ట కార్యాచరణతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యూ కార్యదర్శి లోకేష్ కుమార్, గృహనిర్మాణ ప్రత్యేక కార్యదర్శి వి.పి.గౌతమ్, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ కలెక్టర్లు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### తదుపరి విడతలో కొత్త దరఖాస్తుదారులు

ఇటీవల ప్రతి అపార్ట్?మెంట్?కు సంబంధించిన భూమిలో వాటాను సైతం రిజిస్ట్రేషన్?లో పొందుపరుస్తామని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. వచ్చే ఏడాది బతుకమ్మ పండుగ నాటికి తొలి విడత లబ్ధిదారులకు ఇళ్లను పూర్తి చేసి, వారికి తాళాలు అందించాలన్నదే తమ లక్ష్యమని మంత్రి వెల్లడించారు. తొలి విడతలో అవకాశం దక్కని అర్హులు నిరుత్సాహపడాల్సిన అవసరం లేదని, తదుపరి విడతల్లో కొత్త దరఖాస్తుదారులతో సహా అర్హులందరినీ పరిశీలిస్తామని తెలిపారు. గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కూడా పూర్తి చేసి లబ్ధిదారులకు అందించడంతో పాటు, ఆయా కాలనీల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తామని ప్రకటించారు.

# మైనర్లకు మద్యం అమ్మితే కఠిన చర్యలు:





**ఎక్సైజ్ ఎస్సై విక్రమ్ కుమార్ హెచ్చరిక**

**'సూర్యరేఖ'పత్రిక కథనానికి స్పందన..**

**వైన్స్,దాబాల్లో ఆకస్మిక తనిఖీలు..**

**విలేకరులను బెదిరిస్తే ఉపేక్షించేది లేదు:**

**ఎక్సైజ్ అధికారుల స్పష్టీకరణ**

**మాసాయిపేట,అక్టోబర్23(సూర్యరేఖ)** కాసుల కక్కుర్తితో నిబంధనలను తుంగలో తొక్కి మైనర్లకు మద్యం విక్రయిస్తున్న మద్యం దుకాణాలపై ఎక్సైజ్ శాఖ కొరడా ఝులిపించింది. శ్రీవెంకటేశ్వర వైన్స్‌లో నిబంధనలకు విరుద్ధంగా చిన్నారులకు మద్యం విక్రయాలు జరుపుతూ,వారి భవిష్యత్తును బలితీసుకుంటున్న తీరుపై శుక్రవారం 'సూర్యరేఖ' దినపత్రికలో ప్రచురితమైన కథనం స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టించింది.ఈ కథనంపై ఎక్సైజ్ శాఖ సబ్ ఇన్స్పెక్టర్ విక్రమ్ కుమార్ తక్షణమే స్పందించి విచారణ చేపట్టారు.

**నిబంధనలు ఉల్లంఘిస్తే లైసెన్స్ రద్దు చేస్తాం..**

చిన్నారులకు మద్యం విక్రయించిన ఘటనపై ఎక్సైజ్ ఎస్సై విక్రమ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.చట్ట ప్రకారం21 సంవత్సరాల లోపు వారికి ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం అమ్మకూడదని,లాభాపేక్షతో ఇలాంటి చర్యలకు పాల్పడితే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు.భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే శ్రీవెంకటేశ్వర వైన్స్ యాజమాన్యంపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు లైసెన్స్ రద్దుకు సిఫార్సు చేస్తామని స్పష్టం చేశారు.

**జర్నలిస్టులకు బెదిరింపులు పాల్పడితే చట్టపరమైన చర్యలు..**

ఈఅక్రమ విక్రయాల వాస్తవాలను వెలుగులోకి తెచ్చిన విలేకరిపై సదరు మైనర్ బాలుని తల్లి ఆగ్రహం వ్యక్తం చేయడం,బెదిరింపు ధోరణిలో మాట్లాడటంపై ఎస్సై తీవ్రంగా స్పందించారు.ప్రజా ప్రయోజనాల దృష్ట్యా వాస్తవాలను సమాజానికి తెలిపే విలేకరులను బెదిరిస్తే చట్టపరంగా తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.మైనర్ బాలుని తల్లితో శ్రీవెంకటేశ్వర వైన్స్ యాజమాన్యమే వెనకుండి ఇలాంటి బెదిరింపు చర్యలకు పాల్పడినట్లు నిజమని తెలిస్తే వారిపై నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

**షేర్ పంజాబీ దాబాలో సైతం ముమ్మర తనిఖీలు..**

వార్త కథనం నేపథ్యంలో ఎస్సై విక్రమ్ కుమార్ తన కింది స్థాయి సిబ్బందితో కలిసి రంగంలోకి దిగారు.శ్రీవెంకటేశ్వర వైన్స్ పరిసర ప్రాంతాలను పరిశీలించడంతో పాటు,దానికి సమీపంలో ఉన్న'షేర్ పంజాబీ దాబా'లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.దాబాల్లో అక్రమంగా మద్యం సేవించడానికి అనుమతిస్తున్నారా,మైనర్లకు మద్యం సరఫరా చేస్తున్నారా అనే కోణంలో తనిఖీలు చేపట్టారు. పరిసర ప్రాంతాల్లో ఎక్కడా అసాంఘిక కార్యకలాపాలు, నిబంధనల ఉల్లంఘనలు జరగడానికి వీల్లేదని,నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు.

## శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారికి ఘనంగా ప్రత్యేక పూజలు..

**పంచామృత అభిషేకం..విశేష అలంకరణతో అమ్మవారి దర్శనం..**

**ఈ సంవత్సరంలో 42వ శుక్రవారం శివయ్యకు ప్రత్యేక అభిషేకాలు..**

**భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొన్న భక్తులు..**



**మరిపెడ,అక్టోబర్23(సూర్యరేఖ)** ఆశ్వీయుజ మాసాన్ని పురస్కరించుకుని మరిపెడలోని శ్రీభ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి సహిత శ్రీహరిహరపుత్ర అయ్యప్పస్వామి దేవాలయంలో శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారికి శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.ఆలయ శాశ్వత చైర్మన్ గర్రెపల్లి జోషిత్ మణికంఠ ఆధ్వర్యంలో,ఆలయ అర్చకులు బుక్కమఠం నవీన్ సమక్షంలో ఈ పూజలు భక్తిశ్రద్ధలతో జరిగాయి.ఈ సంవత్సరంలో 42వ శుక్రవారం సందర్భంగా శివయ్యకు,శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారికి పంచామృత అభిషేకం నిర్వహించారు.అనంతరం అమ్మవారిని వివిధ పుష్పాలు,ఆభరణాలతో విశేషంగా అలంకరించి అష్టోత్తర శతనామావళి పూజ, స్తోత్ర పారాయణం నిర్వహించారు. వేదమంత్రాలు,ప్రత్యేక పూజలతో ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా సంకారాజ్యా లక్ష్మి బాబురావు,కటకం విజయలక్ష్మిశ్రీనివాసరావు సమర్పించిన చీరతో అమ్మవారిని అలంకరించారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం శివయ్య, అయ్యప్పస్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ పూజా కార్యక్రమాలు భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించాయి.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు గోలి శ్రీనివాస్, పద్మ,రోహిత్ మణికంఠ,మహిళలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఓటరు నమోదును వేగవంతం చేయాలి..

**రాజేంద్రనగర్,అత్తాపూర్ సర్కిళ్లలో అర్హులందరూ ఓటరుగా నమోదు కావాలి..**

**బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కోలన్ సుభాష్‌రెడ్డి పిలుపు**



**రాజేంద్రనగర్,అక్టోబర్23(సూర్యరేఖ)** రాజేంద్రనగర్,అత్తాపూర్ సర్కిళ్ల పరిధిలోని పట్టభద్రులందరూ రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కోలన్ సుభాష్‌రెడ్డి పిలుపునిచ్చారు.హైదర్‌గూడలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియ సన్నాహక సమావేశంలో పార్టీ ముఖ్య నాయకులతో ఆయన చర్చించారు. ఈ సందర్భంగా కోలన్ సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ... రాజేంద్రనగర్,అత్తాపూర్ సర్కిళ్ల పరిధిలోని ప్రతి డివిజన్‌లో అర్హులైన పట్టభద్రులందరినీ గుర్తించి ఓటరుగా నమోదు చేయించే బాధ్యతను పార్టీ నాయకులు, కార్యకర్తలు తీసుకోవాలని సూచించారు.ఒక్క పట్టభద్రుడు కూడా ఓటరు నమోదుకు దూరంగా ఉండకూడదని,ప్రతి డివిజన్‌లో ప్రత్యేక దృష్టి సారించి నమోదు ప్రక్రియను విస్తృతంగా చేపట్టాలని కోరారు.నవంబర్ 6ఓటరు నమోదు ప్రక్రియకు చివరి తేదీ కావడంతో అర్హులైన పట్టభద్రులు చివరి రోజు వరకు వేచి చూడకుండా ముందుగానే తమ దరఖాస్తులను సమర్పించాలని సూచించారు.ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైనదని,పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలంటే ముందుగా ఓటరుగా నమోదు కావడం అవసరమని పేర్కొన్నారు.పార్టీ నాయకులు, కార్యకర్తలు తమ పరిధిలోని కాలనీలు,బస్తీలు,డివిజన్లలో పట్టభద్రులను సంప్రదించి ఓటరు నమోదు ప్రాధాన్యతను వివరించాలని తెలిపారు.అలాగే ముద్రణ,ప్రసార మాధ్యమాల ప్రతినిధులు కూడా తమ వార్తలు,ప్రచార కార్యక్రమాల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించాలని కోలన్ సుభాష్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.రాజేంద్రనగర్,అత్తాపూర్ సర్కిళ్ల పరిధిలోని అర్హులైన పట్టభద్రులందరికీ ఓటరు నమోదు గడువు,అవసరమైన ప్రక్రియపై సమాచారం చేరవేయడంలో మీడియా కీలక పాత్ర పోషించాలని కోరారు.పట్టభద్రులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఓటరుగా నమోదు కావాలని,ప్రజాస్వామ్య ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

## అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలి..

**రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శీలం తిరుపతిరెడ్డి**



**రాజేంద్రనగర్,అక్టోబర్23(సూర్యరేఖ)** అర్హత కలిగిన పట్టభద్రులు ఓటరు నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శీలం తిరుపతిరెడ్డి అన్నారు.శుక్రవారం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పిలుపుమేరకు గగన్ పహాడ్ బస్తీలోని ఆయన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో శీలం తిరుపతిరెడ్డి మాట్లాడుతూ... ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియపై ఓటు విలువను చాటిచెప్పారు.అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు తమ ఓటును ఆన్‌లైన్‌లో ఓటరు నమోదు చేపట్టి అర్హత పొందాలని,ఓటు హక్కు కోల్పోకుండా ఆ ఓటును సరైన అభ్యర్థికి వినియోగించి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడం పట్టభద్రుల బాధ్యత అన్నారు. పట్టభద్రులు ఓటును ఎలా నమోదు చేసుకోవాలి, ఏఏ డాక్యుమెంట్లు సమర్పించాలి,ఆన్‌లైన్ విధానంలో ఎలా నమోదు చేసుకోవాలో సూచించారు.అర్హులైన పట్టభద్రులు ఫారం-18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మూడేళ్ల పాలనపై పట్టభద్రులు,నిరుద్యోగులు,ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, విద్యార్థుల్లో అసంతృప్తి నెలకొందన్నారు.ప్రభుత్వ విధానాలపై తమ అభిప్రాయాన్ని ఎన్నికల ద్వారా వ్యక్తం చేసేందుకు 2023సంవత్సరంలో డిగ్రీ పూర్తయిన పట్టభద్రులందరూ ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు తమకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేసి ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని కోరారు.ఓటరు నమోదు కోసం ఓటర్ ఐడీ,ఆధార్ కార్డు,డిగ్రీ లేదా గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్,పాస్‌పోర్టు సైజు ఫోటో, మొబైల్ నంబర్ అవసరమని తెలిపారు.అర్హులైన ప్రతి పట్టభద్రుడు వెంటనే నమోదు చేసుకోవడంతోపాటు,తమ పరిసరాల్లోని ఇతర పట్టభద్రులను కూడా ఓటరుగా నమోదు చేయించాలని సూచించారు.

## మసాయిపేటలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో వికన్స్ట్రక్షన్ సంస్థ ఒప్పందం:

**రూ.5లక్షలకే 400నుండి 450 చ.అ.ల్లో ఇళ్ల నిర్మాణం..**



**మసాయిపేట,అక్టోబర్23(సూర్యరేఖ)** మాసాయిపేట గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఒక మంచి అవకాశం లభించింది. ప్రభుత్వం నుంచి ఇందిరమ్మ ఇళ్లు మంజూరై,సొంత స్థలం ఉండి కూడా ఆర్థిక ఇబ్బందుల వల్ల ఇల్లు కట్టుకోలేకపోతున్న లబ్ధిదారుల కోసం వికన్స్ట్రక్షన్ సంస్థ ముందుకొచ్చింది.సొంతంగా ఇల్లు నిర్మించుకోలేని వారికి భరోసా ఇస్తూ,సదరు కన్స్ట్రక్షన్ ప్రతినిధి మనోజ్ కుమార్ లబ్ధిదారులతో మాట్లాడి ప్రత్యేకంగా ఒక ఒప్పందం కుదుర్చుకున్నారు.ఈ ఒప్పందం ప్రకారం కేవలం రూ.5లక్షల బడ్జెట్‌తో,400నుండి 450చదరపు అడుగుల విస్తీర్ణంలో అన్ని వసతులతో కూడిన పక్కా ఇల్లు నిర్మించి ఇస్తారు.ఇందులో ఒక హాల్, ఒక బెడ్‌రూమ్,ఒక కిచెన్ వచ్చేలా ప్లాన్ డిజైన్ చేశారు.ఈ ప్రతిపాదనకు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు సానుకూలంగా స్పందించి,ప్రాథమికంగా 11మంది లబ్ధిదారులు అగ్రిమెంట్ చేసుకున్నారు.ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ పూర్తి మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ లబ్ధిదారులతో మాట్లాడుతూ... ఆర్థికంగా వెనుకబడిన వారికి ఈ ఒప్పందం ఎంతో మేలు చేస్తుందని అన్నారు.ఈ అవగాహన కార్యక్రమంలో డీఎల్‌పీఓ సాయిబాబా,హౌసింగ్ ఏఈ రజిత, పంచాయితీ కార్యదర్శి రాణి పాల్గొన్నారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇళ్ల నిర్మాణాల నాణ్యత, ఇతర సాంకేతిక వివరాలపై వారు లబ్ధిదారులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ కృష్ణారెడ్డి,మరియు అధికారులు మాట్లాడుతూ... గ్రామంలో ఇంకా మిగిలి ఉన్న ఇందిరమ్మ ఇళ్ల అర్హులైన లబ్ధిదారులు కూడా త్వరగా వచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,వికన్స్ట్రక్షన్ ప్రతినిధి మనోజ్ కుమార్‌తో అగ్రిమెంట్ చేసుకోవచ్చని పిలుపునిచ్చారు. అధికారులు,ప్రజాప్రతినిధులు స్వయంగా లబ్ధిదారులతో మాట్లాడి భరోసా ఇవ్వడంపై గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# 12వ వేతన కమిటీపై కేంద్రం స్పందించాలి..






### సింగరేణి కార్మికుల హక్కుల కోసం సీఐటీయూ పోరాటం..

### ఈనెల 25న ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా..

**మందమర్రి,అక్టోబర్23(సూర్యరేఖ)** సింగరేణి కార్మికుల హక్కుల సాధన,సొంతింటి కల సాకారం,పెండింగ్ బకాయిల చెల్లింపు లక్ష్యంగా సీఐటీయూ మరో ఉద్యమానికి సిద్ధమైంది. కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు12వ వేతన ఒప్పంద కమిటీ ఏర్పాటుపై కేంద్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ)కార్యదర్శి తుమ్మల రాజారెడ్డి డిమాండ్ చేశారు.ఈనెల 25న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు.శుక్రవారం కేకే-5గనిపై కార్మికులను కలిసిన ఆయన మాట్లాడుతూ... కార్మికుల సమస్యల పరిష్కారంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. సొంతింటి పథకంపై ప్రకటన చేయడం మాత్రమే కాకుండా,దానిని అమల్లోకి తీసుకువచ్చే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.సింగరేణి కార్మికులకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని,దసరా సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు..ప్రస్తుతం ప్రభుత్వ రంగ పరిశ్రమల పరిరక్షణ,కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఇందిరాపార్క్ వద్ద ఆందోళన చేపడుతున్నట్లు తెలిపారు.

**వేతన కమిటీపై ఎందుకీ మౌనం.?**

12వ వేతన ఒప్పంద కమిటీ ఏర్పాటుపై కేంద్ర బొగ్గు గనులశాఖ మంత్రి కిషన్‌రెడ్డి స్పందించాలని రాజారెడ్డి డిమాండ్ చేశారు.ఈ అంశంపై కోల్ ఇండియా యాజమాన్యం లేఖ రాసినప్పటికీ కేంద్రం నుంచి తగిన స్పందన లేకపోవడం విచారకరమన్నారు.కార్మికులకు సంబంధించిన అంశాల్లో గతంలో అనుమతులు వచ్చినప్పుడు ఘనతను తమకు ఆపాదించుకున్న రాజకీయ నాయకులు,ఇప్పుడు వేతన కమిటీ ఏర్పాటు విషయంలో ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశ్నించారు.

**సీఎంపీఎఫ్‌పై కూడా ఆందోళన..**

కార్మికుల సీఎంపీఎఫ్‌కు గతంలో తక్కువగా జమ చేసిన వడ్డీని తిరిగి చెల్లించేలా సీఐటీయూ పోరాడిందని ఆయన తెలిపారు.ప్రస్తుతం ఆరు నెలలుగా సీఎంపీఎఫ్ బ్యాలెన్స్ వివరాలు వెల్లడించకపోవడంపై గోదావరిఖనిలోని కమిషనర్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి వినతిపత్రం అందజేసినట్లు పేర్కొన్నారు.కార్మికులకు రావాల్సిన ప్రతి పైసా సాధించే వరకు యూనియన్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.అనంతరం ఇందిరాపార్క్ ధర్నాకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను కార్మికుల సమక్షంలో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ డిప్యూటీ జనరల్ సెక్రటరీ అల్లి రాజేందర్,బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్. వెంకటస్వామి,పిట్ సెక్రటరీ బద్రి ఆదర్శ్, బ్రాంచ్ ఉపాధ్యక్షుడు లింగాల సత్యనారాయణ,పిట్ ఇన్‌చార్జి సంకె వెంకటేష్,పిట్ కమిటీ సభ్యులు చీకటి వంశీ,చైతన్య రెడ్డి,నవీన్,ప్రశాంత్, కలువల శ్రీనివాస్‌తో పాటు పలువురు కార్మికులు పాల్గొన్నారు

# రూ.19కోట్లతో రామంతాపూర్ పెద్ద చెరువుకు మహర్దశ.





### శరవేగంగా సుందరీకరణ పనులు..క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**రామంతాపూర్,అక్టోబర్23(సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధిలో మరో కీలక ముందడుగు పడుతోంది.రామంతాపూర్ పెద్ద చెరువు రూపురేఖలు మార్చే లక్ష్యంతో హైడ్రా ఆధ్వర్యంలో చేపట్టిన సుందరీకరణ,అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి.సుమారు 18.23 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ చెరువు అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రూ.19కోట్ల నిధులు కేటాయించడంపై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హర్షం వ్యక్తం చేశారు.చెరువులో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించి,పనుల తీరును సమీక్షించారు.చెరువు పరిరక్షణతో పాటు పరిసర ప్రాంతాల అభివృద్ధికి చేపడుతున్న చర్యలను పరిశీలించారు.అభివృద్ధి పనులు నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా,నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. చెరువుల పరిరక్షణతో పర్యావరణానికి రక్షణ చెరువులు నగరానికి జీవనాధారమని,వాటిని పరిరక్షించడం భవిష్యత్ తరాల అవసరాలకు ఎంతో ముఖ్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.రామంతాపూర్ పెద్ద చెరువు సుందరీకరణ పనులు పూర్తయితే పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన ఆహ్లాదకర వాతావరణం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. చెరువుల పరిరక్షణకు,పర్యావరణ సమతుల్యతకు ఈ అభివృద్ధి పనులు దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలిప్రజలకు దీర్ఘకాలికంగా ఉపయోగపడేలా అభివృద్ధి పనులు చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు.ఉప్పల్ నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల మెరుగుదలతో పాటు చెరువుల పరిరక్షణ, పర్యావరణ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రూ.19కోట్ల నిధులతో రామంతాపూర్ పెద్ద చెరువు సుందరీకరణ పనులు పూర్తయితే ఈ ప్రాంత అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని తెలిపారు.చెరువు అభివృద్ధి పనులు కొనసాగుతుండటంతో స్థానిక ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంది.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ పిల్లల అభ్యున్నతికి బాలవికాస చేయూత..

### విద్యతోపాటు నైతిక విలువ



**మరిపెడ,అక్టోబర్23(సూర్యరేఖ)** దివ్యాంగ పిల్లల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని బాలవికాస సంస్థ సెంటర్ మేనేజర్ గంధసిరి ఉపేంద్ర అన్నారు.మరిపెడ మండల కేంద్రంలోని బాలవికాస కార్యాలయంలో శుక్రవారం బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో హ్యాండీక్యాప్ చిల్డ్రన్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పిల్లలకు పలు అంశాలపై అవగాహన కల్పించడంతోపాటు నిత్యావసర సరుకులు,విద్యా సామగ్రిని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గంధసిరి ఉపేంద్ర మాట్లాడుతూ...పిల్లలకు విద్యతోపాటు నైతిక విలువలు,క్రమశిక్షణ,మంచి నడవడిక ఎంతో అవసరమని పేర్కొన్నారు.పిల్లలు చదువుతోపాటు నైతిక విలువలను అలవర్చుకోవాలని సూచించారు.సమాజంలో ప్రతి ఒక్కరితో గౌరవంగా మెలగాలని,క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని అలవర్చుకోవాలని తెలిపారు. తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు,పెద్దల పట్ల గౌరవభావంతో ఉండాలని పేర్కొన్నారు.పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి,వారిని ప్రోత్సహించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు.సమావేశం అనంతరం దివ్యాంగ పిల్లలకు నిత్యావసర సరుకులతోపాటు స్కూల్ బ్యాగులు, నోట్‌బుక్స్,పెన్నులు,వాటర్ బాటిళ్లు,జవల్ బెడ్‌షీట్లు తదితర వస్తువులను అందజేశారు. దివ్యాంగ పిల్లల విద్యాభివృద్ధికి,వారి జీవితాల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సహ కోఆర్డినేటర్లు జుజ్జూరి ఉపేంద్ర,గుగులోత్ కవిత,గ్రూప్ లీడర్లు సమ్మక్క,ఉష,ప్రమీల,లలిత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హీరో ప్రభాస్ జన్మదిన వేడుకలు..



**సుల్తానాబాద్,అక్టోబర్23(సూర్యరేఖ)** పాన్ ఇండియా,యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం సుల్తానాబాద్ పట్టణంలోని మానసిక వికలాంగ కేంద్రంలో ప్రభాస్ అభిమాని చాతల శివ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.అనంతరం చిన్నారులకు,వృద్ధులకు అన్నదానం చేశారు.ఈ సందర్భంగా చాతల శివ మాట్లాడుతూ...ప్రభాస్ కేవలం సినిమా హీరో మాత్రమే కాదని,ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ మానవత్వం కలిగిన గొప్ప వ్యక్తి అని ప్రభాస్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్,ప్రభాస్ అభిమానులు పూసల రాకేష్,గర్వందుల సతీష్,కనిగంటి శ్రీకాంత్,ప్రశాంత్ గౌడ్ సెంటర్ ఇంచార్జి శ్రీనివాస్ ఫౌండేషన్ సభ్యులు దేశెట్టి రమేష్,సిబ్బంది సరస్వతి,కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## రాందాస్ అగర్వాల్ జన్ సేవా సమ్మాన్ జాతీయ పురస్కారానికి డాక్టర్ బాలు ఎంపిక..




**కామారెడ్డి,అక్టోబర్23(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయ సభ్యులు డాక్టర్ బాలు దేశంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన రాందాస్ అగర్వాల్ జన్ సేవాసమ్మాన్ జాతీయ పురస్కారం2026కు ఎంపిక కావడం జరిగింది.ఈ అవార్డును ఈనెల31వ తేదీన ఢిల్లీలో నిర్వహించనున్న సమావేశంలో లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాచే అందుకోవడం జరుగుతుం దని అన్నారు.ఈ పురస్కారానికి అవకాశం కల్పించిన ఐవిఎఫ్ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ గంజి రాజమౌళి గుప్త,ఐవిఎఫ్ జాతీయ సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్,రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్త,ఐవిఎఫ్ జాతీయ అధ్యక్షులు అశోక్ అగర్వాల్ లకు,ఐవిఎఫ్ తెలంగాణ విభాగానికి,19సంవత్సరాలుగా సహకరిస్తున్న రక్తదాతలకు ,శ్రేయోభి లాషులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ...2007లో రక్తదాన కార్యక్రమాలను కామారెడ్డి కేంద్రంగా ప్రారంభించి నేడు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్నామని,వ్యక్తిగతంగా 84సార్లు రక్తదానం,తలసేమియా బాధిత చిన్నారుల కోసం 6,000 యూనిట్లకు పైగా రక్తాన్ని సేకరించడం,350కి పైగా రక్తదాన శిబిరాలు నిర్వహించి 30వేల యూనిట్ల రక్తాన్ని అందజేసినందుకు,రక్తదానం పైన అవగాహన కార్యక్రమాలు,సామాజిక సేవా కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించినందుకు గాను ఈ పురస్కారం అందుకోవడం జరిగిందని అన్నారు.ఇదే స్ఫూర్తితో రాబోయే రోజుల్లో తలసేమియా బాధిత చిన్నారుల కోసం మరిన్ని రక్తదాన శిబిరాలను నిర్వహించి వారి ప్రాణాలను కాపాడడం కోసం కృషి చేస్తానని అన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శ్రీకారం..



**కామారెడ్డి,అక్టోబర్ 23(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా శుక్రవారం చిన్నమల్లారెడ్డి గ్రామంలో లబ్ధిదారుల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భీమయాల లక్ష్మీ రాజు,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ధర్మగొని లక్ష్మిరాజగౌడ్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు,పాల్గొన్నారు అనంతరం వారు. గ్రామ పెద్దలు లబ్ధిదారులతో మాట్లాడి ఇంటి నిర్మాణ పనుల ప్రాధాన్యతను వివరించారు.ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ, నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఇళ్ల నిర్మాణ పనులను చేపట్టి,నిర్ణీత గడువులోగా పూర్తి చేసుకోవాలని సూచించారు.ఇంటి నిర్మాణం అనేది ప్రతి కుటుంబానికి జీవితకాల స్వప్నమని,ఆకలను సాకారం చేసుకునే క్రమంలో నిర్మాణ నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని లబ్ధిదారులకు వివరించారు. ఇంటి నిర్మాణానికి సంబంధించిన ప్రభుత్వ నిబంధనలు,సాంకేతిక సూచనలు,నిర్మాణ సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. ముఖ్యంగా పునాదులు,గోడలు, పిల్లర్లు,బీమ్‌లు,స్లాబ్ వంటి నిర్మాణ భాగాల్లో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని, అవసరమైన చోట సాంకేతిక నిపుణుల సూచనలు తీసుకోవాలని తెలిపారు.నాసిరకం నిర్మాణ సామగ్రిని ఉపయోగించకుండా,ఇంజినీరింగ్ సూచనల ప్రకారం నిర్మాణ పనులను చేపట్టాలని సూచించారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు,అర్హతలు,నిర్మాణ దశలు,సంబంధిత అధికారుల సూచనలను పాటిస్తూ పనులను ముందుకు తీసుకెళ్లాలని వివరించారు.

# అర్హులకు సంక్షేమ ఫలాలు పారదర్శకంగా అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం..





**సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి..**

**ప్రజాసౌలభ్యం కోసమే స్మార్ట్ రేషన్ కార్డులు..**

**బుర్కి తండా సర్పంచ్ అజ్మీరా జ్యోతి వీరన్న**

**చెన్నూ తండాలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ..**

**మరిపెడ,అక్టోబర్23(సూర్యరేఖ)** అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలను పారదర్శకంగా అందించడమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని బుర్కి తండా సర్పంచ్ అజ్మీరా జ్యోతి వీరన్న అన్నారు.శుక్రవారం మరిపెడ మండలం బుర్కితండా గ్రామ పంచాయతీ పరిధిలోని చెన్నూ తండాలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా లబ్ధిదారులకు సర్పంచ్ స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా అజ్మీరా జ్యోతి వీరన్న మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించేందుకు కృషి చేస్తోందని తెలిపారు.పేద, మధ్య తరగతి కుటుంబాల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.ప్రజలకు రేషన్ సేవలను మరింత సులభతరం చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తోందన్నారు.లబ్ధిదారుల పూర్తి వివరాలతో కూడిన ఈ కార్డుల ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వం అందించే నిత్యావసర సరుకులు,రేషన్ సౌకర్యాలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని తెలిపారు.సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులకు పారదర్శకంగా అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కోరారు.ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగి ఉండాలని,అర్హత ఉన్న కుటుంబాలు వాటి ద్వారా లభించే ప్రయోజనాలను పొందాలని సూచించారు.కార్డులు అందుకున్న లబ్ధిదారులు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అజ్మీరా భాగ్యమ్మ,వార్డు సభ్యులు వాంకుడోత్ జేత్యా,అజ్మీరా మసురు,అజ్మీరా బద్రు,కాంగ్రెస్ గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి వాంకుడోత్ శ్రీను,కాంగ్రెస్ సీనియర్ నాయకులు,గ్రామ పెద్దలు,పార్టీ కార్యకర్తలు, తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

# శరవేగంగా రామంతాపూర్ పెద్ద చెరువు సుందరీకరణ పనులు..





**రూ.19కోట్లతో చెరువు అభివృద్ధి..**

**పనుల పురోగతిని పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు**

**రామంతాపూర్,అక్టోబర్23(సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని రామంతాపూర్ పెద్ద చెరువు సుందరీకరణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి.చెరువు అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.19కోట్లు కేటాయించగా,హైడ్రా ఆధ్వర్యంలో చేపడుతున్న పనుల పురోగతిని హబ్సీగూడ,రామంతాపూర్,వెంకట్ రెడ్డినగర్ డివిజన్లకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో హబ్సీగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి,ఆయా డివిజన్ల అధ్యక్షులు, కోఆర్డినేటర్లు,సీనియర్ నాయకులు పాల్గొన్నారు. మొత్తం 18.23ఎకరాల విస్తీర్ణంలో ఉన్న పెద్ద చెరువు పరిసర ప్రాంతాల అభివృద్ధికి చేపడుతున్న పనులను వారు పరిశీలించారు.ఈ సందర్భంగా హబ్సీగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ...ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు,ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి చొరవతో చెరువు అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయని తెలిపారు.చెరువు సుందరీకరణ కోసం ప్రభుత్వం రూ.19కోట్లు కేటాయించడం హర్షణీయమన్నారు. ఉప్పల్ మాజీ ఫ్లోర్ లీడర్ కంది ఆగిరెడ్డి మాట్లాడుతూ...ఎన్నో ఏళ్లుగా చెత్తాచెదారంతో నిండిపోయిన రామంతాపూర్ పెద్ద చెరువు ప్రాంత రూపురేఖలను మార్చేందుకు చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. చెరువు అభివృద్ధికి భారీగా నిధులు కేటాయించి, పనులు త్వరగా పూర్తయ్యేలా కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డికి హబ్సీగూడ డివిజన్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు బొప్పనపల్లి సుధాకర్ రెడ్డి,హబ్సీగూడ డివిజన్ కోఆర్డినేటర్ మహమ్మద్ తౌఫిక్,జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు గణేష్ నాయక్,సీనియర్ నాయకులు మురళీకృష్ణముదిరాజ్,ధర్మా నాయక్,కిషన్ నాయక్, రాజు నాయక్, రమేష్ నాయక్, లక్ష్మీనారాయణ, గుండు రాజన్న,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వాసు నాయక్, సుమన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. హబ్సీగూడతో పాటు రామంతాపూర్, వెంకట్ రెడ్డి నగర్ డివిజన్లకు చెందిన కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## ముదిరాజ్‌ల హక్కుల సాధనకు సింహగర్జన..

**బీసీ-డీ నుంచి బీసీ-ఏలోకి మార్పే ప్రధాన డిమాండ్**

**అక్టోబర్ 25న మంచిర్యాలలో మహాసభ..వేలాదిగా తరలిరావాలి**



**మంచిర్యాల,అక్టోబర్23(సూర్యరేఖ)** ముదిరాజ్ సామాజిక వర్గ హక్కుల సాధన, అభ్యున్నతి,రాజకీయ చైతన్యమే లక్ష్యంగా అక్టోబర్ 25న మంచిర్యాలలో నిర్వహించనున్న ముదిరాజ్ సింహగర్జనను విజయవంతం చేయాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ మంచిర్యాల జిల్లా యువజన అధ్యక్షుడు గరిగే సుమన్ పిలుపునిచ్చారు.కుల బాంధవులంతా ఐక్యంగా కదిలి తమ సంఘటిత శక్తిని చాటాలని శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో కోరారు.మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వేంపల్లి పద్మావతి గార్డెన్‌లో నిర్వహించనున్న ఈ మహాసభలో ముదిరాజ్ సామాజిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలు, హక్కుల సాధనకు చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించనున్నట్లు తెలిపారు.ముఖ్యంగా ముదిరాజ్‌లను బీసీ-డీ నుంచి బీసీ-ఏలోకి మార్చాలన్న ప్రధాన డిమాండ్‌ను బలంగా వినిపించడంతో పాటు విద్య,ఉపాధి రంగాల్లో యువతకు మరిన్ని అవకాశాలు కల్పించడం, సామాజిక అభివృద్ధి,సంఘటిత బలోపేతంపై భవిష్యత్ ప్రణాళిక రూపొందించనున్నట్లు పేర్కొన్నారు.ఈ సింహగర్జనకు తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు,శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్,రాష్ట్ర మంత్రులు గడ్డం వివేక్ వెంకటస్వామి,వాకిటి శ్రీహరి,ఎమ్మెల్యేలు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు,గడ్డం వినోద్ వెంకటస్వామి,ఎంపీ గడ్డం వంశీకృష్ణ,ఈటల రాజేందర్,బీసీ నేత నీలం మధుతో పాటు పలువురు ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు హాజరుకానున్నట్లు సుమన్ వెల్లడించారు.ముదిరాజ్‌ల ఐక్యతను చాటుతూ, హక్కుల సాధన దిశగా కొత్త కార్యాచరణకు నాంది పలికే ఈ సభకు మంచిర్యాల జిల్లా నలుమూలల నుంచి కుల బాంధవులు వేలాదిగా తరలిరావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఉప్పల్ భగాయత్ ఫేజ్-2కు రూ.5.86కోట్ల నిధుల మంజూరు..

**రెండు ప్రధాన రహదారుల రీకార్పెటింగ్ పనులకు నిధులు..**

**మందుముల పరమేశ్వర్‌రెడ్డి సహకారంతో మంజూరు చేయించిన మాజీ కార్పొరేటర్ రజిత రెడ్డి**




**ఉప్పల్,అక్టోబర్23(సూర్యరేఖ)** ఉప్పల్ భగాయత్ హెచ్‌ఎండీఏ లేఅవుట్‌లో అభివృద్ధి పనులకు నిధుల మంజూరు కొనసాగుతోంది. లేఅవుట్‌లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు పలు అభివృద్ధి పనులకు ఇప్పటికే పెద్ద మొత్తంలో నిధులు మంజూరై పనులు కొనసాగుతున్నాయి.ఈ క్రమంలో తాజాగా మరో రూ.5.86కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి సహకారంతో మాజీ కార్పొరేటర్ మందుముల రజితరెడ్డి ఈ నిధులను మంజూరు చేయించారు.ఫేజ్-2లో దెబ్బతిన్న రెండు ప్రధాన రహదారులకు రీకార్పెటింగ్ పనులు చేపట్టేందుకు ఈ నిధులను కేటాయించారు.

**రెండు రహదారుల అభివృద్ధికి నిధుల కేటాయింపు..**

**రూ.3.88 కోట్లతో రహదారి రీకార్పెటింగ్:**

ఉప్పల్ భగాయత్ ఫేజ్-2లో ఇన్నర్ రింగ్‌రోడ్ నుంచి సుఖీ శ్రీసుమేరు మీదుగా డీమార్ట్ వాటర్ ట్యాంక్, హెచ్‌ఎండబ్ల్యూఎస్‌ఎస్ వరకు దెబ్బతిన్న బీటీ రోడ్డుకు రీకార్పెటింగ్ పనులు చేపట్టనున్నారు.

**రూ.1.98 కోట్లతో మరో రహదారి అభివృద్ధి:**

ఫేజ్-2లోని వాసవి క్రౌన్ ఈస్ట్,సుఖీ శ్రీసుమేరు లేన్ల సమీపంలో దెబ్బతిన్న బీటీ రోడ్డుకు రీకార్పెటింగ్ పనులు చేపట్టనున్నారు.ఈ రెండు పనులకు కలిపి రూ.5.86కోట్ల నిధులు మంజూరు కావడంతో ఆయా ప్రాంతాల్లో రహదారుల పరిస్థితి మెరుగుపడనుంది. రోడ్లపై ప్రయాణించే వాహనదారులకు ఇబ్బందులు తగ్గడంతో పాటు స్థానికులకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి.

## లోహిత్ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర



**ఖమ్మం,అక్టోబర్23(సూర్యరేఖ)** కల్లూరు బీఆర్ఎస్ పార్టీ యువజన మండల అధ్యక్షులు కల్లూరు మున్సిపల్ 18వ వార్డు కౌన్సిలర్ అయిన పెడకంటి రామకృష్ణ కుమారుడు లోహితుకు ప్రమాదవశాత్తు కాలికి గాయమైయి ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆస్పత్రికి వెళ్లి లోహితును పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.అతనికి ధైర్యం చెప్పి డాక్టర్ల సలహా మేరకు తగిన విశ్రాంతి తీసుకోవాలని సూచించారు వారి వెంట పెడకంటి రామకృష్ణ,సలీం,చిరంజీవి,తదితరులు ఉన్నారు.

## ఈనెల 25న చలో హైదరాబాద్ జయప్రదం చేయండి..

**సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు.**

**మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ..**



**సుల్తానాబాద్, అక్టోబర్ 23(సూర్య రేఖ)** కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చొరవ చూపాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25న తలపెట్టిన మహాధర్నాను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మహాధర్నాకు సంబంధించిన పోస్టర్ ను పట్టణంలోని హమాలీ కార్మిక భవన్ లో రైస్ మిల్లు హమాలి కార్మికులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ముత్యంరావు మాట్లాడుతూ...అక్టోబర్ 25,న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద సిఐటియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహిస్తున్నామని అన్నారు.కార్మికులకు నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని,కనీస వేతనం నెలకు రూ.42వేలుగా నిర్ణయించాలని, కార్మికులకు సామాజిక భద్రత,ఉద్యోగ భద్రత కల్పించాలని,గత ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలోని రైస్ మిల్లు కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈధర్నాలో రైస్ మిల్లు ఆపరేటర్స్,గుమస్తాలు,లారీ డ్రైవర్స్,హమాలీ కార్మికులు,మహిళా కూలీలు తదితర పారిశ్రామిక కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు తాండ్ర అంజయ్య,సావనపల్లి వెంకటస్వామి,మాతంగి రాజమల్లు,నౌండ్ల బ్రహ్మచారి.మీనుగు రాజు, కంకణాల కొమురయ్య,సారయ్య,రాజయ్య, సదయ్య,తదితరులు పాల్గొన్నారు

## ఖమ్మం,వరంగల్,నల్గొండ,పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు దరఖాస్తుల ఆహ్వానం.



**ఖమ్మం,అక్టోబర్23(సూర్యరేఖ)** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో ఖమ్మం,వరంగల్, నల్గొండ,పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకునేందుకు కల్లూరు మున్సిపాలిటీ కార్యాలయంలో ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ జి.సాయికృష్ణారెడ్డి తెలిపారు.31అక్టోబర్ 2023నాటికి డిగ్రీ పూర్తి చేసిన అర్హులైన పట్టభద్రులు ఓటరు నమోదు కోసం ఫారం--18 సమర్పించవచ్చని పేర్కొన్నారు.

**దరఖాస్తు చేసుకునే వారు తీసుకురావలసిన పత్రాలు..**

డిగ్రీ మెమో(డిగ్రీ ఉత్తీర్ణత ధ్రువపత్రం),మొబైల్ నంబర్,ఆధార్ కార్డు,పాస్‌పోర్ట్ సైజు ఫోటో తీసుకురావాలని సూచించారు.దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ నవంబర్06 కావున,అర్హులైన పట్టభద్రులు అవసరమైన పత్రాలతో కల్లూరు మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నమోదు కేంద్రాన్ని సంప్రదించి, గడువులోగా ఫారం--18 సమర్పించి తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

## దసరా శుభాకాంక్షలు తెలిపిన మాజీ కౌన్సిలర్ కోరని దయానంద్(డేవిడ్)

**తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డితో మర్యాదపూర్వక భేటీ..**



**రాజేంద్రనగర్, అక్టోబర్23 (సూర్యరేఖ):** రాజేంద్రనగర్ నియోజకవర్గం సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ కోరని దయానంద్( డేవిడ్ )తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేంద ర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఇరువురి మధ్య ఆత్మీయ పలకరింపు చోటుచేసుకుంది.విజయదశమి పండుగ ప్రజల జీవితాల్లో కొత్త ఆశలు,ఆనందాలు నింపాలని,ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా,సుభిక్షంగా ఉండాలని కోరాని దయానంద్ ఆకాంక్షించారు. దసరా పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలుస్తుందని,ప్రజల మధ్య ఐక్యత,సోదరభావం,సామరస్యం మరింత బలపడేందుకు ఇలాంటి పండుగలు దోహదపడతాయని పేర్కొన్నారు .ప్రజలందరూ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకుంటూ పరస్పర ప్రేమాభిమానాలను పంచుకోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా పట్నం మహేందర్‌రెడ్డికి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ,రానున్న రోజులు ప్రజలకు శుభప్రదంగా ఉండాలని కోరుకున్నారు.

## జర్నలిస్టు వర్కాల కృష్ణయ్యకు మాతృ వియోగం...

**నివాళులర్పించి టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**



**నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్23(సూర్యరేఖ)** హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్(హెచ్ యూజే)సీనియర్ నాయకుడు,నమస్తే తెలంగాణ రిపోర్టర్ వర్గాల కృష్ణయ్య తల్లి వర్కాల చిన్నమ్మ (85)అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మరణించారు. విషయం తెలుసుకున్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్( టీడబ్ల్యూజేఎఫ్)రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య బృందంతో అంబర్ పేటలోని జైస్వాల్ గార్డెన్స్ లో గల జర్నలిస్టు వర్కాల కృష్ణయ్య ఇంటికి వెళ్ళి చిన్నమ్మ భౌతిక కాయంపై పూలమాల ఉంచి నివాళులర్పించారు. నివాళులు అర్పించిన వారిలో ఆయనతో పాటు టీడబ్ల్యూజేఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు కుంచం శ్రీనివాస్,నాయకులు సతీష్ ముదిరాజ్,రమేష్ తదితరులు చిన్నమ్మ భౌతిక కాయానికి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మామిడి సోమయ్య...వర్కాల కృష్ణయ్య ను అతని కుటుంబ సభ్యులకు పరామర్శించి ఓదార్చారు.చిన్నమ్మ భౌతిక కాయానికి సాయంత్రం అంబర్ పేట స్మశాన వాటికలో అంత్యక్రియలు జరిగాయి.

# పిల్లలందరికీ టీకాలు వేయించాలి..





**క్యాచ్‌అప్ వ్యాక్సినేషన్‌ను విజయవంతం చేయాలి..**

**మందమర్రి ఆరోగ్య ఉపకేంద్రాన్ని తనిఖీ చేసిన డీఎంహెచ్ఓ డాక్టర్ నరేందర్ రాథోడ్**

**మందమర్రి,అక్టోబర్23(సూర్యరేఖ)** ప్రభుత్వం నిర్దేశించిన వైద్య సేవలను ప్రజలకు సమర్థవంతంగా అందించడంతో పాటు,టీకాలకు దూరమైన పిల్లలందరినీ గుర్తించి వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ వైద్య సిబ్బందిని ఆదేశించారు.శుక్రవారం ఉప జిల్లావైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్‌తో కలిసి మందమర్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఊరు మందమర్రి ఆయుష్మాన్ ఆరోగ్య ఉపకేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా ఉపకేంద్రంలో అందిస్తున్న వైద్య సేవలను,రికార్డుల నిర్వహణను పరిశీలించి వైద్యాధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.

**31వ తేదీ వరకు క్యాచ్‌అప్ వ్యాక్సినేషన్..**

జిల్లాలో శుక్రవారం నుంచి ఈనెల31వ తేదీ వరకు నిర్వహిస్తున్న క్యాచ్‌అప్ వ్యాక్సినేషన్ కార్యక్రమంలో భాగంగా టీకాలు తీసుకోని,మధ్యలో తప్పిపోయిన పిల్లలను గుర్తించి వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని డీఎంహెచ్ఓ సూచించారు.ప్రతి ఆరోగ్య కార్యకర్త తమ పరిధిలోని పిల్లల వివరాలను సిద్ధంగా ఉంచుకొని,టీకాల షెడ్యూల్ ప్రకారం సరైన పద్ధతిలో టీకాలు వేయాలని ఆదేశించారు.

**పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం..**

వాతావరణ మార్పుల నేపథ్యంలో దగ్గు,జలుబు, జ్వరాలు,వైరల్ జ్వరాలతో పాటు మలేరియా, డెంగ్యూ,చికున్‌గున్యా వంటి వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.స్థానిక సర్పంచులు ,గ్రామపంచాయతీ సిబ్బంది,మున్సిపల్ అధికారులు,సిబ్బంది, కార్పొరేటర్ల సహకారంతో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాలను ముమ్మరం చేయాలని కోరారు.స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య ఉపకేంద్రాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.కుష్ఠ వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న సర్వేలో ఆరోగ్య సిబ్బంది చురుగ్గా పాల్గొని వ్యాధిగ్రస్తులను గుర్తించాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి గర్భిణులు, చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని పరిశీలించారు.

**సమయపాలన తప్పనిసరి..**

జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో వైద్యులు సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని డాక్టర్ నరేందర్ రాథోడ్ ఆదేశించారు. వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ నాణ్యమైన వైద్య సేవలు అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యురాలు డాక్టర్ లక్ష్మీప్రసన్న,జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్,సీహెచ్‌వోలు నామదేవ్,పుట్ట సత్తయ్య, శ్రీనివాస్,అల్లాడి శ్రీనివాస్,విజయ,ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు,మధు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ అభివృద్ధికి కృషి.. తాగునీటి వసతుల కల్పనకు చర్యలు..





**ప్రజలకు తాగునీరు అందించడమే లక్ష్యంగా ముందుకు..**

**మూలమర్రి తండా సర్పంచ్ భూక్యాజానకీ రాములు నాయక్**

**ధరావత్ తండాలో బోరు నుంచి వాటర్ ట్యాంకుకు పైప్‌లైన్ ఏర్పాటు..**

**పనులకు శ్రీకారం చుట్టిన సర్పంచ్..**

**మరిపెడ,అక్టోబర్23(సూర్యరేఖ)** గ్రామ పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తూ,ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నట్లు మూలమర్రి తండా సర్పంచ్ భూక్యాజానకీ రాములు నాయక్ తెలిపారు.మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం మూలమర్రి తండా గ్రామ పంచాయతీ పరిధిలోని ధరావత్ తండాలో శుక్రవారం బోరు నుంచి వాటర్ ట్యాంకుకు పైప్‌లైన్ ఏర్పాటు చేసే పనులను సర్పంచ్ భూక్యా జానకీ రాములు నాయక్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ జానకీ రాములు మాట్లాడుతూ.. బోరు నుంచి పైప్‌లైన్ ద్వారా నీటిని వాటర్ ట్యాంకుకు సరఫరా చేసి,అక్కడి నుంచి గ్రామ ప్రజలకు తాగునీరు అందించేందుకు వీలవుతుందని తెలిపారు.గ్రామంలో తాగునీటి అవసరాలను గుర్తించి,ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రాధాన్యం ఇస్తామని పేర్కొన్నారు.ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించడం గ్రామ పంచాయతీ ప్రధాన బాధ్యతల్లో ఒకటని,గ్రామాభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని అన్నారు.పైప్‌లైన్ పనులను త్వరితగతిన పూర్తి చేసి,తాగునీటి సరఫరాను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.గ్రామ ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతూ,మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,నాయకులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను బేషరతుగా రద్దు చేయాలి..

**మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్యకు వినతిపత్రం అందజేత..**

**బెల్లంపల్లి,అక్టోబర్23(సూర్యరేఖ)** ప్రజా వ్యతిరేకమని పేర్కొంటూ ఎస్ఐఆర్ ప్రక్రియను బేషరతుగా రద్దు చేయాలని,ఓటరు జాబితా నుంచి తొలగించిన అర్హులైన ఓటర్ల పేర్లను తిరిగి చేర్చాలని సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్‌కేఎం),రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.ఈ మేరకు మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శి కొండు బానేష్,ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు లాల్ కుమార్ మాట్లాడుతూ...కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తనకు వ్యతిరేకంగా ఉన్నవారితో పాటు ముస్లిం,క్రైస్తవ,ఇతర మైనారిటీ వర్గాలకు చెందిన అర్హులైన ఓటర్ల పేర్లను తొలగించే కుట్రలకు పాల్పడుతోందని ఆరోపించారు.ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ స్వతంత్రంగా వ్యవహరించకుండా కేంద్ర ప్రభుత్వానికి అనుకూలంగా



వ్యవహరిస్తున్నారని విమర్శించారు .దేశవ్యాప్తంగా కోట్లాది మంది అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించబడాయని ఆరోపిస్తూ,ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఎలాంటి షరతులు విధించకుండా తొలగించిన అర్హులైన ఓటర్లందరి పేర్లను ఓటరు జాబితాలో తిరిగి చేర్చాలని కోరారు.ఈ కార్యక్రమంలో బోడెంకి చందు(ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శి),గోగర్ల శంకర్(ఏఐకేకేఎస్ జిల్లా కార్యదర్శి) ,ప్రకాష్(సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు), ఇందారపు రాజేష్(ఏఐకేఎస్ జిల్లా సహాయ కార్యదర్శి),దొంద ప్రభాకర్ (ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు), మహేష్(డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి), రాములు (రజక్)జిల్లా కార్యదర్శి,ప్రేమ్ కుమార్ (జిల్లా కమిటీ సభ్యుడు),వేల్పుల శంకర్ (ఏఐకేకేఎస్ జిల్లా నాయకుడు)తదితరులు పాల్గొన్నారు.

# మహిళల అక్రమ రవాణా, సైబర్ చట్టాలపై అంగన్వాడీ టీచర్స్ కి శిక్షణ..

## మహిళలు,పిల్లల అక్రమ రవాణా నిర్మూలనలో అంగన్వాడీ టీచర్స్ కీలక పాత్ర పోషించాలి..

ఎసీడీపీఓ-మెహెరున్నిసా బేగం

ప్రజ్వల జిల్లా సమన్వయ కర్త-సురేష్ కుమార్,మహిళా శిషు సంక్షేమశాఖ

**ఖమ్మం,అక్టోబర్23(సూర్యరేఖ)** కల్లూరు ప్రాజెక్ట్ మరియు ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్స్ కి మానవ అక్రమ రవాణా,సైబర్ ట్రాఫికింగ్,అక్రమ రవాణా చట్టాలపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.కల్లూరు రైతు వేదిక నందు నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమానికి స్థానిక,ఏసీడీపీఓ మెహెరున్నిసాబేగం ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణ కార్యక్రమంను ఉద్దేశించి మాట్లాడుతూ...మానవ అక్రమ రవాణా అనేది ప్రపంచంలోనే మూడవ అతి పెద్ద నేరంగా ఉంది.ప్రతి రోజు ఎంతో మంది అమ్మాయిలు, మహిళలు,చిన్న పిల్లలు ఈ అక్రమ రవాణాకు గురి అవుతున్నారు.పిల్లలను పనులలో పెట్టుకోవడం,యువతులను లైంగిక వ్యాపారంలో ఉపయోగించడం జరుగుతుంది.ముక్యంగా యువత సెల్ ఫోన్ మోజులో పడి పేస్ బుక్,ఇంస్టాగ్రామ్, స్నాప్ చాట్,మెసేంజర్ లాంటి సోషల్ మీడియాలో పోస్ట్ చేసినప్పుడు,సైబర్ ట్రాఫికర్స్ ఫోటోలను డౌన్లోడ్ చేసి,మార్ఫింగ్ చేసి,అమ్మాయిలను మహిళలను బ్లాక్ మెయిల్ చేస్తూ లైంగిక వేధింపులకు గురి చేస్తున్నారు కాబట్టి అవగహన పెంచుకున్న అంగన్వాడీ టీచర్స్ మీసెంటర్ పరిధిలో జరిగే తల్లుల మీటింగ్ లలో,గ్రామ సభలలో చెప్పాలి..ఏదైనా సమస్యలు వస్తే112పోలీస్ మరియు 1930సైబర్ టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించాలని తెలిపారు . చట్టాలను అనుసరించేటప్పుడు సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.ఆడపిల్లల మహిళల రక్షణ కొరకు ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ స్థాపించబడింది.పద్మశ్రీ డాక్టర్.సునీత కృష్ణన్ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు 35000మంది అమ్మాయిలను చిన్న పిల్లలను కాపాడి పునరావాసం కల్పించడం జరిగింది.మహిళా శిషు సంక్షేమశాఖ ఖమ్మం ద్వారా మండల స్థాయిలో అంగన్వాడీ టీచర్స్ కి అక్రమ రవాణా,సైబర్ ఆధారిత అక్రమ రవాణాపై అవగాహన కల్పిస్తూ సంబంధిత చట్టాలు బి.ఎన్.ఎస్-భారతీయ న్యాయ సంహిత చట్టం-2023ఐటిపిఏ -అనైతిక అక్రమ రవాణా నిరోధక చట్టం-1956పిఓసిఎస్ఓ-బాలబాలికల లైంగిక నేరాల సంరక్షణ చట్టం-



2012బాల్య వివాహాల నిషేధ చట్టం-2006జెజె-బాలల న్యాయ చట్టం-2015ల గురించి వివరిస్తూ ముఖ్యమైన సెక్షన్స్ ను నోట్ చేయడం జరిగింది.సమస్యలు ఎదురైనప్పుడు ప్రభుత్వం రూపొందించి అమలు చేస్తున్న టోల్ ఫ్రీ నంబర్స్ ను సంప్రదించాలి 112 -ఇంటిగ్రెటెడ్ టోల్ ఫ్రీ నెంబర్ (పోలీస్, ఏదయినా క్రైమ్)1930-సైబర్ క్రైమ్,181-మహిళా హెల్ప్ లైన్.1908డ్రగ్స్ అండ్ నార్కోటిక్స్ ఈ శిక్షణలో మోసపోయిన అమ్మయిల జీవితాలతో కూడిన లఘు చిత్రలను ప్రదర్శించి, గ్రూప్ చర్చల ద్వారా శిక్షణ పొందడం జరిగింది.శిక్షణ పొందిన అంగన్వాడీ టీచర్స్ తో సమాజ జాగృతి సంఘము ను ఏర్పాటు చేసి,గ్రామ స్థాయిలో సర్పంచ్,వార్డ్ మెంబెర్,పంచాయతీ సెక్రటరీ, పోలీస్, ఎంపీడీఓ,ఎమ్మార్వోలకు సమస్యలను రిపోర్ట్ చేయాలనీ సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రజ్వల అసిస్టెంట్ కోఆర్డినేటర్ నీలిమ,ఐసిడిఎస్ సూపర్ వైసర్లు ఉషారాణి,భవాని, వెంకటమ్మ,సుజాత మరియు కల్లూరు మండల అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు

# ఎల్నినో ప్రభావం.. యాసంగిలో ఆరుతడి పంటలే మేలు

నేల సారం కాపాడుతూ..నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలి

రైతులకు వ్యవసాయశాఖ అధికారుల సూచన

**మందమర్రి,అక్టోబర్23(సూర్యరేఖ)** వాతావరణ మార్పులు,ఎల్నినో ప్రభావం నేపథ్యంలో రాబోయే యాసంగి సీజన్లో నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని వరికి బదులుగా ఆరుతడి పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు.వ్యవసాయాన్ని పరిరక్షించడం,నేల సారాన్ని పెంపొందించడం,సహజ వనరులను కాపాడటమే లక్ష్యంగా శుక్రవారం మందమర్రి మండలం ఆదిల్పేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో 'ఖేత్ బచావో అభియాన్' కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా చెన్నూర్ సహాయ వ్యవసాయ సంచాలకులు బానోత్ ప్రసాద్ మాట్లాడుతూ...రైతులు సంప్రదాయ సాగు విధానాల్లో అవసరమైన మార్పులు చేసుకుంటూ ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాలని సూచించారు.భూసార పరీక్షల ఆధారంగా పంటలకు అవసరమైన ఎరువులను సమతుల్యంగా వినియోగించాలని,సహజ,సేంద్రియ ఎరువులకు ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు.

**పంటల మార్పిడితో ప్రయోజనాలు..**

ఒకే రకమైన పంటల సాగుకు పరిమితం కాకుండా పప్పుధాన్యాలు, నూనెగింజలు,ఉద్యాన పంటలను సాగు చేయడం ద్వారా పంటల వైవిధ్యీకరణ సాధ్యమవుతుందని అధికారులు తెలిపారు.వరి కోతల అనంతరం ఖాళీగా ఉండే భూములను సమర్థంగా వినియోగించుకోవాలని,



పంట అవశేషాలను కాల్చకుండా పర్యావరణహిత పద్ధతుల్లో నిర్వహించాలని సూచించారు.పంట వ్యర్థాలను దహనం చేయడం వల్ల నేలలోని ఉపయోగకరమైన సూక్ష్మజీవులకు నష్టం కలిగే ప్రమాదం ఉందని వివరించారు.

**ప్రతి నీటి చుక్కా విలువైనదే..**

నీటి వనరుల సంరక్షణ,భూగర్భ జలాల పునరుద్ధరణ,వర్షపు నీటి సేకరణపై రైతులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ప్రసాద్ సూచించారు.'పర్ డ్రాప్ మోర్ క్రాప్' కార్యక్రమం ద్వారా అందుబాటులో ఉన్న నీటితో అధిక పంట ఉత్పత్తి సాధించే విధానాలపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి. కిరణ్మయి,వ్యవసాయ విస్తరణ అధికారులు ఎం. రాజశేఖర్,ఎస్.కనకరాజు,సర్పంచ్ నెండుగురి పున్నం,కృషి సఖీలు వసంత,లిఖిత,రైతులు పాల్గొన్నారు.

## దసరా పర్వదినం సందర్భంగా కేటీఆర్,సబితా ఇంద్రారెడ్డిని కలిసిన పోరెడ్డి ధర్మారెడ్డి

రాజేంద్రనగర్,అత్తాపూర్ సర్కిళ్ల అభివృద్ధి,ప్రజా సమస్యలపై చర్చ...బీఆర్ఎస్ నాయకులతో కలిసి పండుగ శుభాకాంక్షలు.

**రాజేంద్రనగర్,అక్టోబర్23(సూర్యరేఖ):** దసరా పండుగను పురస్కరించుకుని రాజేంద్రనగర్,అత్తాపూర్ సర్కిళ్ల ఇన్చార్జి పోరెడ్డి ధర్మారెడ్డి బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ను మర్యాదపూర్వకంగా కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పండుగ విశిష్టతను ప్రస్తావిస్తూ ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు,ఆరోగ్యం, శాంతి,సమృద్ధి వెల్లివిరియాలని ఆకాంక్షించారు.అనంతరం రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిళ్ల పరిధిలోని పలు అంశాలపై కేటీఆర్తో చర్చించారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు,ప్రాంత అభివృద్ధికి సంబంధించిన అంశాలపై పార్టీ నాయకులు పరస్పరం అభిప్రాయాలు పంచుకున్నారు .ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు.తదుపరి మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే,మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని కూడా పోరెడ్డి



ధర్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. విజయదశమి పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలుస్తుందని,ప్రజల మధ్య ఐక్యత,సోదరభావం,సామరస్యం మరింత బలపడాలని ఆకాంక్షించారు.పండుగలు ప్రజలను ఒకచోట చేర్చి పరస్పర ఆత్మీయతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.బీఆర్ఎస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు ప్రజలతో మమేకమై స్థానిక సమస్యలపై నిరంతరం స్పందిస్తూ ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా చర్చించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎర్రోళ్ల యాదన్న,లక్ష్మిరాజ్,సరికొండ దుర్గేష్,రవీందర్ యాదవ్,అకిరా నందన్ తదితరులు పాల్గొన్నారు.

## సీఈసీ జ్ఞానేష్ కుమార్ను విధుల నుంచి తొలగించాలి..



**మరిపెడ,అక్టోబర్23(సూర్యరేఖ)** ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ)జ్ఞానేష్ కుమార్ను విధుల నుంచి తొలగించాలని,2023 ఎన్నికల చట్టాన్ని రద్దు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నల్లపు సుధాకర్,సీపీఐ(ఎం)మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్ డిమాండ్ చేశారు.దేశవ్యాప్త ప్రజా సంఘాల పిలుపులో భాగంగా శుక్రవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గుండెపుడి గ్రామపంచాయతీ బస్టాండ్ సెంటర్లో ధర్నా నిర్వహించారు .మండల కమిటీ సభ్యుడు బోడపట్ల రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సుధాకర్,మధుసూదన్ మాట్లాడుతూ... ఎస్ఐఆర్ పేరుతో దేశవ్యాప్తంగా ఓటర్లను తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు.ఎన్నికల కమిషన్ స్వతంత్రంగా, రాజ్యాంగబద్ధంగా పనిచేయాలని,ఓటు హక్కును కాపాడాలని వారు అన్నారు.ఎస్ఐఆర్ ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని,ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షించాలని డిమాండ్ చేశారు.ప్రజా ఉద్యమాలను అణచివేసే చర్యలను కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని కోరారు.డిమాండ్లు నెరవేరకపోతే కార్మికులు,విద్యార్థులు, మేధావులు,జర్నలిస్టులతో కలిసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాణాల రాజన్న,రైతు సంఘం మండల ప్రధాన కార్యదర్శి కందాల రమేష్,నలబోలు లక్ష్మారెడ్డి,అల్లి శ్రీనివాస్రెడ్డి,వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకుడు వడ్లకొండ ఉప్పలయ్య,జీఎంపీఎస్ గ్రామ నాయకులు బింగి మహేష్,చంద్ర నాయక్,బానోతు రవి,మారబోయిన మల్సూరు,లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## హిందూ సంస్కృతి పరిరక్షణకే అలయ్ బలయ్

బెల్లంపల్లిలో ఘనంగా అలయ్ బలయ్ కార్యక్రమం..

**బెల్లంపల్లి,అక్టోబర్23(సూర్యరేఖ)** హిందూ ధర్మ పరిరక్షణతో పాటు సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలనే ఉద్దేశంతో అలయ్ బలయ్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు బీజేపీ రాష్ట్ర నాయకుడు,మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి కొయ్యల ఏమాజి తెలిపారు.బెల్లంపల్లి పట్టణంలోని అగర్వాల్ భవన్లో శుక్రవారం కొయ్యల ఏమాజి ఆధ్వర్యంలో అలయ్ బలయ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...బెల్లంపల్లి పట్టణంలో తొలిసారిగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.బీజేపీ సీనియర్ నాయకుడు,మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయను స్ఫూర్తిగా తీసుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.రాబోయే రోజుల్లో అన్ని వర్గాలు, కులాలు,మతాలు, రాజకీయ పార్టీలు,సంఘాలను కలుపుకొని అలయ్ బలయ్ కార్యక్రమాన్ని మరింత ఘనంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు.కార్యక్రమానికి హాజరైన అతిథులకు కండువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు బొల్లెడ్ల కేశవరెడ్డి,ఎఫ్సీఐ సభ్యులు పులగం తిరుపతి,తాండూరు మండల అధ్యక్షుడు భరత్ కుమార్,జిల్లా కౌన్సిల్ సభ్యులు శనిగారపు శ్రావణ్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు రామయ్య యాదవ్,గోవర్ధన్,జిల్లా కార్యదర్శి ఆకుల శంకర్, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు నర్సింగ్,కల్లేపల్లి నవీన్,యుగంధర్,గణేష్,రాజ్కుమార్,రాములు, స్వామి,రాజేశం,తదితరులు పాల్గొన్నారు.



## నేడు మైలార్ దేవుపల్లి విద్యుత్ సెక్షన్ పరిధిలో విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు..

**రాజేంద్రనగర్, అక్టోబర్23(సూర్యరేఖ)** మైలార్ దేవుపల్లి విద్యుత్ సెక్షన్ పరిధిలో శనివారం విరిగిన స్తంభాలను మార్చడం కోసం సరఫరాల అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ తెలిపారు.సెక్షన్ పరిధిలోని పల్లెచెరువు విద్యుత్ ఫీడర్ లో ఉదయం10.30 నుండి11గంటల వరకు హరిజన్ బస్తీ,అయేషాకాలనీ, తమిళ బస్తీ , పారిశ్రామిక ప్రాంతం,రీగల్ గార్డెన్ ఫీడర్ పరిధిలో ఉదయం11:30నుండి మధ్యాహ్నం12గంటల వరకు సుభాన్ కాలనీ,ఇండల్ ఏరియా,మిలన్ కాలనీ, అన్మోల్ గార్డెన్ వెనుక భాగం,జహంగీరాబాద్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం12.30 నుండి1:30వరకు క్రిస్టల్ టౌన్,జహంగీరాబాద్,మిలత్ నగర్ ప్రాంతాల లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఇతర సమస్యలపై ఈ మొబైల్ 8712470085 కు ఫోన్ చేయాలని ఆయన కోరారు.



Printed and Published Mekkonda Premraj onbehalf of MPR Publications and Printed at H.No. 5-4-23, Bhavanicolony, Premavathipet, Rajendranagar, Rangareddy,Telangana 500030,RNI NO.TGTEL/25/A1713

# ఎల్‌నినో ప్రపంచవ్యాప్త ప్రభావాలపై ప్రజలను చైతన్య పర్చాలి...

**ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు.**

**రాష్ట్రంలోని అన్ని గ్రామాలు,పట్టణాలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి..**

**నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్23(సూర్యరేఖ)** ఎల్‌నినో ప్రపంచ వ్యాప్తంగా వాతావరణ పరిస్థితులపై చూపే ప్రభావం,వాటి వల్ల తలెత్తే పరిణామాలపై ప్రజలను చైతన్య పర్చాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్నారు.వాతావరణ మార్పులు,అధిక ఉష్ణోగ్రతలు,వర్షపాతంలో మార్పులు,తాగునీటి సమస్యలు వంటి అంశాలపై ఎల్ నినో చూపే ప్రభావాలను ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు,ముందస్తు జాగ్రత్తలపై విస్తృత ప్రచారం చేపట్టాలని అధికారులకు వారు సూచించారు.హైదరాబాద్లోని రవీంద్రభారతిలో సమాచారశాఖ అధికారులు,సాంస్కృతిక సారథి కళాకారులకు శుక్రవారం నిర్వహించిన ఒకరోజు చైతన్య సదస్సుకు ముఖ్యఅతిథిగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు హాజరయ్యారు.ఈ సందర్భంగా సి.ఎస్.సంజయ్ జాజు మాట్లాడుతూ...ఎల్‌నినో ప్రపంచవ్యాప్తంగా వాతావరణ పరిస్థితులను ప్రభావితం చేస్తోందని , దాని ప్రభావాలను ఎదుర్కొనేందుకు ప్రజలకు సమయానుకూలంగా సరైన సమాచారం అందించడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు.ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రంలో 20శాతానికి పైగా వర్షపాతం తక్కువగా నమోదయింది అన్నారు.దీనితో దాదాపు 20శాతం పంట విస్తీర్ణం తగ్గిందని,తద్వారా సరిపడా ధాన్యం,పశుగ్రాసం తగ్గిందని తెలిపారు.ప్రస్తుతం రాష్ట్రంలోని రిజర్వాయర్లలో కేవలం 30నుండి 40శాతం నీటి నిల్వలు మాత్రమే ఉన్నాయన్నారు.ఈ పరిస్థితుల్లో రానున్న జులై మాసం వరకు తాగు నీటికి అత్యంత ప్రాధాన్య నిస్తున్నామని వివరించారు.గత మూడు నెలలుగా రాష్ట్రంలో అత్యధిక విద్యుత్ వినియోగం జరుగుతోందని,అత్యధికంగా 20వేల మెగావాట్ల విద్యుత్ వినియోగం జరుగుతోందని వెల్లడించారు.ఎల్ నినో పరిస్థితులపై రాష్ట్ర ముఖ్యమంత్రిగారు,మంత్రులు ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని తెలిపారు.

**రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు అవగాహన క్గార్యక్రమాలు..**

సమాచార,పౌరసంబంధాలశాఖ,తెలంగాణ సాంస్కృతికశాఖ సమన్వయంతో రాష్ట్రవ్యాప్తంగా విస్తృత ప్రజా అవగాహన ప్రచార కార్యక్రమాన్ని చేపట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సూచించారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామం,పట్టణానికి ఈ ప్రచారాన్ని విస్తరించి,ప్రజలందరికీ ఎల్నినో ప్రభావాలు,వాటిని ఎదుర్కొనే ముందస్తు జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని తెలిపారు.ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా,అవుట్ డోర్ మీడియా,సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నప్పటికే,జానపద కళారూపాల ప్రభావం గ్రామీణ ప్రజలపై




గణనీయంగా ఉంటుందని అన్నారు. తెలంగాణ సాంస్కృతికశాఖ సహకారంతో జానపద కళారూపాలు,సాంస్కృతిక ప్రదర్శనలు,ఇతర ప్రజా అవగాహన కార్యక్రమాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోనూ సందేశాలను ప్రజలకు చేరవేయాలని సూచించారు.రాష్ట్రంలోని అన్ని జిల్లాల జిల్లా పౌరసంబంధాల అధికారులు (డీపీఆర్వోలు),తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఈ ప్రచారంలో చురుకుగా పాల్గొని,క్షేత్రస్థాయిలో ప్రజలకు చైతన్యం,అవగాహన కల్పించాలని తెలిపారు.ప్రతి గ్రామంలో ప్రజలకు అర్థమయ్యే రీతిలో సమాచారాన్ని చేరవేసి,ప్రజల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.ముందస్తు జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలి నీటిని,విద్యుత్ ను అత్యంత పొదుపుగా వాడడం,ఎండల సమయంలో తగినంత నీరు తాగడం,అత్యవసరమైతే తప్ప మధ్యాహ్న వేళల్లో బయటకు వెళ్లకుండా ఉండడం,వృద్ధులు,చిన్నారులు,ఇతర సున్నిత వర్గాల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించడం వంటి జాగ్రత్తలను ప్రజలకు తెలియజేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సూచించారు.తాగునీటిని పొదుపుగా వినియోగించడం,నీటి వనరులను సమర్థంగా నిర్వహించడం,నీటి కొరతను ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు చేపట్టడం కూడా ముఖ్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సమాచార,పౌరసంబంధాలశాఖ ప్రత్యేక కమిషనర్ డాక్టర్ జి.ముకుంద రెడ్డి,తెలంగాణ సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ ఎ.నరసింహారెడ్డి, సమాచార,పౌరసంబంధాలశాఖ అదనపు సంచాలకులు డి.ఎస్.జగన్,సంయుక్త సంచాలకులు కె.వెంకటరమణ,శ్రీనివాస్,మధుసూధన్ తో పాటువ్యవసాయ,విద్యుత్,పశుసంవర్ధక శాఖల అధికారులు, రాష్ట్రంలోని అన్ని జిల్లాల పౌర సంబంధాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బస్టాండ్ ముందు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి మంత్రులకు వినతిపత్రం..

**షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి సహకరించాలి..**

**మంథని,అక్టోబర్23(సూర్యరేఖ)** మంథని పట్టణంలోని బస్టాండ్ ముందు రోడ్డు వెడల్పులో భాగంగా చిరు వ్యాపారులకు సంబంధించిన షాపింగ్ కాంప్లెక్స్ పోతున్నందున షాపింగ్ కాంప్లెక్స్ ను తిరిగి నిర్మించడానికి ఆర్టీసీ బస్టాండ్ కు సంబంధించిన కొంత స్థలాన్ని కేటాయించాలని కోరుతూ మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్,మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి,ఎల్లెంకి వంశీధర్ శుక్రవారం రాష్ట్ర ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఎండీ వై.నాగిరెడ్డి,లను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మంథని పట్టణంలోని బస్టాండ్ ముందు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం ఆవశ్యకతను వారి దృష్టికి తీసుకెళ్లారు.మంథని పట్టణం రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో ప్రయాణికులు,వ్యాపారులు,పట్టణ ప్రజలకు అవసరమైన సదుపాయాలను మెరుగుపరచాల్సిన అవసరం ఉందని వారు వివరించారు.ఈ ప్రాంతంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టడం ద్వారా వ్యాపార కార్యకలాపాలకు అనుకూలమైన వసతులు కల్పించడంతో పాటు,పట్టణ వాణిజ్య అభివృద్ధికి మరింత ప్రోత్సాహం లభిస్తుందన్నారు. అలాగే, షాపింగ్ కాంప్లెక్స్ అందుబాటులోకి వస్తే రోడ్డు విస్తరణలో భాగముగా షాపులు కోల్పోతున్న స్థానిక వ్యాపారులకు తిరిగి దుకాణాలు ఏర్పాటు చేసుకునే అవకాశం కలుగుతుందన్నారు.ప్రయాణికులకు ప్రజలకు సౌకర్యవంతముగా ఉంటుందని వివరించారు.ఈ నిర్మాణం ద్వారా బస్టాండ్



పరిసర ప్రాంతాల అభివృద్ధికి,స్థానికంగా ఉపాధి అవకాశాల పెంపునకు కూడా దోహదపడే అవకాశం ఉందని తెలిపారు.మంథని పట్టణ సమగ్ర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని,బస్టాండ్ ముందు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి అవసరమైన అనుమతులు, నిధులు ఇతర సంబంధిత చర్యలపై పరిశీలన జరిపి, నిర్మాణ పనులు చేపట్టేందుకు సహకరించాలని మంత్రులను,ఆర్టీసీ ఎండీని వారు కోరారు.మంథని పట్టణ అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా ఈ ప్రతిపాదనను పరిగణనలోకి తీసుకొని,ప్రజలకు, వ్యాపార వర్గాలకు ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## మెగా అభిమానులంతా ఏకతాటిపైకి రావాలి..

**జనసేన ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ గడల శ్రీనివాస్ విజయానికి కృషి చేయాలి..**

**తెలంగాణ రాష్ట్ర మెగా యూత్ ఫోర్స్ జాయింట్ కన్వీనర్ కాసరాజు పిలుపు..**

**కామారెడ్డి,అక్టోబర్23(సూర్యరేఖ)** ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రిజనసేన పార్టీ అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు, ఖమ్మం--వరంగల్--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో జనసేన పార్టీ అభ్యర్థి గడల శ్రీనివాస్ నాయకత్వాన్ని బలపరచాలని తెలంగాణ రాష్ట్ర మెగా యూత్ ఫోర్స్ జాయింట్ కన్వీనర్ కాస రాజు మెగా అభిమానులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కాసరాజు మాట్లాడుతూ...ఉమ్మడి ఖమ్మం,వరంగల్,నల్గొండ జిల్లాల్లోని మెగా అభిమానులందరూ ఏకతాటిపైకి వచ్చి,జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని బలపరుస్తూ,ఎమ్మెల్సీ అభ్యర్థి గడల శ్రీనివాస్ విజయానికి తమవంతు కృషి చేయాలని కోరారు. మెగా అభిమానులు,జనసేన పార్టీ శ్రేణులు, మిత్రులు,శ్రేయోభిలాషులు సమన్వయంతో పనిచేస్తూ తమ సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా,డిగ్రీ పూర్తి చేసిన పట్టభద్రులైన మెగా అభిమానులు,వారి మిత్రులు, శ్రేయోభిలాషులు అర్హత నిబంధనలకు అనుగుణంగా పట్టభద్రుల ఓటరు నమోదును పూర్తి చేసుకునేలా ప్రతి ఒక్కరూ చొరవ తీసుకోవాలని సూచించారు. నవంబర్ ఆరవ తేదీన చివరి గడువు ఉన్నందున తక్షణమే ప్రతి ఒక్కరు ఓటరు నమోదు చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.ఓటరు నమోదు ప్రక్రియలో ఏవైనా సందేహాలు లేదా సహాయం అవసరమైన వారు తనను సంప్రదించవచ్చని తెలిపారు.



## దేశ ప్రజల సంక్షేమం,భద్రత కోసం అమిత్ కీలక పాత్ర పోషిస్తున్నారు..

**వెంకటేష్ యాదవ్**



**నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్23 (సూర్యరేఖ)** దేశ ప్రజల సంక్షేమం,భద్రత కోసం కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ నక్సలిజాన్ని నిలువరించడంలో అచంచలమైన నిబద్ధతతో దృఢమైన నిర్ణయాలను సకాలంలో తీసుకుని బలమైన సురక్షితమైన దేశంగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించారని భారతీయ జనతా పార్టీ అనుబంధ ఓబీసీ మోర్చ గోల్కొండ జిల్లా కార్యనిర్వాహక సభ్యుడు వెంకటేష్ యాదవ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ...ప్రధాని నరేంద్రమోదీతో కలిసి అమిత్ దేశాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన వివరించారు.అమిత్ 62వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు.దేశంలో శాంతి భద్రతలను కాపాడటానికి,ప్రజలకు సేవచేయడానికి అమిత్ చేస్తున్న ప్రయత్నాలు విజయం సాధించాలని యావత్ దేశ ప్రజలు కోరుకుంటున్నారని ఆయన గుర్తు చేశారు.దేశాన్ని అరు దశాబ్దలకుపైగా పాలించిన కాం గ్రెస్ పార్టీ,ఇతర పార్టీలు దేశ ప్రజల సంక్షేమాన్ని,అభి వృద్ధిని విస్మరించాయని,స్వార్ధానికి పెద్ద పీఠ వేశాయని ఆయన ఆరోపించారు.వారు దేశ సంస్కృతి,సంప్ర దాయాలను కాపాడుతున్నారని,దేశ ప్రజల కోసం అమిత్ షా చేస్తున్న కార్యక్రమాలు విజయవంతం కావాలని కోరుకుంటున్నామని వెంకటేష్ యాదవ్ పేర్కొన్నారు

## పర్శబోయిన వెంకన్న పార్థివదేహానికి కౌన్సిలర్ గంట్ల గౌతమ్ రెడ్డి నివాళి..

**మృతుడి కుటుంబ సభ్యులకు పరామర్శ..ప్రగాఢ సానుభూతి**



**మరిపెడ,అక్టోబర్23(సూర్యరేఖ)** మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డుకు చెందిన పర్శబోయిన వెంకన్న (యాదవ్)శుక్రవారం మృతి చెందడంతో 12వ వార్డు కౌన్సిలర్ గంట్ల గౌతమ్ రెడ్డి ఆయన పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.వెంకన్న పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థించారు. గౌతమ్ వెంట మాజీ పట్టణ అధ్యక్షుడు షేక్ తాజుద్దీన్,తమ్మనబోయిన ఉమేష్, వంగవీటి భరత్,మహేష్,రాజు తదితరులు ఉన్నారు

## గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకోండి.. ఎస్. వెంకటేష్



రాజేంద్రనగర్ నియోజకవర్గము బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ. పట్లోళ్ల కార్తీక్ రెడ్డి గారి ఆదేశానుసారం ,నియోజకవర్గంలోని రాజేంద్రనగర్ డివిజన్ల లో ఉన్నట్టువంటి ప్రతి ఒక్క డిగ్రీ పట్టభద్రులు,రానున్న పట్టాభద్రుల ఎన్నిక కొరకు మీ యొక్క అమూల్యమైన ఓటు హక్కు ను రిజిస్ట్రేషన్ చేసుకోగలరు అని విజ్ఞప్తి చేసిన కాటేదాన్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీ.ఎస్. వెంకటేష్ గారు ఈ సందర్భంగా వెంకటేష్ గారు మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్క పట్టభద్రులు,తమ ఓటు హక్కు ఉచిత రిజిస్ట్రేషన్ ను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. మీ ఓటు మీ హక్కు – ప్రజాస్వామ్యంలో మీ భాగస్వామ్యం, తెలంగాణ శాసన మండలి గ్రాడ్యుయేట్ ఎన్నికల కోసం అర్హులైన పట్టభద్రులందరూ వెంటనే ఓటరుగా నమోదు చేసుకోండి అని విజ్ఞప్తి చేశారు.. అర్హతలు: గుర్తింపు పొందిన యూనివర్సిటీ డిగ్రీ నవంబర్ 1, 2023 లోపు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ఉండాలి అధికారిక ఫారం ఖీూ=వీ–18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలి నమోదుకు చివరి తేదీ: 6 నవంబర్ 2026...కావలసిన సర్టిఫికెట్ లు:– ఓటర్ ఐడి కార్డు ఆధార్ కార్డు డిగ్రీ / గ్రాడ్యుయేషన్ సర్టిఫికేట్ పాస్పోర్ట్ సైజ్ ఫోటో మొబైల్ నంబర్. సంబంధిత డాక్యుమెంట్లతో నమోదు చేసుకోవాలని వెంకటేష్ గారు కోరారు.

# పంటల వైవిధ్యీకరణపై ప్రత్యేక దృష్టి సారించాలి..

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,అక్టోబర్23(సూర్యరేఖ)** జిల్లాలో పంటల వైవిధ్యీకరణను ప్రోత్సహిస్తూ, తక్కువ నీటి వినియోగంతో అధిక దిగుబడులు సాధించే పంటల సాగుపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ అధికారి సురేఖతో కలిసి మండల వ్యవసాయ అధికారులతో వ్యవసాయ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ఎల్‌నినో ప్రభావం,పెరుగుతున్న ఉష్ణోగ్రతలు,వాతావరణ మార్పుల నేపథ్యంలో నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని పంటల సాగు చేపట్టేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు.ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమం ద్వారా ఆరుతడి పంటల సాగుపై రైతులకు వివరించాలని,నవంబర్30వ తేదీ వరకు జిల్లాలోని రైతు వేదికలలో ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని,రైతులు ఈ అవగాహన సదస్సును సద్వినియోగం చేసుకునేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. మండలాల వారీగా పంటల వైవిధ్యీకరణ ప్రణాళికలను రూపొందించి,గ్రామాల వారీగా రైతులతో సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. తక్కువ నీటితో సాగు చేయగల పంటలను ప్రోత్సహిస్తూ,నీటి వనరులను పొదుపుగా వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉండేలా చూడటంతో పాటు విత్తనాల విక్రయాలపై పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.మొక్కజొన్న పంటకు కనీస మద్దతు ధర, వరి సన్న ధాన్యం కొనుగోళ్లు,పత్తి పంట కోతలు, కొనుగోలు ప్రక్రియకు సంబంధించిన



అంశాలపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు.కడెం ప్రాజెక్టు నీటిని త్రాగునీటి అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ వినియోగించేలా చర్యలు తీసుకోవాలని,వ్యవసాయ విద్యుత్ సరఫరాలో ఎదురయ్యే సమస్యలను సంబంధిత శాఖల దృష్టికి తీసుకెళ్లాలని,యాసంగిలో విద్యుత్ సరఫరాలో హెచ్చుతగ్గుల కారణంగా పంటలు దెబ్బతినే అవకాశం ఉన్నందున,ఆరుతడి పంటల సాగుకు రైతులను ప్రోత్సహించాలని తెలిపారు.గ్రామాల వారీగా తక్కువ నీటితో విజయవంతంగా పంటలు సాగు చేస్తున్న రైతులను గుర్తించి,వారు అనుసరిస్తున్న పద్ధతులను ఇతర రైతులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. విజయవంతమైన సాగు విధానాలను విస్తృతంగా ప్రచారం చేయడం ద్వారా జిల్లాలో నీటి పొదుపు వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబుకు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు విజయదశమి శుభాకాంక్షలు..



**మంచిర్యాల,అక్టోబర్23(సూర్యరేఖ)** హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబుకు విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలియజేసి,శాలువాతో సత్కరించారు.పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ మర్యాదపూర్వక భేటీ సుహృద్భావ వాతావరణంలో సాగింది.ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా ఆర్టీఏ సభ్యుడు అంకతి శ్రీనివాస్,మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ 31వ డివిజన్ కార్పొరేటర్ తాళ్ల సంపత్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ కోదూరి విజయ్,నాయకులు అంజి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలి..

జనసేన రాష్ట్ర నాయకుడు మీసాల శ్రీనివాసరావు.



**కామారెడ్డి,అక్టోబర్23(సూర్యరేఖ)** ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో గ్రామ స్థాయి నుండి జనసేన పార్టీని బలోపేతం చేయాలని నిజామాబాద్ పార్లమెంట్ జనసేన పార్టీ ఇంచార్జ్ రాష్ట్ర నాయకులు మీసాల శ్రీనివాస రావు అన్నారు.ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో జనసేన పార్టీని ముందుకు తీసుకెళ్లి రాబోయే రోజుల్లో రాష్ట్రంలో జనసేన పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లాలని మీసాల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో జనసేన పార్టీ బలపడుతుందని,ప్రతి ఒక్క జన సైనికుడు వీర మహిళ సైనికులుగా పనిచేసే పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మీసాల శ్రీనివాసరావు అన్నారు. ఖమ్మం-వరంగల్-నల్గొండ జనసేన పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ గడాల శ్రీనివాసరావుకు మద్దతుగా ప్రతి ఒక్కరు నిలబడాలని ఆయన అన్నారు.ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో క్రొత్త వారిని చేర్చుకొని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు.త్వరలో ఉమ్మడి జిల్లాలో ఇతర పార్టీలకు చెందిన ద్వితీయ శ్రేణి నాయకులు జనసేన పార్టీలు చేరబోతున్నట్లు ఆయన వెల్లడించారు.రానున్న రోజుల్లో జనసేన పార్టీ రాష్ట్రంలో కింగ్ మేకర్ అవుతామని ఆయన అన్నారు.ఈరోజు నుండే ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేసే పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మీసాల శ్రీనివాసరావు తెలిపారు. నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడితే ప్రజల్లో మనకు నమ్మకం ఏర్పడుతుందని ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## పట్టభద్రులు తప్పకుండ ఓటు నమోదు చేసుకోవాలి..

నాగారం వేణుగౌడ్



**నాంపల్లి,హైద్రాబాద్, అక్టోబర్23(సూర్యరేఖ)** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు అర్హులైన పట్టభద్రులందరూ ఓటును నమోదు చేసుకోవాలని ప్రముఖ న్యాయవాది,కాంగ్రెస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గం సీనియర్ నాయకులు గుడిమల్కాపూర్ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ నాగారం వేణుగౌడ్ సూచించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నాగారం వేణుగౌడ్ మాట్లాడుతూ. ..ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ఎంతో విలువైందని,గ్రాడ్యుయేట్లు ఓటరుగా నమోదు చేసుకుని ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వామి కావాలని కోరారు.తమతోపాటు ఇతర పట్టభద్రులకు కూడా అవగాహన కల్పించాలని పార్టీ నాయకులను, అభిమానులను,ప్రజా ప్రతినిధులను కోరారు.గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు ద్వారా సరైన ప్రతినిధిని ఎన్నుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.పట్టభద్రులందరూ కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారని వారన్నారు.కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక నిరుద్యోగులకు దాదాపు 60వేల సర్కారు ఉద్యోగాలు ఇచ్చామని,ప్రభుత్వ,ప్రైవేట్ రంగాల్లో దాదాపు లక్షకుపైగా ఉద్యో గావకాశాలు కల్పించామని పేర్కొన్నారు.గత ప్రభుత్వం పట్టభద్రులను,నిరుద్యోగులను పట్టించుకోలేదన్నారు.నియోజకవర్గంలోని ప్రతి పట్టభద్రుడు తప్పకుండా ఓటు నమోదు చేసుకోవాలని,గతంలో ఓటు వేసిన వారు కూడా తిరిగి ఓటు నమోదు చేసుకోవాలని నాగారం వేణుగౌడ్ సూచించారు.

## ఎస్ఐఆర్‌ను రద్దు చేసి ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను తొలగించాలి

నిరసనకారులపై తప్పుడు కేసులు ఎత్తివేయాలి భావప్రకటనా స్వేచ్ఛను కాపాడాలి అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.రాము డిమాండ్




**నారాయణపేట, అక్టోబర్ 23 (సూర్యరేఖ):** ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను రద్దు చేయాలని,ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.రాము డిమాండ్ చేశారు.సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ కమిటీ పిలుపులో భాగంగా గురువారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో జిల్లా సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి.యాదగిరి,తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి దస్తప్ప అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బి.రాముతో పాటు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గోపాల్ పాల్గొని మాట్లాడారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు,ఓటు చోరీ ఆరోపణలకు నిరసనగా ఢిల్లీలో విద్యార్థులు,యువజనులు,సామాజిక కార్యకర్తలు ఆందోళనలు నిర్వహిస్తుంటే వారిపై లాఠీచార్జీలు,బాష్పవాయు ప్రయోగాలు చేస్తూ ప్రజాస్వామ్య హక్కులను,భావప్రకటనా స్వేచ్ఛను హరిస్తున్నారని వారు ఆరోపించారు.నిరసనకారులపై తప్పుడు కేసులు నమోదు చేస్తూ పౌర హక్కులను కాలరాస్తున్నారని విమర్శించారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో పారదర్శకత పాటించాలని,ఓటర్ల జాబితా నుంచి తొలగించబడ్డారని పేర్కొంటున్న 13.41 కోట్ల మంది పౌరుల ఓటు హక్కును పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.ప్రధాన ఎన్నికల కమిషనర్,ఇతర ఎన్నికల కమిషనర్ల నియామక చట్టం-2023ను సవరించి నియామక ఎంపిక కమిటీలో కేంద్ర మంత్రికి బదులుగా భారత ప్రధాన న్యాయమూర్తికి స్థానం కల్పించాలని కోరారు.అలాగే పదవీ విరమణ అనంతరం కూడా ప్రధాన ఎన్నికల కమిషనర్,ఎన్నికల కమిషనర్లకు చట్టపరమైన రక్షణ కల్పించే సెక్షన్ 16ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ రక్షణ పరిధి సుప్రీంకోర్టు,హైకోర్టు న్యాయమూర్తులకు కల్పించే రక్షణ కంటే విస్తృతంగా ఉందని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించినట్లు వారు పేర్కొన్నారు.నిరసనల్లో పాల్గొంటున్న విద్యార్థినులు,మహిళలు సహా ఆందోళనకారులపై జరుగుతున్న దాడులను ఖండించాలని పిలుపునిచ్చారు.ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఉద్యమిస్తున్న విద్యార్థులు,యువత,ప్రగతిశీలవాదులకు అండగా నిలవాలని కోరారు.కార్మికులు,రైతులు,వ్యవసాయ కూలీలు,విద్యార్థులు, యువజనులు, మహిళలు, సామాజిక కార్యకర్తలు,ప్రజాస్వామికవాదులు ఐక్యంగా కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రామ్,అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నారెడ్డి,సహాయ కార్యదర్శి కొండ నర్సింలు, నారాయణ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ప్రశాంత్, ఉపాధ్యక్షులు వెంకట్‌రాములు,హాజీ మలాంగ్,ఏ.రాములు, వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కాశప్ప,డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేష్, సీఐటీయూ జిల్లా నాయకుడు నరహరి,పీడీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పవన్ తదితరులు పాల్గొన్నారు.

## కమిషనర్ ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ తనిఖీలు..

**కామారెడ్డి,అక్టోబర్23(సూర్యరేఖ)** కామారెడ్డి నియోజకవర్గం బిక్నూర్ మండల కేంద్రంలో శుక్రవారం కమిషనర్ ఆదేశాల మేరకు పలు స్వీట్ హోమ్ లో తనిఖీలు నిర్వహించారు.తనిఖీల్లో భాగంగా కొన్ని దుకాణాల్లో గడువు తీరిన ఆహార పదార్థాలు గుర్తించడం జరిగింది.వాటిని అక్కడికక్కడే ధ్వంసం చేశారు.అపరిశుభ్ర వాతావరణం కలిగి ఉన్న దుకాణాలకు నోటీసులు జారీ చేశారు.అనుమానాస్పదంగా ఉన్న ఆహార నమూనాలను సేకరించి,విశ్లేషణ నిమిత్తం ప్రయోగశాలకు పంపడం జరిగింది.ఆహార పదార్థాలను తయారు చేసే వారు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించడం జరిగింది. ప్రయోగశాల నివేదికల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకోబడున కామారెడ్డి జిల్లాలో ఓవర్గం హోటల్లో మాత్రమే తనికెలు నిర్వహిస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు.

## పట్టభద్రుల ఓటరు నమోదును వేగవంతం చేయాలి..

రాజేంద్రనగర్,అత్తాపూర్ సర్కిళ్లలో అర్హులందరూ ఓటరుగా నమోదు కావాలి..

బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కోలన్ సుభాష్‌రెడ్డి పిలుపు



**రాజేంద్రనగర్,అక్టోబర్23 (సూర్యరేఖ)** రాజేంద్రనగర్,అత్తాపూర్ సర్కిళ్ల పరిధిలోని పట్టభద్రులందరూ రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కోలన్ సుభాష్‌రెడ్డి పిలుపునిచ్చారు.హైదర్‌గూడలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియ సన్నాహక సమావేశంలో పార్టీ ముఖ్య నాయకులతో ఆయన చర్చించారు. ఈ సందర్భంగా కోలన్ సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ.. .రాజేంద్రనగర్,అత్తాపూర్ సర్కిళ్ల పరిధిలోని ప్రతి డివిజన్‌లో అర్హులైన పట్టభద్రులందరినీ గుర్తించి ఓటరుగా నమోదు చేయించే బాధ్యతను పార్టీ నాయకులు, కార్యకర్తలు తీసుకోవాలని సూచించారు.ఒక్క పట్టభద్రుడు కూడా ఓటరు నమోదుకు దూరంగా ఉండకూడదని,ప్రతి డివిజన్‌లో ప్రత్యేక దృష్టి సారించి నమోదు ప్రక్రియను విస్తృతంగా చేపట్టాలని కోరారు.నవంబర్ 6ఓటరు నమోదు ప్రక్రియకు చివరి తేదీ కావడంతో అర్హులైన పట్టభద్రులు చివరి రోజు వరకు వేచి చూడకుండా ముందుగానే తమ దరఖాస్తులను సమర్పించాలని సూచించారు.ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైనదని,పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలంటే ముందుగా ఓటరుగా నమోదు కావడం అవసరమని పేర్కొన్నారు.పార్టీ నాయకులు, కార్యకర్తలు తమ పరిధిలోని కాలనీలు,బస్తీలు,డివిజన్లలో పట్టభద్రులను సంప్రదించి ఓటరు నమోదు ప్రాధాన్యతను వివరించాలని తెలిపారు.అలాగే ముద్రణ,ప్రసార మాధ్యమాల ప్రతినిధులు కూడా తమ వార్తలు,ప్రచార కార్యక్రమాల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించాలని కోలన్ సుభాష్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.రాజేంద్రనగర్,అత్తాపూర్ సర్కిళ్ల పరిధిలోని అర్హులైన పట్టభద్రులందరికీ ఓటరు నమోదు గడువు,అవసరమైన ప్రక్రియపై సమాచారం చేరవేయడంలో మీడియా కీలక పాత్ర పోషించాలని కోరారు.పట్టభద్రులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఓటరుగా నమోదు కావాలని,ప్రజాస్వామ్య ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

# నారాయణపేట జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి

నష్టపోయిన రైతులకు ప్రత్యేక ఆర్థిక సహాయం అందించాలి

సోమవారం కలెక్టరేట్ ఎదుట తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో మహాధర్నా



**నారాయణపేట,అక్టోబర్ 23 (సూర్యరేఖ):** నారాయణపేట జిల్లాను తక్షణమే కరువు జిల్లాగా ప్రకటించి,పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోతున్న రైతులకు ప్రత్యేక ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 26వ తేదీ సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించనున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు.జిల్లాలో రైతులు సాగు చేసిన పంటలు నీరు,విద్యుత్ కొరతతో ఎండిపోతుండటంతో అన్నదాతలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న రైతులు పెట్టుబడులు కోల్పోయి అప్పుల భారంతో సతమతమవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ మహాధర్నాకు తెలంగాణ రక్షణ సేన నారాయణపేట జిల్లా అధ్యక్షుడు,నారాయణపేట అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి గవినోళ్ల శ్రీనివాస్,కొడంగల్ నియోజకవర్గ టీఆర్ఎస్ ఇన్‌చార్జి రాజా ప్రభాకర్,మక్తల్ నియోజకవర్గ టీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి సీహెచ్ వెంకటన్న ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు తెలిపారు.

**ప్రధాన డిమాండ్లు**

నారాయణపేట జిల్లాను వెంటనే కరువు జిల్లాగా ప్రకటించాలని,పంటలు ఎండిపోయి నష్టపోయిన రైతులను గుర్తించి ప్రత్యేక ఆర్థిక సహాయం అందించాలని నాయకులు డిమాండ్ చేశారు.వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా అందించి రైతుల పంటలను కాపాడాలని,పంట నష్టాన్ని అంచనా వేసి అర్హులైన రైతులకు తగిన నష్టపరిహారం చెల్లించాలని కోరారు.రైతుల రుణాల విషయంలో తగిన ఉపశమనం కల్పించి అప్పుల భారాన్ని తగ్గించే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**ధర్నాకు పెద్ద సంఖ్యలో తరలిరావాలి**

నారాయణపేట జిల్లా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి,రైతులకు న్యాయం జరిగేలా ఒత్తిడి తీసుకురావడమే ఈ మహాధర్నా ప్రధాన ఉద్దేశమని నాయకులు తెలిపారు.జిల్లాలోని అన్ని మండలాల బాధ్యులు,గ్రామస్థాయి నాయకులు,కార్యకర్తలు,రైతులు పెద్ద సంఖ్యలో హాజరై ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.నారాయణపేట జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి,నష్టపోయిన రైతులకు ప్రత్యేక ఆర్థిక సహాయం అందించే వరకు రైతుల పక్షాన పోరాటం కొనసాగిస్తామని తెలంగాణ రక్షణ సేన నారాయణపేట జిల్లా ఆర్గనైజేషన్ కార్యదర్శి పల్లె బండ నర్సిములు తెలిపారు.

# రాజేంద్రనగర్,అత్తాపూర్ సర్కిళ్ల బీఆర్ఎస్ ఇన్‌చార్జిగా పోరెడ్డి ధర్మారెడ్డి నియామకం..

పార్టీ బలోపేతానికి సమష్టిగా కృషి చేస్తా..

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యం..




**రాజేంద్రనగర్,అక్టోబర్23(సూర్యరేఖ)** రాజేంద్రనగర్,అత్తాపూర్ సర్కిళ్ల బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జిగా ఉప్పర్‌పల్లి బస్తీకి చెందిన పోరెడ్డి ధర్మారెడ్డి నియమితులయ్యారు.బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఈ నియామకాన్ని ప్రకటించారు.ఈ సందర్భంగా పోరెడ్డి ధర్మారెడ్డి మాట్లాడుతూ...పార్టీ తనపై నమ్మకంతో కీలక బాధ్యతలు అప్పగించడం సంతోషంగా ఉందని,ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.గతంలో రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడిగా,టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా పనిచేసిన అనుభవం తనకు ఉందని గుర్తుచేశారు.ఆ అనుభవంతో రాజేంద్రనగర్,అత్తాపూర్ సర్కిళ్ల పరిధిలో పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటానని చెప్పారు.పార్టీ నాయకులు,కార్యకర్తలతో సమన్వయం పెంపొందిస్తూ ప్రతి డివిజన్‌లో పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు .ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయడం తన ప్రధాన లక్ష్యమని తెలిపారు.పార్టీ సిద్ధాంతాలు,ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు యువత,మహిళలు,పట్టభద్రులను పార్టీకి మరింత చేరువ చేసేందుకు కృషి చేస్తానన్నారు. రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం నాయకులు,కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ప్రతి పట్టభద్ర ఓటరును కలుసుకుని ఎన్నికల ప్రాధాన్యతను వివరించడంతో పాటు అర్హులైన వారందరూ ఓటరుగా నమోదు చేసుకునేలా అవగాహన కల్పిస్తామని తెలిపారు.ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి విజయం సాధించేలా సమష్టి కృషి అవసరమని పేర్కొన్నారు.తనకు ఈ బాధ్యత అప్పగించిన పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌తో పాటు పార్టీ నాయకత్వానికి పోరెడ్డి ధర్మారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.నియామకం అనంతరం మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా పార్టీని మరింత బలోపేతం చేయడం,స్థానిక సమస్యలపై స్పందించడం,రాబోయే ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకు సాగడం వంటి అంశాలపై తన నిబద్ధతను వెల్లడించారు.పార్టీ శ్రేణుల సహకారంతో రాజేంద్రనగర్,అత్తాపూర్ సర్కిళ్లలో బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసి ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించేందుకు కృషి చేస్తానని పోరెడ్డి ధర్మారెడ్డి స్పష్టం చేశారు.

## అలాయి భళాయి కార్యక్రమంలో మంత్రితో అందోల్ జోగిపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు.




**అందోల్ ప్రతినిధి,అక్టోబర్23 (సూర్యరేఖ)** విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆందోల్ నియోజకవర్గంలోని తార్డన్ పల్లిలో నిర్వహించిన ఆలయ్ బలయ్ కార్యక్రమంలో అందోల్,జోగిపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు తెలంగాణ రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను ఆత్మీయంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఆలయ్ బలయ్ కార్యక్రమం ప్రజాప్రతినిధులు,నాయకుల మధ్య ఆత్మీయ అనుబంధాలను పెంపొందించే వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు.పండుగలు ప్రజల మధ్య సోదరభావం,ఐక్యతను బలోపేతం చేస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్. కిష్టారెడ్డి,మున్సిపల్ 10వ వార్డ్ కౌన్సిలర్ పట్లోల్ల రేఖ ప్రవీణ్,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాకూరి వెంకటేశం, మాజీ వార్డు మెంబర్ శ్రీనివాస్,ఆత్మకమిటీ డైరెక్టర్ చిట్యాల మధు,కౌన్సిలర్ కొషిక శేఖర్,సత్యం ఆర్ట్స్, కౌన్సిలర్ ఊర్మిల దుర్గేష్ ,ఉల్వాల సతీష్ ,తదితరులు మంత్రికి కలిసి దసరా (విజయదశమి)శుభాకాంక్షలు తెలిపారు.

## అమెరికా వీసా ఆందోళనతో యువకుడి ఆత్మహత్య.

తేజస్వినగర్‌లో విషాదం..

అత్తాపూర్ పోలీసుల దర్యాప్తు..





**రాజేంద్రనగర్,అక్టోబర్23 (సూర్యరేఖ)** అమెరికాలో ఉన్నత విద్య అభ్యసించాలనే ప్రయత్నంలో వీసా విషయంలో ఎదురైన ఆందోళన నేపథ్యంలో ఓయువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తేజస్వినగర్‌లో విషాదం నింపింది.పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం రోహిత్‌రెడ్డి(26)ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.అమెరికాలో చదువుకునేందుకు గతంలో వీసా కోసం ప్రయత్నించగా ఒకసారి నిరాకరణకు గురైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ప్రస్తుతం రెండోసారి వీసా పొందేందుకు ప్రయత్నిస్తున్నాడని,వీసా వస్తుందా లేదా అనే విషయంపై పలుమార్లు తల్లిదండ్రులతో చర్చించినట్లు పేర్కొన్నారు.వీసా విషయంలో నెలకొన్న ఆందోళనే ఈ ఘటనకు కారణమై ఉండవచ్చని కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేశారు.సమాచారం అందుకున్న అత్తాపూర్ పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.యువకుడి మృతితో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.వీసా ఆందోళనకు,యువకుడి మృతికి మధ్య సంబంధం ఉందా అనే అంశంపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## విజయదశమి సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్,అక్టోబర్23 (సూర్యరేఖ)** విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ రాష్ట్ర రెవెన్యూ,గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మంత్రికి విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం కొద్దిసేపు ఇరువురు ఆత్మీయంగా మాట్లాడుకుంటూ పలు అభివృద్ధి అంశాలపై చర్చించారు.విజయదశమి పండుగ ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు ,శాంతి,సమృద్ధిని నింపాలని ఆకాంక్షించారు.ప్రజా సంక్షేమం, ప్రాంత అభివృద్ధికి సంబంధించిన అంశాలపై పరస్పరం అభిప్రాయాలు పంచుకున్న ఈ భేటీ ఆత్మీయ వాతావరణంలో సాగింది.

## జనసేన పార్టీలోకి రామారెడ్డి మండల ద్వితీయ శ్రేణి నాయకులు..




**ఎల్లారెడ్డి,అక్టోబర్23(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం రామారెడ్డి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ భారత రాష్ట్ర సమితి పార్టీలకు చెందిన ద్వితీయ శ్రేణి నాయకులు. ఆ పార్టీలకు రాజీనామా చేసి జనసేన పార్టీలో చేరనున్నట్లు సమాచారం.ఖమ్మం వరంగల్ నల్గొండ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ శ్రీనివాసరావు పార్టీలోకి రావడంతో జనసేన పార్టీ మరింత బలోపేతం దిశగా ముందుకు వెళ్తుంది.జనసేన అధినేత ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ గడాల శ్రీనివాసరావుకి తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించడంతో చాలామంది విద్యావేత్తలు వ్యాపారస్తులు జనసేన పార్టీ వైపు ముగ్గు చూపుతున్నట్లు సమాచారం.నిజామాబాద్ పార్లమెంట్ జనసేన పార్టీ ఇంచార్జ్ మీసాల శ్రీనివాసరావు నాయకత్వంలో పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే రోజుల్లో రాష్ట్రంలో జనసేన పార్టీని బలోపేతం దిశగా ముందుకు తీసుకెళ్లే దిశగా మీసాల శ్రీనివాసరావు,గ్రామ గ్రామాన తిరుగుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. వారికి తోడుగా కామారెడ్డి జిల్లా జనసేన పార్టీ నాయకులు జాజారి దినేష్ కుమార్,పళ్లెం అరవింద్, పిఓసి మెంబర్ ప్రసాద్,అండగా ఉండి పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు.మొత్తం మీద రాబోయే రోజుల్లో కామారెడ్డి జిల్లాలో జనసేన పార్టీ ప్రభంజనం సృష్టించడం ఖాయమని తెలుస్తుంది

# అక్రమ బాణాసంచా తయారీ, నిల్వ కేంద్రాలపై టాస్క్‌ఫోర్స్ దాడులు..






**ముగ్గురు నిందితుల అరెస్ట్..**

**భారీగా బాణాసంచా స్వాధీనం లైసెన్సులు లేకుండా తయారీ,విక్రయాలు చేస్తున్నట్లు గుర్తింపు..**

**రాజేంద్రనగర్,అక్టోబర్23 (సూర్యరేఖ)** ప్రజల భద్రతకు ముప్పు కలిగిస్తూ అగ్నిప్రమాదాలకు కారణమయ్యేలా అక్రమంగా బాణాసంచా తయారు చేయడం,నిల్వ ఉంచడం,విక్రయాలు జరపడం వంటి కార్యకలాపాలపై రాజేంద్రనగర్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు.ఈ క్రమంలో హైదరాబాద్ సిటీ పోలీసులకు చెందిన రాజేంద్రనగర్ టాస్క్‌ఫోర్స్ బృందం,అత్తాపూర్,మైలార్‌దేవ్‌పల్లి శాంతిభద్రతల పోలీసులతో కలిసి అక్టోబర్ 21,22తేదీల్లో రెండు ప్రాంతాల్లో దాడులు నిర్వహించి ముగ్గురు నిందితులను అరెస్టు చేసింది.అత్తాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని జలాల్ బాబా నగర్ 9వ నంబర్‌లో జరీనా సుల్తానా నివాసంపై అక్టోబర్ 21న దాడి చేశారు.సంబంధిత అధికారుల నుంచి లైసెన్సులు పొందకుండా,భద్రతా ప్రమాణాలు పాటించకుండా బాణాసంచా తయారు చేస్తున్నట్లు గుర్తించి జరీనా సుల్తానా (60),మహ్మద్ అజార్ (36)లను అదుపులోకి తీసుకున్నారు.వారి నుంచి నాలుగు బస్తాల లూజ్ బాణాసంచా,సుమారు500 గ్రాముల బాణాసంచా మిశ్రమ పొడి,500గ్రాముల పొటాషియం పొడిని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం అక్టోబర్ 22న మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని బాబుల్‌రెడ్డినగర్‌లో ఉన్న శక్తి ట్రేడర్స్ హోల్‌సేల్ బాణాసంచా దుకాణంపై దాడి నిర్వహించారు.తగిన భద్రతా ప్రమాణాలు పాటించకుండా అక్రమంగా బాణాసంచా నిల్వ ఉంచి విక్రయిస్తున్నట్లు గుర్తించి దుకాణ నిర్వాహకుడు హఫీజ్ మేఘాని (46)ను అరెస్టు చేశారు.అతని వద్ద నుంచి ఏడు కార్టన్ పెట్టెల బీడీ బాంబులు,ఆరు కార్టన్ పెట్టెల పాప్‌అప్స్,మూడు కార్టన్ పెట్టెల వండర్ క్రాకర్స్‌ను స్వాధీనం చేసుకున్నారు.లైసెన్సులు లేకుండా బాణాసంచా తయారు చేయడం,నిల్వ ఉంచడం, విక్రయించడం వల్ల ప్రజల ప్రాణాలకు,ఆస్తులకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు.ప్రజా భద్రతను దృష్టిలో ఉంచుకుని ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై తనిఖీలు కొనసాగిస్తామని, చట్టాలను,భద్రతా నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తమ పరిధిలో ఎక్కడైనా అక్రమంగా బాణాసంచా తయారీ,నిల్వ,రవాణా లేదా విక్రయాలు జరుగుతున్నట్లు గుర్తిస్తే వెంటనే డయల్ 112కు లేదా హైదరాబాద్ సిటీ పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు.సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.ఈ వివరాలను రాజేంద్రనగర్,శంషాబాద్ జోన్ టాస్క్‌ఫోర్స్ అదనపు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ వెల్లడించారు.

# ప్రతి పోలీసు సిబ్బందికి పోలీస్ స్టేషన్ రికార్డులపై పూర్తి అవగాహన ఉండాలి..

**గస్తీ విధుల్లో అప్రమత్తతతో ప్రజలకు భరోసా కల్పించాలి..**

**సైబర్ నేరాల నియంత్రణకు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి..**

**పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి..**

**పోలీస్ సిబ్బంది ఆరోగ్యం,ఆర్థిక క్రమశిక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి..**

**వరంగల్ పోలీస్ కమిషనర్,భద్రాద్రి జోన్-×ఎ డీఐజీ స్వేతా ఐపీఎస్**

**మరిపెడ పోలీస్ స్టేషన్ తనిఖీ..**



**మరిపెడ,అక్టోబర్ 23(సూర్యరేఖ)**పోలీస్ స్టేషన్‌లో నిర్వహించే రికార్డులు,ఫైళ్లు,రిజిస్టర్లపై ప్రతి పోలీసు అధికారి,సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని వరంగల్ పోలీస్ కమిషనర్,భద్రాద్రి జోన్-×ఎడీఐజీ స్వేతా ఐపీఎస్ సూచించారు.శుక్రవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ పోలీస్ స్టేషన్‌ను ఆమె సమగ్రంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ఐపీఎస్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలకగా,పోలీసు సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు.అనంతరం జిల్లా ఎస్పీతో కలిసి పోలీస్ స్టేషన్‌లోని కిట్ ఆర్టికల్స్,యూనిఫాంలు,షూస్,లాఠీలు తదితర పోలీసు సామగ్రిని పరిశీలించారు.స్టేషన్ పరిసరాలు,వివిధ గదులు,ఫైళ్ల నిర్వహణ,రికార్డు షెల్ఫ్‌ల అమరికను తనిఖీ చేశారు.పరిశుభ్రత,క్రమబద్ధత,సమర్థవంతమైన నిర్వహణకు సంబంధించిన 5ఎస్ విధానం అమలు తీరును సమీక్షించారు.పోలీస్ స్టేషన్‌లో నిర్వహిస్తున్న క్రైమ్ రికార్డులు,అనుమానిత వ్యక్తుల షీట్లు,డ్రగ్స్ డిస్పోజల్ రికార్డులు,ప్రాపర్టీ రిజిస్టర్,గన్ లైసెన్స్ రిజిస్టర్,డ్యూటీ రోస్టర్,విలేజ్ రోస్టర్,పెట్టీ కేసుల రిజిస్టర్,ప్రాసెస్ రిజిస్టర్ తదితర రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు.రికార్డులను నిబంధనల ప్రకారం నిర్వహిస్తూ,కేసుల వివరాలను ఎప్పటికప్పుడు నవీకరించాలని ఆదేశించారు.ఎన్‌డీపీఎస్ కేసుల దర్యాప్తు,పెండింగ్ కేసుల పరిష్కారం,గంజాయి అక్రమ రవాణా నియంత్రణకు పటిష్ఠ చర్యలు తీసుకోవాలని సూచించారు.ఆన్‌లైన్ మోసాలు,నకిలీ పెట్టుబడి పథకాలు,ఓటీపీ మోసాలు,డిజిటల్ అరెస్టుల పేరుతో జరుగుతున్న మోసాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని డీఐజీ సూచించారు.సైబర్ మోసాలకు గురైన బాధితులు వెంటనే 1930హెల్ప్‌లైన్‌ను సంప్రదించేలా చైతన్యపరచాలని తెలిపారు.పోక్సో కేసుల్లో వేగవంతమైన,నిష్పక్షపాత దర్యాప్తు చేపట్టి బాధిత బాలబాలికలకు న్యాయం అందించాలని,వారి గోప్యతను కాపాడుతూ చట్టపరమైన నిబంధనలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు.గస్తీ విధుల్లో సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ప్రజల భద్రతకు భరోసా కల్పించాలని స్వేతా ఐపీఎస్ పేర్కొన్నారు.మహిళలు,పిల్లలు,వృద్ధుల భద్రతతో పాటు శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.పోలీస్ స్టేషన్ సిబ్బందితో ముఖాముఖిగా మాట్లాడిన డీఐజీ వారి విధులు, బాధ్యతలు,సమస్యలు,సంక్షేమ అంశాలపై ఆరా తీశారు.విధుల్లో బిజీగా ఉన్నప్పటికీ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. వ్యక్తిగత క్రమశిక్షణతో పాటు ఆర్థిక క్రమశిక్షణను పాటిస్తూ,ఆదాయానికి అనుగుణంగా ఖర్చులను నియంత్రించుకోవాలని, పొదుపునకు ప్రాధాన్యత ఇవ్వాలని హితవు పలికారు.పారదర్శకత, జవాబుదారీతనంతో విధులు నిర్వహిస్తూ ప్రజల్లో పోలీస్ శాఖపై నమ్మకాన్ని మరింత బలోపేతం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ కృష్ణ కిషోర్,సీఐ పవన్ కుమార్,మరిపెడ ఎస్‌హెచ్‌ఓ గండ్రాతి సతీష్,సీరోల్ ఎస్ఐ సంతోష్,చిన్నగూడూరు ఎస్ఐ కుశ కుమార్,మరిపెడ అదనపు ఎస్ఐలు మహబూబీ,ప్రభాకర్ రెడ్డి,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భీమారంలో జాయింట్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు..

**పాఠశాలలు,అభివృద్ధి పనుల పరిశీలన..నిధులు మంజూరు చేయాలని సర్పంచ్ విజ్ఞప్తి**



**చెన్నూర్,అక్టోబర్23(సూర్యరేఖ)** భీమారం మండల కేంద్రంలో జాయింట్ కలెక్టర్ చంద్రయ్య, ఎంపీడీవో వీణా,గ్రామ సర్పంచ్ ఉష్కమల్ల విజయలక్ష్మి పున్నం చందు గురువారం పలు పాఠశాలలు,అభివృద్ధి పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు.తొలుత జడ్పీహెచ్‌ఎస్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు.పాఠశాలలో విద్యాబోధన,విద్యా ప్రమాణాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.పాఠశాల బాల్కనీలు కృంగిపోతున్నాయని, వాటి మరమ్మతులు,అవసరమైన అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేయాలని సర్పంచ్ జాయింట్ కలెక్టర్‌ను కోరారు. అనంతరం పక్కనే నిర్మాణంలో ఉన్న భవిత కేంద్రాన్ని సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు సేవలందించేందుకు ఏర్పాటు చేస్తున్న ఈ కేంద్రాన్ని త్వరలో ప్రారంభించనున్న నేపథ్యంలో నిర్మాణ పనులను సమీక్షించారు. ఎంపీపీ ప్రాథమిక పాఠశాలను సందర్శించి బోరుబావి వద్ద నిర్మిస్తున్న ఇంకుడు గుంతను, భూగర్భ జలాల పెంపు కోసం చేపడుతున్న బోర్‌వెల్ రీచార్జ్ పనులను పరిశీలించారు.ఐటీడీఏ కాలనీకి చెందిన రైతు సెగ్యం రమాదేవి పొలంలో నిర్మిస్తున్న ఊటకుంట(ఫామ్ పాండ్) పనులను తనిఖీ చేశారు.అనంతరం ఆశ్రమ పాఠశాలను సందర్శించి అక్కడ నిర్మిస్తున్న మరుగుదొడ్లు, స్నానపు గదుల పనుల పురోగతిని పరిశీలించారు.ఈ పర్యటనలో ఎంఈఓ శ్రీనివాస్,ఏపీఎం జీనత్, ఎంపీఓ సతీష్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి సంరక్షణ పనులకు పెద్దపీట వేయాలి..

**గ్రామాల్లో ఉపాధి కల్పనతో పాటు భూగర్భ జలాల పెంపునకు చర్యలు చేపట్టాలి..**



**నారాయణఖేడ్,అక్టోబర్23(సూర్యరేఖ)** నాగల్ గిద్ద మండలంలో జలవనరుల అభివృద్ధి,నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచే లక్ష్యంతో చేపడుతున్న విబి-గ్రామ్ జి పనులను జిల్లా పంచాయతీ అధికారి మల్లారెడ్డి,డీఎల్‌పీఓ సుధాకర్ రెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.పనుల పురోగతిని సమీక్షిస్తూ, గ్రామీణ ప్రాంతాల్లో నీటి కొరతను ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రణాళికతో పనులు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. పర్యటనలో భాగంగా గోప్యానాయక్ తాండాలో ఇంకుడు గుంతలు,బోర్‌వెల్ రీఛార్జ్ నిర్మాణాలను, శేరిదామర్ గిద్దలో చెక్‌డ్యాం పనులను,షాపూర్ గ్రామపంచాయతీలో ఫామ్ పాండ్ నిర్మాణాలను అధికారులు పరిశీలించారు.పనుల నాణ్యత, అమలు తీరుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఎల్ నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని నీటి సంరక్షణకు ఇప్పటి నుంచే ప్రాధాన్యత ఇవ్వాలని మల్లారెడ్డి సూచించారు.వర్షపు నీటిని వృథా కాకుండా నిల్వ చేయడం,భూమిలోకి ఇంకేలా చర్యలు తీసుకోవడం ద్వారా భూగర్భ జలాలను పెంపొందించవచ్చని తెలిపారు.ఇందుకోసం ఇంకుడు గుంతలు,ఫామ్ పాండ్లు,ఊటకుంటలు,బోర్‌వెల్ రీఛార్జ్ నిర్మాణాలను గ్రామాల అవసరాలకు అనుగుణంగా విస్తరించాలని పేర్కొన్నారు.ఉపాధి హామీ పనుల ద్వారా గ్రామీణ కూలీలకు నిరంతరం పని కల్పించడంపై కూడా అధికారులు దృష్టి సారించారు.విబి-గ్రామ్ జి పథకం కింద ప్రతి గ్రామపంచాయతీలో రోజుకు కనీసం 40 మంది కూలీలకు పని కల్పించేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.నీటి సంరక్షణ పనులను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేస్తూ,గ్రామాల్లో ఉపాధి అవకాశాలను మెరుగుపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహేశ్వర్ రావు,ఏపీవో మురళి,ఈసీ సుధాకర్,వివిధ గ్రామపంచాయతీల కార్యదర్శులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకోండి..

**అర్హులైన పట్టభద్రులు నవంబర్ 6లోపు దరఖాస్తు చేసుకోవాలి..**

**కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్**



**రాజేంద్రనగర్,అక్టోబర్23(సూర్యరేఖ)** రానున్న తెలంగాణ శాసన మండలి పట్టభద్రుల ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు అర్హులైన ప్రతి ఒక్క పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్ విజ్ఞప్తి చేశారు.రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లలో ఉన్న పట్టభద్రులు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ...ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని,అర్హులైన పట్టభద్రులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.తెలంగాణ శాసన మండలి పట్టభద్రుల ఎన్నికల్లో భాగస్వాములు కావాలంటే ముందుగా ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలిపారు.

**నవంబర్ 6లోపు నమోదు చేసుకోవాలి..**

గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ పూర్తి చేసిన పట్టభద్రులు,2023 నవంబర్ 1వ తేదీకి ముందు గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన వారు ఓటరు నమోదుకు అర్హులని తెలిపారు.అర్హులు అధికారిక దరఖాస్తు ఫారం-18ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.నమోదుకు చివరి తేదీ 2026 నవంబర్ 6అని పేర్కొన్నారు.

**అవసరమైన పత్రాలు..**

ఓటరు గుర్తింపు కార్డు,ఆధార్ కార్డు,డిగ్రీ లేదా గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్,పాస్‌పోర్ట్ సైజు ఫొటో,మొబైల్ నంబర్‌తో పాటు అవసరమైన పత్రాలను సిద్ధం చేసుకుని నమోదు ప్రక్రియను పూర్తిచేయాలని వెంకటేష్ కోరారు.అర్హులైన పట్టభద్రులు ఈ విషయాన్ని గుర్తించి గడువులోగా ఓటరుగా నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## జనసేన ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ గడల శ్రీనివాస్ విజయానికి కృషి చేయాలి..

జాజారి దినేష్ కుమార్



**కామారెడ్డి,అక్టోబర్23(సూర్యరేఖ)** ఖమ్మం--వరంగల్--నల్గొండ పట్టభద్రు ల ఎమ్మెల్సీ ఎన్నికల్లో జనసేన పార్టీ అభ్యర్థి గడల శ్రీనివాస్ నాయకత్వాన్ని బలపరచాలని కామారెడ్డి జిల్లా మెగా యూత్ ఫోర్స్ కన్వీనర్ కన్వీనర్ దినేష్ కుమార్ అభిమానులకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా దినేష్ కుమార్ మాట్లాడుతూ...ఉమ్మడి ఖమ్మం, వరంగల్,నల్గొండ జిల్లాల్లోని మెగా అభిమానులందరూ ఏకతాటిపైకి వచ్చి,జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని బలపరుస్తూ, ఎమ్మెల్సీ అభ్యర్థి గడల శ్రీనివాస్ విజయానికి తమవంతు కృషి చేయాలని కోరారు. మెగా అభిమానులు ,జనసేన పార్టీ శ్రేణులు, మిత్రులు,శ్రేయోభిలాషులు సమన్వయంతో పనిచేస్తూ తమ సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా,డిగ్రీ పూర్తి చేసిన పట్టభద్రులైన మెగా అభిమానులు,వారి మిత్రులు, శ్రేయోభిలాషులు అర్హత నిబంధనలకు అనుగుణంగా పట్టభద్రుల ఓటరు నమోదును పూర్తి చేసుకునేలా ప్రతి ఒక్కరూ చొరవ తీసుకోవాలని సూచించారు. నవంబర్ ఆరవ తేదీన చివరి గడువు ఉన్నందున తక్షణమే ప్రతి ఒక్కరు ఓటరు నమోదు చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు ఓటరు నమోదు ప్రక్రియలో ఏవైనా సందేహాలు లేదా సహాయం అవసరమైన వారు తనను సంప్రదించవచ్చని తెలిపారు.నిజామాబాద్ పార్లమెంట్రీ జనసేన పార్టీ ఇంచార్జ్ మీసాల శ్రీనివాసరావు నాయకత్వంలో ఉమ్మడి నిజాంబాద్ జిల్లా వ్యాప్తంగా జనసేన పార్టీ బలోపేతం చేస్తామని దినేష్ కుమార్ తెలిపారు

## అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి..

5వ వార్డ్ చెందినతుడుం చిన్న లక్ష్మిశ్రీకాంత్



**ఆందోల్ ప్రతినిధి,అక్టోబర్23(సూర్యరేఖ)** అందోల్ గ్రామంలో ఎంతోమంది నిరుపేద కుటుంబాలు జీవిస్తున్నారు.అర్హులైన నిరుపేదలకు డబల్ బెడ్ రూమ్,ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాలేవని 5వ వార్డ్ చెందినతుడుం చిన్న లక్ష్మిశ్రీకాంత్ ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే నిరుపేదలకు ఇల్లు వస్తాయని,నిరుపేద కుటుంబాలు ఆశతో ఉన్నారని,ఇండ్లు ఉన్నవారికి ఇండ్లు మంజూరయ్యాయని,కానీ ఇల్లు లేని వారికి ఏ ఒక్కరి కూడా ఇందిరమ్మ ఇల్లు మంజూరు ఎందుకు ఇవ్వలేరని తుడుం లక్ష్మి శ్రీకాంత్ మండిపడ్డారు. ఇప్పటికైనా ఇల్లు లేని నిరుపేద కుటుంబాలను గుర్తించి ఇందిరమ్మ ఇల్లు,డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయాలని ఆయన అన్నారు.ఎంక్వయిరీ చేసి నిరుపేద కుటుంబాలకు కేటాయించాలని తుడుం లక్ష్మి శ్రీకాంత్ డిమాండ్ చేశారు.

## అలాయి బలాయి కార్యక్రమంలో మంత్రితో ప్రియ శిష్యుడు చిట్టిబాబు

మంత్రి దామోదర్ రాజనర్సింహకు దసరా శుభాకాంక్షలు తెలిపిన చిన్నారి చిట్టిబాబు



**ఆందోల్ ప్రతినిధి,అక్టోబర్23(సూర్యరేఖ)** విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆందోల్ నియోజకవర్గంలోని తార్దన్ పల్లిలో నిర్వహించిన ఆలయ్ బలయ్ కార్యక్రమంలో జోగిపేట మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు)తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను ఆత్మీయంగా కలిశారు.ఈ సందర్భంగా మంత్రికి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఆలయ్ బలయ్ కార్యక్రమం ప్రజాప్రతినిధులు, నాయకుల మధ్య ఆత్మీయ అనుబంధాలను పెంపొందించే వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. పండుగలు ప్రజల మధ్య సోదరభావం,ఐక్యతను బలోపేతం చేస్తాయని తెలిపారు.అలాయి భళాయి కార్యక్రమంలో మంత్రితో అందోల్ జోగిపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు.

## తెలంగాణ మాల బ్యాగరి స్మశాన వాటికల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా అలైబలై కార్యక్రమం..



**శేరిలింగంపల్లి,అక్టోబర్23(సూర్యరేఖ)** తెలంగాణ మాల బ్యాగరి స్మశాన వాటికల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా అలైబలై కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంఘం జాతీయ వ్యవస్థాపకులు ఎత్తపు కేశవులు,రాష్ట్ర నాయకులు యాదయ్య, మాజీ సర్పంచ్ పోచయ్య,మోహన్,శ్రీనివాస్,బ్యాగరి రాజు,వెంకటేష్,గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు వెంకటస్వామి,గ్రేటర్ నాయకులు నాగరాజు, సురేందర్,బ్యాగరి కులస్తులు,బ్యాగరి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పటేల్ చెరువు అభివృద్ధి పనులు,బాక్స్ డ్రైన్ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించాలి..

ఉప్పలపాటి శ్రీకాంత్



**శేరిలింగంపల్లి,అక్టోబర్23(సూర్యరేఖ)** మియాపూర్ డివిజన్ పరిధిలోని పటేల్ చెరువు సమీపంలో చేపట్టబోయే పలు అభివృద్ధి పనులు, అలాగే బొల్లారం మెయిన్ రోడ్డు నుంచి గుర్నాధం చెరువు వరకు నూతనంగా నిర్మిస్తున్న బాక్స్ డ్రైన్ కాలువ నిర్మాణం పనులను మియాపూర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ...పటేల్ చెరువు పరిసర ప్రాంతాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు,చెరువు పరిసరాల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు,స్థానిక ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే అంశాలపై అధికారులతో కలసి పరిశీలించడం జరిగినదని,అభివృద్ధి పనుల ప్రణాళికలు,వాటి అమలుకు సంబంధించిన అంశాలను పరిశీలిస్తూ, ప్రజలకు ఉపయోగపడే విధంగా పనులు చేపట్టాల్సిన అవసరాన్ని వారు అధికారులకు తెలిపారు.అనంతరం బొల్లారం మెయిన్ రోడ్డు నుంచి గుర్నాధం చెరువు వరకు నూతనంగా నిర్మిస్తున్న బాక్స్ డ్రైన్ కాలువ నిర్మాణ పనులను పరిశీలించారు.వర్షాకాలంలో వరదనీటి ప్రవాహానికి ఇబ్బందులు తలెత్తకుండా,నీరు సాఫీగా వెళ్లేలా డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడంలో ఈ పనులు కీలకంగా మారుతాయని.బాక్స్ డ్రైన్ కాలువ నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, పనులను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేసేలా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని శ్రీకాంత్ సూచించారు,మియాపూర్ డివిజన్ పరిధిలోని కాలనీల్లో మౌలిక సదుపాయాల మెరుగుదల,వర్షపు నీటి సమస్యల పరిష్కారం, చెరువుల పరిసరాల అభివృద్ధి వంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తూ సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని,ప్రజలకు ఎదురయ్యే సమస్యలను గుర్తించి,వాటికి శాశ్వత పరిష్కారాలు చూపే దిశగా అభివృద్ధి పనులను ముందుకు తీసుకువెళ్తామని ఉప్పలపాటి శ్రీకాంత్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఎంసీ అధికారులు, డిఈ శ్రీదేవి, కాలనీ వాసులు సుప్రజ,లక్ష్మి,చంద్రమౌళి,మహేంద్రర్, లావణ్య,వర్క్ ఇన్స్పెక్టర్లు జగదీష్,అన్వర్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి దామోదరకు దసరా శుభాకాంక్షలు తెలిపిన సంగుపేట సర్పంచ్ రాశీచంద్రరెడ్డి




**అందోల్ ప్రతినిధి,అక్టోబర్23 (సూర్యరేఖ)** విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆందోల్ నియోజకవర్గంలోని తార్దన్ పల్లిలో నిర్వహించిన ఆలయ్ బలయ్ కార్యక్రమంలో అందోల్,జోగిపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు తెలంగాణ రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను ఆత్మీయంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఆలయ్ బలయ్ కార్యక్రమం ప్రజాప్రతినిధులు,నాయకుల మధ్య ఆత్మీయ అనుబంధాలను పెంపొందించే వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు.పండుగలు ప్రజల మధ్య సోదరభావం,ఐక్యతను బలోపేతం చేస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శివశంకర్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రికి ఆలయ్ బలాయ్ తీసుకున్న 10వ వార్డు కౌన్సిలర్ పట్లోళ్ల రేఖా ప్రవీణ్



**అందోల్,అక్టోబర్ 23 (సూర్యరేఖ):** విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని తార్దన్‌పల్లిలో నిర్వహించిన ఆలయ్ బలాయ్ కార్యక్రమంలో అందోల్-జోగిపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు తెలంగాణ రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను ఆత్మీయంగా కలిశారు.ఈ సందర్భంగా 10వ వార్డు కౌన్సిలర్ పట్లోళ్ల రేఖా ప్రవీణ్ మంత్రితో ఆలయ్ బలాయ్ తీసుకుని విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఆలయ్ బలాయ్ కార్యక్రమం ప్రజాప్రతినిధులు,నాయకుల మధ్య ఆత్మీయ అనుబంధాలను పెంపొందించే వేదికగా నిలుస్తుందని నాయకులు పేర్కొన్నారు.పండుగలు ప్రజల మధ్య సోదరభావం,ఐక్యతను బలోపేతం చేస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డాకూరి వెంకటేశం,మున్సిపల్ చైర్మన్ ఎస్.కిష్టారెడ్డి,మాజీ కౌన్సిలర్ నాని నాగరాజ్,అల్లె శ్రీకాంత్,కౌన్సిలర్ పట్లోళ్ల శ్రీనివాస్,కౌన్సిలర్ గడ్డి అరుణ్ కుమార్,కౌన్సిలర్ బేగరీ శశిరేఖ అనిల్,కౌన్సిలర్ కోషికే శేఖర్ తదితరులు పాల్గొని మంత్రి దామోదర్ రాజనర్సింహకు దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## బీజేపీ మహిళా మోర్చా రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా మేకల వనితారెడ్డి



**రాజేంద్రనగర్,అక్టోబర్23(సూర్యరేఖ)** బీజేపీ మహిళా మోర్చా రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా మేకల వనితారెడ్డి నియమితులయ్యారు.ఈ మేరకు బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు పడమటి మమతారెడ్డి నియామక ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా వనితరెడ్డి మాట్లాడుతూ...కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల ముందుకు తీసుకెళ్లి పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడానికి శక్తివంతం లేకుండా కృషి చేస్తామన్నారు.ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేశానన్నారు.మహిళా మోర్చా రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్ఠానానికి,రాష్ట్ర,జిల్లా నాయకత్వానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ జిల్లాలో పెద్ద సంఖ్యలో మహిళలను బీజేపీతో అనుసంధానం చేసి మహిళా మోర్చాను మరింత బలోపేతం చేస్తానన్నారు.మహిళల సమస్యలు, హక్కులు,భద్రత,సాధికారత కోసం నిరంతరం కృషి చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు.పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి కార్యకర్తలతో కలిసి జిల్లాలో బీజేపీని మరింత బలోపేతం చేయడమే తన లక్ష్యమని మేకల వనితారెడ్డి పేర్కొన్నారు.

## శ్రీదేవి థియేటర్ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి




**శేరిలింగంపల్లి,అక్టోబర్ 23 (సూర్యరేఖ):** చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీదేవి థియేటర్ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది.శుక్రవారం మధ్యాహ్నం సుమారు 2.50 గంటల సమయంలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఏటీఎం,యాక్సిస్ బ్యాంక్ ఏటీఎంల మధ్య ఓ వ్యక్తి పడి ఉండటాన్ని గుర్తించిన స్థానికుడు పోలీసులకు సమాచారం అందించాడు.దీంతో పెట్రోలింగ్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించగా,సుమారు 65 నుంచి 70 ఏళ్ల వయస్సు గల వ్యక్తి అప్పటికే మృతిచెంది ఉన్నట్లు గుర్తించారు.మృతుడి ఎత్తు సుమారు 5.6 అడుగులు ఉండగా,క్రీమ్ బ్లూ రంగు చొక్కా,నల్లటి ప్యాంటు ధరించి ఉన్నట్లు పోలీసులు తెలిపారు.స్థానికులను విచారించగా,సదరు వ్యక్తి గత మూడు నెలలుగా శ్రీదేవి థియేటర్ పరిసరాల్లో భిక్షాటన చేస్తూ అక్కడే తింటూ,నిద్రిస్తూ జీవనం సాగిస్తున్నట్లు తెలిసింది.సరైన ఆహారం లేకపోవడం,వాతావరణ పరిస్థితులు లేదా అనారోగ్యం కారణంగా మృతిచెంది ఉండవచ్చని ప్రాథమికంగా భావిస్తున్నప్పటికీ,మరణానికి గల కచ్చితమైన కారణం దర్యాప్తులో తేలాల్సి ఉంది.ఈ ఘటనపై తదుపరి చర్యలు తీసుకోవాలని హెడ్ కానిస్టేబుల్ కె.రాజేందర్ చందానగర్ పోలీసులకు నివేదించారు.

# సరదాగా వెళ్లి..శవాలై తేలి.





**పొడ్చన్‌పల్లి మంజీరా చెక్‌డ్యాంలో విషాదం..**

**నీట మునిగి అత్తాచెల్లెల్లో ఒకరైన మంజుల,బాలిక ప్రీతి మృతి..**

**ఇద్దరి మృతితో కుటుంబంలో తీరని విషాదం..**

**మెదక్ జిల్లా,పాపన్నపేట,అక్టోబర్23(సూర్యరేఖ)** సరదాగా కుటుంబ సభ్యులతో గడిపేందుకు వెళ్లిన ఇద్దరిని మంజీరానది మృత్యురూపంలో కబళించింది.స్నానం చేస్తుండగా ప్రమాదవశాత్తు నీట మునిగి ఇద్దరు ప్రాణాలు కోల్పోయిన ఘటన పాపన్నపేట మండల పరిధిలోని పొడ్చన్‌పల్లి మంజీరా చెక్‌డ్యాం వద్ద శుక్రవారం చోటుచేసుకుంది. చేతికి అందివచ్చిన వారు కళ్లముందే విగతజీవులుగా మారడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.ఈ ఘటనతో చికోడ్‌తో పాటు పరిసర ప్రాంతాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి.

**వ్యవసాయ క్షేత్రానికి వెళ్లి..చెక్‌డ్యాం వద్దకు**

వివరాల్లోకి వెళ్తే..చికోడ్ గ్రామానికి చెందిన మంజుల (35)గురువారం తన అక్క స్వప్న ఇంటికి వచ్చారు. శుక్రవారం కుటుంబ సభ్యులంతా కలిసి స్వప్న వ్యవసాయ క్షేత్రానికి వెళ్లారు.అక్కడి నుంచి సమీపంలోని పొడ్చన్‌పల్లి మంజీరా చెక్‌డ్యాం వద్దకు చేరుకుని స్నానం చేస్తుండగా అనుకోని ప్రమాదం చోటుచేసుకుంది.

**కాపాడేందుకు ప్రయత్నించినా..తప్పని విషాదం**

స్నానం చేస్తున్న సమయంలో స్వప్న కుమార్తె కంబాల ప్రీతి (14)తో పాటు మరో ఇద్దరు పిల్లలు నీటిలో మునిగిపోతుండటాన్ని కుటుంబ సభ్యులు గుర్తించారు.వెంటనే అప్రమత్తమై చీరల సహాయంతో పిల్లలను రక్షించేందుకు ప్రయత్నించారు.ఈ క్రమంలో పిల్లలను కాపాడగలిగినప్పటికీ మంజుల,ప్రీతి నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోయారు.విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు,గ్రామస్థులు వెంటనే గాలింపు చర్యలు చేపట్టి ఇద్దరి మృతదేహాలను వెలికితీశారు.సమాచారం అందుకున్న పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ ఘటనా స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించారు.అనంతరం మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

**కుటుంబంలో తీరని విషాదం..**

సంతోషంగా గడపాలని వెళ్లిన కుటుంబంలో ఈ ఘటన తీరని విషాదాన్ని మిగిల్చింది.ఇద్దరి మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించగా, ఈ వార్త తెలిసిన గ్రామస్థులు దిగ్భ్రాంతికి గురయ్యారు.

## మార్పు మనతోనే మొదలవ్వాలి..మనమే అందరికీ ఆదర్శంగా నిలవాలి

**నీరు,విద్యుత్ పొదుపుపై జలమండలి ఎండీ కె. అశోక్ రెడ్డి పిలుపు**

**జలమండలి కార్యాలయాల్లో 20శాతం నీరు, విద్యుత్ పొదుపు తప్పనిసరి..**

**ఏసీల ఉష్ణోగ్రత 25డిగ్రీల సెల్సియస్ వద్దే ఉంచాలి..**

**సాయంత్రం 5గంటల తర్వాత ఏసీల వినియోగం నిలిపివేయాలి..**

**ఏసీల నుంచి వెలువడే నీటిని సేకరించి పునర్వినియోగించాలి..**

**నీటి లీకేజీలను వెంటనే అరికట్టాలి..అనవసర విద్యుత్ వినియోగాన్ని నియంత్రించాలి**

**పొదుపు చర్యల అమలుపై అధికారులదే బాధ్యత.. నిర్లక్ష్యాన్ని సహించేది లేదు**



**హైదరాబాద్,అక్టోబర్23(సూర్యరేఖ)** "మార్పు మనతోనే మొదలవ్వాలి..మనమే అందరికీ ఆదర్శంగా నిలవాలి..నీటిని పొదుపుగా వినియోగించాలని ప్రజలకు చెప్పే ముందు మనమే ఆచరించి చూపాలి"అని జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి స్పష్టం చేశారు.జలమండలి పరిధిలోని అన్ని కార్యాలయాల్లో నీరు,విద్యుత్ వినియోగాన్ని కనీసం 20శాతం తగ్గించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.రానున్న ఎల్-నినో పరిస్థితుల నేపథ్యంలో నీటి వనరుల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.నీటి పొదుపును ప్రజా ఉద్యమంగా మార్చాలంటే ముందుగా జలమండలి కార్యాలయాల్లోనే ఆచరణలో పెట్టాలని సూచించారు.ఈ మేరకు అన్ని కార్యాలయాల్లో నీరు, విద్యుత్ పొదుపునకు సంబంధించి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

**ఏసీల వినియోగంపై ప్రత్యేక నియంత్రణ..**

అన్ని కార్యాలయాల్లో ఎయిర్ కండిషనర్ల ఉష్ణోగ్రతను తప్పనిసరిగా 25డిగ్రీల సెల్సియస్ వద్ద ఉంచాలని ఎండీ ఆదేశించారు.సాయంత్రం 5గంటల తర్వాత ఏసీల వినియోగాన్ని నిలిపివేయాలని స్పష్టం చేశారు. అత్యవసర నిర్వహణ అవసరాల కోసం సంబంధిత ఉన్నతాధికారుల ప్రత్యేక అనుమతి ఉన్న సందర్భాల్లో మాత్రమే మినహాయింపు ఉంటుందని పేర్కొన్నారు.ఏసీల నుంచి వెలువడే నీటిని వృథాగా పోనివ్వకుండా సేకరించి,మొక్కల పెంపకం,శుభ్రత, ఇతర తాగునీరు అవసరం లేని పనులకు పునర్వినియోగించాలని సూచించారు.

**నీటి లీకేజీలకు తక్షణమే అడ్డుకట్ట:**

కార్యాలయ భవనాలు,మరుగుదొడ్లు,పైప్‌లైన్లు, నల్లాలు,నీటి నిల్వ ట్యాంకులు,ఇతర ప్రాంతాల్లో లీకేజీలను గుర్తించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు.ఎట్టి పరిస్థితుల్లోనూ నీరు వృథా కాకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.

**అనవసర విద్యుత్ వినియోగాన్ని నియంత్రించాలి:**

కార్యాలయాల్లో అవసరం లేని సమయాల్లో లైట్లు, ఫ్యాన్లు,కంప్యూటర్లు,ఇతర విద్యుత్ పరికరాలను తప్పనిసరిగా ఆఫ్ చేయాలని ఎండీ ఆదేశించారు. ముఖ్యంగా కార్యాలయ సమయాలు ముగిసిన తర్వాత అనవసర విద్యుత్ వినియోగం లేకుండా చూడాలని స్పష్టం చేశారు.ప్రతి ఉద్యోగి విద్యుత్ పొదుపును వ్యక్తిగత బాధ్యతగా తీసుకోవాలని సూచించారు.

**పొదుపు లక్ష్యాలపై నిరంతర పర్యవేక్షణ:**

ప్రతి కార్యాలయంలో నీరు,విద్యుత్ వినియోగ వివరాలను క్రమం తప్పకుండా పరిశీలించాలని ఎండీ ఆదేశించారు.గత వినియోగంతో పోల్చి కనీసం 20 శాతం పొదుపు సాధించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ నిబంధనల అమలుకు సంబంధిత కార్యాలయ అధికారులే బాధ్యత వహించాలని స్పష్టం చేశారు.నీరు,విద్యుత్ వృథా విషయంలో నిర్లక్ష్యాన్ని తీవ్రంగా పరిగణిస్తామని,పొదుపు చర్యల అమలులో ఎలాంటి అలసత్వానికి తావులేదని హెచ్చరించారు.

**పొదుపు మన నుంచే ప్రారంభం కావాలి..**

నీటి పొదుపు కేవలం ప్రచార కార్యక్రమంగా మిగిలిపోకూడదని,జలమండలి వ్యవస్థలోనే ఆచరణలో కనిపించాలని ఎండీ పేర్కొన్నారు.ప్రతి అధికారి,ఉద్యోగి నీరు,విద్యుత్ సంరక్షణను వ్యక్తిగత బాధ్యతగా తీసుకోవాలని సూచించారు.చిన్నచిన్న పొదుపు చర్యలను ప్రతి ఉద్యోగి నిత్య అలవాటుగా మార్చుకుంటే గణనీయమైన నీరు,విద్యుత్ ఆదా సాధించవచ్చన్నారు.అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి 20శాతం పొదుపు లక్ష్యాన్ని సాధించాలని ఆదేశించారు.మనం మారకుండా సమాజాన్ని మార్చలేం..మనం ఆచరించకుండా ఇతరులకు చెప్పలేం.అందుకే నీరు, విద్యుత్ పొదుపులో మార్పు ముందుగా మన కార్యాలయాల నుంచే ప్రారంభం కావాలి..అని ఎండీ అశోక్ రెడ్డి పేర్కొన్నారు.

పొదుపులో ముందున్న వారికి ప్రశంసాపత్రాలు:

నీరు,విద్యుత్ పొదుపు చర్యలను సమర్థవంతంగా అమలు చేసి,నిర్దేశించిన 20శాతం లక్ష్యాన్ని సాధించిన కార్యాలయాలను గుర్తించి ప్రోత్సహిస్తామని ఎండీ అశోక్ రెడ్డి తెలిపారు.ప్రతి నెలా నీరు,విద్యుత్ సంరక్షణలో ఉత్తమ పనితీరు కనబరిచిన అధికారులు,సిబ్బందికి ప్రత్యేక ప్రశంసాపత్రాలు అందజేస్తామని పేర్కొన్నారు. పొదుపు చర్యల అమలులో ఆరోగ్యకరమైన పోటీని ప్రోత్సహించి,ప్రతి జలమండలి కార్యాలయం ఇతరులకు ఆదర్శంగా నిలిచేలా కృషి చేయాలని సూచించారు.

## అమ్మ బైలెల్లి నాది..

**జోగిపేటలో అంగరంగా వైభవంగా దుర్గామాత ఊరేగింపు..**

**మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు)**

**ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న10వ వార్డు కౌన్సిలర్ పట్లోళ్ల రేఖప్రవీణ్**





**అందోల్ ప్రతినిధి,అక్టోబర్23(సూర్యరేఖ)** దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 11వ రోజు (దసరా)సంగారెడ్డి జిల్లా జోగిపేటలో దీక్ష స్వాములు వైభవంగా పూజలు నిర్వహించి అనంతరం శ్రీదుర్గా మాత విగ్రహాన్ని అందంగా అలంకరించిన ట్రాక్టర్ ట్రాలీలో దీక్షా స్వాములు,కమిటీ సభ్యులు అమ్మ వారి ఊరేగింపు కార్యక్రమాన్ని భక్తులకు కన్నుల పండుగగా నిర్వహించడం జరిగింది.జై దుర్గా జై మాత అంటూ గ్రామ వీధుల గుండా దుర్గామాత ఊరేగింపు కార్యక్రమం అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ప్రతి ఇంటి నుండి మహిళలు మంగళ హారతులతో అమ్మ వారికీ స్వాగతం పలికి పసుపు కుంకుమలతో పూజించారు. ఈ వేడుకలో మహిళలు,చిన్నారులు,భవాని స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొని దుర్గామాత పాటలకు నృత్యాలు చేశారు.అనంతరం సాయంత్రం దుర్గామాత గ్రామ చెరువులో నిమర్జనం చేశారు. ఈ కార్యక్రమంలో అందోల్ జోగిపేట మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ(చిట్టిబాబు), మున్సిపల్ కౌన్సిలర్ పట్లోళ్ల రేఖప్రవీణ్,మున్సిపల్ కౌన్సిలర్ పట్లోళ్ల శ్రీనివాస్,దీక్షాస్వాములు,భక్తులు, మహిళలు,గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విజయదశమి సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్,అక్టోబర్23 (సూర్యరేఖ)** విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ రాష్ట్ర రెవెన్యూ,గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మంత్రికి విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం కొద్దిసేపు ఇరువురు ఆత్మీయంగా మాట్లాడుకుంటూ పలు అభివృద్ధి అంశాలపై చర్చించారు.విజయదశమి పండుగ ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతి,సమృద్ధిని నింపాలని ఆకాంక్షించారు.ప్రజా సంక్షేమం, ప్రాంత అభివృద్ధికి సంబంధించిన అంశాలపై పరస్పరం అభిప్రాయాలు పంచుకున్న ఈ భేటీ ఆత్మీయ వాతావరణంలో సాగింది.

## గిరిజన ప్రాంతాలలో అభివృద్ధి పనులు

**సంబంధిత శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలి**

**ములుగు :** గిరిజన ప్రాంతాలలో అభివృద్ధి పనులను వేగవంతం చేసేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అన్నారు. కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏటూరునాగారం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లా అటవీ శాఖాధికారి వికాస్ మీనా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజన ప్రాంతాలలో సోలార్ లైట్ల ఏర్పాటు, బోర్ల తవ్వకం, రహదారుల నిర్మాణం తదితర అభివృద్ధి పనులకు అవసరమైన అటవీ శాఖ అనుమతులపై చర్చించారు. పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతం చేయాలని, అవసరమైన అభివృద్ధి పనులను గుర్తించి అనుమతుల కోసం పూర్తి వివరాలతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

## హుస్నాబాద్ మండల స్థాయి బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం:

**మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్**

**హుస్నాబాద్ :** హుస్నాబాద్ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన హుస్నాబాద్ మండల స్థాయి బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశానికి హుస్నాబాద్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ హాజరై పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా పార్టీ సంస్థాగత బలోపేతం, గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడం, ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేయడం, పార్టీ నాయకులు మరియు కార్యకర్తల మధ్య సమన్వయాన్ని పెంపొందించడం వంటి అంశాలపై చర్చించారు.బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ పనిచేయాలని సతీష్ కుమార్ నాయకులు, కార్యకర్తలకు సూచించారు.పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామశాఖ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ హుస్నాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో హుస్నాబాద్ మండలానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed and Published Mekkonda Premraj onbehalf of MPR Publications and Printed at H.No. 5-4-23,
Bhavanicolony, Premavathipet, Rajendranagar, Rangareddy,Telangana 500030,RNI NO.TGTEL/25/A1713